ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 16.09.2025 | సంపుటి : 12 సంచిక : 58 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

రైల్వే రిజర్వేషన్ విధానంలో
## కీలక మార్పు
అక్టోబర్ 1 నుంచి అమల్లోకి



న్యూఢిల్లీ(జనంసాక్షి): రిజర్వేషన్ విధానానికి సంబంధించి రైల్వే బోర్డు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై సాధారణ రిజర్వేషన్ టికెట్లకూ ఆధార్ అథెంటికేషన్ను తప్పనిసరి చేసింది.మొదటి 15 నిమిషాలు కేవలం అథార్ వెరిఫైడ్ యూజర్లు మాత్రమే ఐఆంసీటీసీ లేదా అధికారిక యాప్లో టికెట్లు రిజర్వేషన్ చేసుకునేందుకు వీలుంటుంది. ప్రస్తుతం ఇది తత్కాల్ బుకింగ్ విధానంలో అమల్లో ఉంది. అక్టోబర్ 1 నుంచి సాధారణ రిజర్వేషన్లకూ వర్తింపజేస్తున్నట్లు

మిగతా 2లో..

## బండిపై కేటీఆర్ పరువునష్టం దావా



12లో..



## వక్ఫ్ సవరణ చట్టంపై కీలక ప్రావిజన్లు
# నిలిపివేత

న్యూఢిల్లీ(జనంసాక్షి):వక్ఫ్ (సవరణ) చట్టం-2025లో కీలక ప్రావిజన్ను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కనీసం ఐదేళ్లపాటు ఇస్లాంను అనుసరించిన వ్యక్తి మాత్రమే ఆస్తిని వక్ఫ్ చేయడానికి అవకాశం ఉంటుందన్న దానిని నిలిపివేసింది. ఒక వ్యక్తి ఇస్లాంను అనుసరిస్తున్నట్లు నిర్ణయించేలా నిబంధనలు తయారుచేసేవరకు ఇది అమల్లో ఉండదని చెప్పింది.




అదే సమయంలో వక్ఫ్(సవరణ)చట్టం-2025పై మొత్తంగా స్టే విధించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. కొన్ని సెక్షన్లకు మాత్రం కొంత రక్షణ అవసరమని వ్యాఖ్యానించింది. వక్ఫ్ బోర్డులో ముస్లిం సభ్యుల సంఖ్య కచ్చితంగా మెజార్టీలో ఉండాలని కోర్టు పేర్కొంది. బోర్డ్ లేదా కౌన్సిల్లో అత్యధికంగా ముగ్గురు లేదా నలుగురు ముస్లిమేతర సభ్యులు ఉండాలని చెప్పింది. ఇక చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా ముస్లిమే ఉండటం మంచిదని

మిగతా 2లో..

### వక్ఫ్ చట్టం-2025 చట్టసవరణను నిలిపివేయాలన్న పిటిషన్లపై సుప్రీం తీర్పు

ఎస్ఐఆర్ చట్టవిరుద్ధమైతే
## రద్దు చేస్తాం
ఈసీకి సుప్రీం హెచ్చరిక



న్యూఢిల్లీ(జనంసాక్షి):అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ పక్రియపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా జరిగితే మొత్తం సర్ పక్రియను రద్దు చేస్తామని ఈసీని హెచ్చరించింది. సర్కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా సర్ పక్రియపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.రాజ్యాంగబద్ధ సంస్థ అయినా ఎన్నికల సంఘం బీహార్ సర్ పక్రియలో చట్టం, తప్పనిసరి నియమాలను పాటిస్తుందని తాము భావిస్తున్నామని ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది. బీహార్ సర్ పక్రియపై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని.. తుది తీర్పు దేశవ్యాప్త సర్ ప్రక్రియకు వర్తిస్తుందని పేర్కొంది. బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల

మిగతా 2లో..



వీధిదీపాలకు
# సౌరవిద్యుత్

- వినియోగంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించండి
- పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానించండి
- ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు తీసుకోండి
- అధికారులతో సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్(జనంసాక్షి):వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం రేవత్రెడ్డి సమిక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని

మిగతా 2లో..

సీఎం రేవంత్తో యూఎస్ కాన్సూల్ జనరల్ విలయమ్స్
## భేటీ



2లో..

ఝార్ఖండ్లో మావోయిస్టు పార్టీకి
# భారీ నష్టం



### ముగ్గురు మావోయిస్టుల మృతి
### మృతుల్లో కేంద్రకమిటీ సభ్యుడు సహదేవ్

రాంచీ(జనంసాక్షి):మావోయిస్టులకు మరో భారీ ఎదుదెబ్బ తగిలింది. ఆ సంస్థకు చెందిన ముగ్గురు మావోయిస్టులను ఝార్ఖండ్లో హజారీబాగ్ జిల్లాలో భద్రతా దళాలు ఎన్కౌంటర్ చేశాయి. వీరిలో సీనియర్ కమాండర్ సహదేవ్ సోరెన్ కూడా ఉన్నారు. 209 బెటాలియన్ కోబ్రా దళాలు గోర్హర్ పోలీస్స్టేషన్ పరిధిలోని పంతిత్రి అడవుల్లో జాయింట్ ఆపరేషన్ చేపట్టగా ఈ ఘటన చోటుచేసుకొంది. సహదేవ్ సోరెన్ను మావోం ఖస్టు కేంద్రకమిటీ సభ్యుడిగా భావిస్తున్నారు. ఆయనపై రూ.1 కోటి రివార్డు ఉంది. ఇక మరో మావోయిస్టు రఘునాథ్ హేమంబరం స్పెషల్ ఏరియా కమిటీ సభ్యుడు. అతడిపై రూ.25 లక్షల బహుమతి ఉంది. ఇక జోనల్ కమిటీ సభ్యుడు విర్సెన్ గంఝా కూడా వీరిలో ఉన్నాడు. అతడిపై ప్రభుత్వం రూ.10లక్షల బహుమతిని ప్రకటించింది. ఈ ఎన్కౌంటర్ సందర్భంగా తాము మూడు ఏకే-47 రైఫిళ్లను స్వాధీనం చేసుకొన్నట్లు వెల్లడించారు. భద్రతా దళాలు ఆ ప్రదేశంలో కూంబింగ్ను కొనసాగిస్తున్నాయి. జులైలో ఓ కోబ్రా జవాన్ హత్యలో సహదేవ్ పేరు వచ్చింది. నాడు బొకారో పోలీసులు చేపట్టిన సెర్చి ఆపరేషన్ సందర్భంగా తగిలిన తూటా గాయానికి అతడు మరణించాడు. తాజాగా ఈ ముగ్గురు మావో నేతలు

మిగతా 2లో..



ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం
# చర్చలు సఫలం

- దీపావళిలోగా రూ.1200 కోట్ల బకాయిలు విడుదలకు ప్రభుత్వం హామీ
- ఫీజురియింబర్స్మెంట్ రేషనలైజేషన్కు కమిటీ: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- బంద్ను ఉపసంహరించుకున్నట్లు వృత్తి విద్యా కళాశాలల యాజమాన్యాల ప్రకటన

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలోని వృత్తి విద్యా కళాశాలల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫల మయ్యాయి. దీపావళిలోగా రూ.1200 కోట్ల బకా యిలు విడుదల చేసేందుకు ప్రభుత్వం హామీ ఇ చ్చింది. ఫీజురియింబర్స్మెంట్ అంశంపై మంత్రు లు భట్టివిక్రమార్క, శ్రీధర్ బాబు, ఉత్తమ్కుమార్ రెడ్డి ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులతో జరిపిన

మిగతా 2లో..

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయండి

- బీఆర్ఎస్ డిమాండ్
- అదనపుకార్యదర్శికి ఆధారాలు సమర్పించిన జగదీశ్ రెడ్డి

2లో..

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్, హెల్త్ కార్డులు

### అక్రిడిటేషన్ కార్డులపై విధివిధాలు రూపొందించాలి
### అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశం

హైదరాబాద్(జనంసాక్షి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐపిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ- తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటు-ందని, ఇందుకోసం హై పవర్ కమిటీని కూడా పునరుద్దరించాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. ఇందుకు సంబంధించి



మిగతా 2లో..



## పేద ప్రజలను ఆదుకోవడమే నా ధ్యేయం
బీహార్ అభివృద్ధిని జీర్ణించుకోలేకపోతున్నారు:మోదీ

పాట్నా(జనంసాక్షి):పేద ప్రజలను ఆదుకోవడమే తన ధ్యేయమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు నాలుగు కోట్ల పక్కా గృహాల పంపిణీ చేపట్టామని, మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నట్లు వెల్లడించారు. బిహార్లోని పూర్ణియాలో దాదాపు రూ.36 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసిన అనంతరం ప్రసంగించారు. ఆర్జేడీ, కాంగ్రెస్ల

మిగతా 9లో..

# అకస్మాత్తు వరదలు.. నాలాల కబ్జా వల్లే



- నగరంలో అనేక చోట్ల ఇలాంటి ఆక్రమణలతోనే ప్రమాదాలు
- కొట్టుకుపోయిన ఇద్దరికి రూ.5లక్షల చొప్పనపరిహారం
- మాగంబస్తీలో రంగనాథ్, కలెక్టర్ హరిచందన పర్యటన

హైదరాబాద్(జనంసాక్షి):భారీ వర్షం నేపథ్యంలో ఆదివారం రాత్రి అప్జల్సాగర్లో ఇద్దరు గల్లంతయ్యారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. నాలాల కబ్జా వల్లే వరద సమయంలో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒక నిర్మాణం కారణంగా నాలాల్లో వరద నీరు అడ్డుపడింది. అప్జల్ సాగర్ వద్ద కొన్ని ఇళ్లు తొలగింపునకు నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే ముగ్గురు గల్లంతయ్యారు.. ఇద్దరు మృతిచెందారు. అన్ని సమస్యల పరిష్కారానికీ హైడ్రా కృషిచేస్తుందని తెలిపారు. అప్జల్సాగర్ డ్రైనేజీలో ఇద్దరు గల్లంతైన ఘటనలో బాధిత కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున నష్ట పరిహారాన్ని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన ప్రకటించారు. గల్లంతైనవారి ఆచూకీ ఇంకా

మిగతా 2లో..



## మృగాళ్లు..
మరో ఘటనలో ఏడేళ్ల బాలికపై అఘాయిత్యం..
దోషికి 20ఏళ్లు జైలు, రూ.5వేలు జరిమానా..
మెదక్జిల్లాలో దోషికి శిక్ష విధించిన న్యాయస్థానం

మెదక్(జనంసాక్షి): మెదక్ జిల్లాలోని పోక్సో కేసులో దోషికి న్యాయస్థానం 20 ఏళ్ల జైలు శిక్ష విధిం చింది. శంకరంపేట (ఎ)మండలంలో 2022లో బాలికపై జరిగిన అత్యాచారం కేసులో సోమవారం తీర్పు వెలువరించింది. ఏడేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి ఒడిగట్టిన థలారి మోహన్ అనే వ్యక్తిని దోషిగా తేల్చిన కోర్టు.. అతడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.5వేలు జరిమానా విధించింది. బాధిత కుటుంబానికి రూ.3లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది.

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతాం

### నా ఆధ్వర్యంలో అమెరికాను మళ్లీ సురక్షితం చేయడమే లక్ష్యం
### భారతీయుడు నాగమల్లయ్య హత్యను తీవ్రంగా ఖండించిన ట్రంప్



## త్వరలో అమెరికాతో వాణిజ్య ఒప్పందం?
భారత్కు రానున్న అమెరికా ప్రతినిధి
నేడు ఇరు దేశాల మధ్య చర్చలు

2లో..

వాషింగ్టన్(జనంసాక్షి):అమెరికాను మళ్లీ సురక్షితం చేయడమే తమ లక్ష్యమని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించబోమని అన్నారు. అక్రమ వలసలను ఇక ఎంతమాత్రం ఉపేక్షించబోమని అన్నారు. డాలస్లో భారతీయుడు చంద్ర నాగమల్లయ్యను క్యూబా వలసదారుడు హత్య చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. నిందితుడిపై ఫస్ట్ డిగ్రీ కింద అభియోగాలు నమోదు చేసి విచారణ చేపడతామని హామీ ఇచ్చారు. 'ఇకపై అక్రమ వలసదారులపై మెతకవైఖరి అవలంబించబోమని స్పష్టం చేశారు. 'చంద్ర నాగమల్లయ్య హత్య కేసులో సంచలన విషయాలు నా దృష్టికి వచ్చాయి. డాలస్లో మల్లయ్యకు మంచి పేరుంది. అలాంటి వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. తన భార్య, కుమారుడు చూస్తుండగానే ఈ ఘోరం జరిగింది. మా దేశానికి సంబంధం లేని, క్యూబాకు చెందిన అక్రమ వలసదారుడు ఈ దురాగతానికి పాల్పడ్డాడు' అని ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికలో పోస్టు పెట్టారు. గతంలో బైడెన్ ప్రభుత్వం అనుసరించిన విధానమే నిందితుడు మార్టినెజ్

మిగతా 2లో..



## సీఎం రేవంత్‌తో యూస్ కాన్సూల్ జనరల్ విలయమ్స్ భేటీ

**హైదరాబాద్(జనంసాక్షి):**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యూఎస్ కాన్సులేట్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, తదితర అంశాలను వీరు చర్చించారు. ఇటీవలే విలియమ్స్ హైదరాబాద్ కాన్సూల్జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్,హెల్త్ కార్డులు

ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ. జారీచేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీ-ని కూడా పునరుద్ధరిస్తున్నట్లు- తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్దరించాలని ప్రెస్ అకాడెమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సి.ఇ.ఓ. ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అకస్మాత్తు వరదలు.. నాలాల కబ్జా వల్లే

**- నగరంలో అనేక చోట్ల ఇలాంటి ఆక్రమణలతోనే ప్రమాదాలు**

**- కొట్టుకుపోయిన ఇద్దరికి రూ.5లక్షల చొప్పనపరిహారం**

**- మాగంబస్తీలో రంగనాథ్, కలెక్టర్ హరిచందన పర్యటన**

లభించలేదన్నారు. పాత ఇళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. కొన్ని నాలాలపై నిర్మాణాలు ఉన్నాయి.. వాటితో అందరికీ ప్రమాదమేనని హెచ్చరించారు. అఫ్జల్‌సాగర్ పరిధిలో ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని ఆమె తెలిపారు. హైదరాబాద్ ఆదివారం రాత్రి భారీ వర్షాలతో వణికిపోయింది. అకస్మాత్తుగా కురిసిన కుండపోత వాన కారణంగా నగరంలోని అనేక ప్రాంతాలు మునిగిపోయాయి. ఫ్లాష్‌ఫ్లడ్స్ కారణంగా రోడ్లు, కాలనీలు వరద నీటితో నిండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఆసిఫ్‌నగర్‌లోని మాంగర్‌బస్తీ ప్రాంతం అతలాకుతలమైంది. వరద నీటికి ఇద్దరు కొట్టుకుపోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆ ఘటనతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ హరిచందన, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తక్షణమే రంగంలోకి దిగారు. మాంగర్‌బస్తీ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలకు జరిగిన ఇబ్బందులను తెలుసుకొని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి స్పష్టమైన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నట్టు- వెల్లడించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాంగర్‌బస్తీ మాత్రమే కాదు, హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో నాలాలు కబ్జాకు గురయ్యాయని ఆయన పేర్కొన్నారు. అలాంటి కబ్జాలు ఉండటం వల్లే ఫ్లాష్‌ఫ్లడ్స్ రూపంలో విపత్తులు సంభవిస్తున్నాయని గుర్తుచేశారు. మాంగర్‌బస్తీ ఘటన మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడమే హైడ్రా ప్రధాన లక్ష్యమని అన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా వ్యవస్థ ప్రాధాన్యత ప్రజలకు ఇప్పుడు బాగా అర్థమవుతోందని రంగనాథ్ వివరించారు. అంతేకాదు, ఈ మోడల్‌ను చూసి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోకూడా హైడ్రా తరహా వ్యవస్థ అవసరమన్న డిమాండ్ వస్తోందని తెలిపారు. మాంగర్‌బస్తీ పరిస్థితిపై జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ, ఆ ప్రాంతంలో 145 ఇళ్లు నాలాపైనే నిర్మించబడ్డాయని తెలిపారు. స్థానికులు ముందుకొస్తే, వారికి ప్రభుత్వ పథకంలో అందించే ఇందిరమ్మ ఇళ్లకు తరలిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా దీనిపై స్పందిస్తూ, మాంగర్‌బస్తీ సమస్యకు వారంరోజుల్లో పరిష్కారం చూపుతామని చెప్పారు. నాలాకు అడ్డుగా ఉన్న నాలుగైదు ఇళ్లను తొలగిస్తామని స్పష్టం చేశారు. అయితే, అన్ని ఇళ్లను తొలగిస్తారని భయపడాల్సిన అవసరం లేదని, ప్రజల ఇళ్లను కూల్చేయాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. మాంగర్‌బస్తీ ఘటనతో ప్రభుత్వ యంత్రాంగం కదిలిపోయింది. నాలాల కబ్జాలు, అనధికార నిర్మాణాలు, వర్షాకాలంలో పునరావృతమయ్యే వరద సమస్యలపై సమగ్ర చర్యలు తీసుకోవాలని అధికారులు తేల్చుకున్నారు. వచ్చే వారాల్లో స్పష్టమైన చర్యలు అమలులోకి వస్తాయని, ప్రజలు నమ్మకంగా ఉండాలని సూచించారు.

# వక్ఫ్ సవరణ చట్టంపై కీలక ప్రొవిజన్‌లు నిలిపివేత



పేర్కొంది. ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ (సవరణ) చట్టం-2025ను పూర్తిగా నిలిపివేయాలని దాదాపు 100కు పైగా పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. ముస్లింల ఆస్తిని మెల్లగా లాగేసుకొనేందుకే అని వీటిల్లో ఆరోపించాయి. ఇక కేంద్రం మాత్రం పబ్లిక్, ప్రైవేటు ఆక్రణలకు గురికాకుండా రక్షించడానికి అని వాదించింది. వాస్తవానికి ఈ కేసు ఏప్రిల్‌లో పార్లమెంట్ ఈ బిల్లును క్లియర్ చేసిన గంటల్లోనే సుప్రీంకోర్టుకు చేరింది. ముఖ్యంగా కోర్టులతో వక్ఫ్ ఆస్తిగా గుర్తించినవి, వ్యక్తులు, డీడ్ల ఆధారంగా వక్ఫ్ అయిన ఆస్తుల డీనోటిఫై అధికారాలను దీనిలో ప్రశ్నించారు.

## ఎస్‌ఐఆర్ చట్టవిరుద్ధమైతే రద్దు చేస్తాం

కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం 'ఎస్‌ఐఆర్'ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను హెచ్చరించింది. అయితే రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్లు- పేర్కొంది. బిహార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వేకు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని..అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తామని అత్యున్నత న్యాయస్తానం స్పష్టం చేసింది. బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణలో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని ఇటీవల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ముందస్తు సూచనలు ఉన్నప్పటికీ ఎన్నికల అధికారులు ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో న్యాయస్థానం ఎన్నికల కమిషన్ చూపిస్తున్న అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఆధార్ పౌరసత్వాన్ని నిరూపించలేక పోయినప్పటికీ.. అది ప్రజల గుర్తింపుకు చట్టబద్ధమైన రుజువుగా మిగిలిపోయిందని స్పష్టం చేసింది. కాగా బిహార్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంలో ఆధారాలను ప్రజలముందుకు తీసుకువచ్చామని..త్వరలో మరిన్ని ఆధారాలతో ఈసీ చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలను బయటపెడతామని హెచ్చరించారు.

## ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు సఫలం

చర్చలు ముగిశాయి. చర్చలు సఫలం కావడంతో తరగతుల బంద్‌ను ఉపసంహరించుకున్నట్లు వృత్తి విద్యా కళాశాలల యాజమాన్యాలు ప్రకటించాయి. దీంతో మంగళవారం నుంచి తరగతులు యథాతథంగా కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మీడియాతో మాట్లాడుతూ.. "విద్యార్థుల భవిష్యత్తు తెలంగాణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశం. ఫీజు రియింబర్స్‌మెంట్ పథకం పేద, మధ్యతరగతి విద్యార్థులకు వరంలాంటిది. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ఫీజు రియింబర్స్‌మెంట్ పథకాన్ని ఛిన్నాభిన్నం చేసింది. పదేళ్ల పాటు ఫీజురీయింబర్స్‌మెంట్ నిధులను పెండిగ్‌లో పెట్టి భారంగా మార్చింది. వారు విధ్వంసం చేసిన అంశాలను మేం క్రమక్రమంగా సరిదిద్దుతున్నాం. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఫీజురియింబర్స్‌మెంట్ సమస్యను కూడా పరిష్కరిస్తాం. ఈ పథకానికి సంబంధించి కళాశాలల వద్ద రూ.600 కోట్ల విలువైన టోకెన్లు ఉన్నాయి. ఇప్పటికే టోకెన్లు ఇచ్చిన రూ.600 కోట్ల నిధులు ఈ వారంలోనే విడుదల చేస్తామని హామీ ఇచ్చాం. ఫీజు రియింబర్స్‌మెంట్ రేషనలైజేషన్ కోసం ఒక కమిటీ వేయాలని నిర్ణయించాం. మా విజ్ఞప్తి మేరకు కళాశాలల బంద్‌ను విరమించుకున్నట్లు యాజమాన్యాలు చెప్పాయి. బంద్ విరమణకు ముందుకొచ్చిన యాజమాన్యాలకు ధన్యవాదాలు" అని తెలిపారు.

## నేపాల్ అటార్నీ జనరల్‌గా సబితా భండారీ

**కఠ్మాండు(జనంసాక్షి):**నేపాల్ అటార్నీ జనరల్‌గా మొట్టమొదటిసారిగా మహిళ బాధ్యతలు చేపట్టారు. సీనియర్ న్యాయవాది సబితా భండారీ నేపాల్ ప్రభుత్వ అటార్నీ జనరల్‌గా నియమి తులయ్యారు.ఆపద్ధర్మ ప్రభుత్వ ప్రధానమంత్రి సుశీలా కర్కి సిఫారసు మేరకు అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ ఆదివారం సబితను నియ మించారు. అంతకుముందు అటార్నీ జనరల్ పదవికి రమేశ్ బాదల్ చేసిన రాజీనామాను అధ్యక్షుడు ఆమోదించారు. అధ్యక్ష కార్యాలయం ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపింది. సబితా భండారీ గతంలో నేషనల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ చీఫ్‌గా బాధ్యతలను నిర్వర్తించారు.

## బండిపై కేటీఆర్ పరువునష్టం దావా

**హైదరాబాద్(జనంసాక్షి):** కేంద్రమంత్రి బండి సంజయ్‌పై పై భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పరువు నష్టం పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ నిరాధార వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ కేటీ-ఆర్ ఇటీ-వల పిటిషన్ వేశారు. తనకు బహిరంగ క్షమాపణతో పాటు- రూ.10 కోట్లు- చెల్లించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై సిటీ సివిల్ కోర్టు సోమవారం విచారణ జరిపింది. డిసెంబర్ 15న ఈ కేసు విచారణకు హాజరు కావాలని బండి సంజయ్‌కు సమన్లు జారీ చేసింది.

## రైల్వే రిజర్వేషన్ విధానంలో కీలక మార్పు

తెలిపింది.ఏదైనా ట్రైన్‌కు ప్రస్తుతం 60 రోజుల ముందే టికెట్ రిజర్వేషన్ చేసుకునేందుకు సౌలభ్యం ఉంది. కానీ, తత్కాల్ టికెట్ల మాదిరిగానే బుకింగ్ ప్రారంభమైన వెంటనే అక్రమార్కులు సాఫ్ట్‌వేర్ సాయంతో టికెట్లను బుక్ చేసేస్తున్నారు. దీంతో సాధారణ ప్రయాణికులు నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ టికెట్లు పక్కదోవ పట్టకుండా సామాన్య యూజర్‌కు ఆ ప్రయోజనాలు అందాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే బోర్డు పేర్కొంది. ఈ మేరకు అన్ని జోనల్ కార్యాలయాలకు సమాచారం ఇచ్చింది. రైల్వేస్టేషన్ రిజర్వేషన్ కౌంటర్‌లో టికెట్ బుకింగ్ సమయాల్లో ఎటువంటి మార్పూ ఉండదు.

## ఇష్టారీతిన ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్

**రైతుల భూములు పోకుండా అడ్డుకుంటాం: హరీశ్**



**హైదరాబాద్ (జనంసాక్షి)**కాంగ్రెస్ ప్రభుత్వం రీజినల్ రింగ్‌రోడ్డు కోసం అలైన్‌మెంట్‌ను ఇష్టారీతిన మారుస్తోందని, రైతులు తమ భూములు కోల్పోకుండా నిలదీస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ రైతులు హరీశ్‌రావును కలిశారు. ఆర్‌ఆర్‌ఆర్ అలైన్‌మెంట్ మార్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. అలైన్‌మెంట్ మార్చి పేద రైతుల పొట్ట కొట్టడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ అనాలోచిత చర్యల వల్ల రైతులు భూములు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. సీఎం సొంత భూములకు మేలు కలిగేలా అలైన్‌మెంట్ మార్చడం దుర్మార్గం. రైతుల ఆవేదన సీఎం రేవంత్‌రెడ్డికి అర్థం కావడం లేదా? అలైన్‌మెంట్ మార్పుతో కేంద్రం ఆర్‌ఆర్‌ఆర్‌ను తిరస్కరించే పరిస్థితి ఉంది. సమస్యను పరిష్కరించే వరకు భారత రాష్ట్ర సమితి పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు.

## ఝూర్ఖండ్‌లో మావోయిస్టు పార్టీకి భారీ నష్టం

ఏదో పెద్ద ఆపరేషన్‌కు ప్లాన్ చేస్తున్నట్లు ఎస్పీ హర్వీందర్ సింగ్ వెల్లడించారు. సెప్టెంబర్ 7వ తేదీన జరిగిన ఓ ఆపరేషన్‌లో మావోయిస్టుల సీనియర్ నాయకుడు అమిత్ హన్స్‌డా మరణించాడు. జోనల్ కమాండర్ అయిన అతడిపై రూ.10 లక్షల రివార్డు ఉంది. మొత్తం 95 కేసుల్లో అతడు నిందితుడు. వీటిల్లో చాలామంది పోలీసులు, పౌరుల హత్యలు ఉన్నాయి. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లో కూడా మావోయిస్టుల ఏరివేత శరవేగంగా జరుగుతోంది. కొన్ని రోజుల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్‌లో అగ్రనేతలు మోడెం బాలకృష్ణ, అల్వాల్ చంద్రహాస్ సహా 10 మందిని ఎన్‌కౌంటర్ చేశారు.

## మరో మూడ్రోజులు వర్షాలు

**హైదరాబాద్ (జనంసాక్షి):**తెలంగాణలో మరో మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని.. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

# వీధిదీపాలకు సౌరవిద్యుత్

మార్గనిర్దేశర చేశారు . రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు- అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి - టె-ండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ- వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా



ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు-, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటు-ందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## త్వరలో అమెరికాతో వాణిజ్య ఒప్పందం?

**భారత్‌కు రానున్న అమెరికా ప్రతినిధి • నేడు ఇరుదేశాల మధ్య చర్చలు**

**వాషింగ్టన్(జనంసాక్షి):**అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగించడంతో భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో అనిశ్చితి నెలకొన్న సంగతి తెలిసిందే.అయితే ఇప్పుడు వాటిలో కదలిక రానున్నట్లు కనిపిస్తోంది. ఈ రోజు రాత్రికి అమెరికా ప్రతినిధి భారత్‌కు రానున్నారని కేంద్ర ప్రభుత్వ అధికారులు మీడియాకు వెల్లడించారు. దాంతో మంగళవారం రెండు దేశాల మధ్య మళ్లీ చర్చలు జరగనున్నాయని పేర్కొన్నాయి. మార్చి నుంచి ట్రేడ్ డీల్ కోసం అమెరికా-భారత్ మధ్య వాణిజ్య చర్చలు జరుగుతోన్న సంగతి తెలిసిందే ఇప్పటివరకు ఇరు దేశాల ప్రతినిధులు ఐదు దఫాలుగా చర్చించారు. ఆరవ రౌండ్‌కోసం ఆగస్టు 25న యూఎస్ బృందం భారత్‌కు వస్తుందని భావించారు. కానీ సుంకాల ఎఫెక్ట్‌తో ఆ పర్యటన కాస్తా రద్దయింది. అయితే ఒప్పందంలో మొదటి దశను ఈ ఏడాది అక్టోబర్-నవంబర్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇదిలాఉంటే.. భారత ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నానంటూ ట్రంప్ పోస్ట్ పెట్టగా.. తాను కూడా అమెరికా అధ్యక్షుడితో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నానని మన ప్రధాని బదులిచ్చారు. ఈ నేపథ్యంలో యూఎస్ ప్రతినిధి భారత్ పర్యటన చోటుచేసుకుంటోంది.రష్యాతో భారత్ కొనసాగిస్తున్న విధానాలపై ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో పదే పదే నోరుపారేసుకుంటున్న సంగతి తెలిసిందే. తాజా పరిణామాల వేళ.. నవారో మళ్లీ స్పందించారు. చర్చలకు భారత్‌ను ఒప్పించామనే అర్థంలో వ్యాఖ్యలు చేశారు. మరోవైపు ఇరుదేశాల మధ్య చర్చలు సానుకూలంగానే కొనసాగుతున్నాయని, ఇరుపక్షాలు సంతృప్తికరంగా ఉన్నాయని భారత వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల పేర్కొన్నారు. మొదటి విడత ఒప్పందం నవంబర్ నాటికి ఖరారయ్యే అవకాశం ఉందన్నారు. వీటికి సంబంధించి చర్యలు చేపట్టాలని ఈ ఫిబ్రవరిలో భేటీ సందర్భంగా ట్రంప్-మోదీలు తమ ప్రతినిధి బృందాలను ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం భారత్ ఎగుమతులపై 50 శాతం అమెరికా సుంకాల భారం పడుతోంది.

## అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతాం

అమెరికాలో నివసించేందుకు దోహదపడిందని ట్రంప్ విమర్శించారు. అతడికి నేరచరిత్ర ఉన్నా.. నివాసానికి అనుమతించారని ధ్వజమెత్తారు. 'ఈ వ్యక్తి క్రూరమైన నేరాలకు పాల్పడి గతంలోనే అరెస్టయ్యాడు. చిన్నారిపై లైంగిక దాడి, దొంగతనం తదితర కేసులు అతడిపై నమోదయ్యాయి. అలాంటి వ్యక్తిని బైడెన్ మా గడ్డ మీదకు తీసుకొచ్చారు. ఎందుకంటే క్యూబా ఇలాంటి దుష్టులను తమ దేశంలో ఉంచుకోవాలను కోలేదు. అక్రమ వలసదారులపై ఇక సున్నితంగా వ్యవహరించబోను' అంటూ ట్రంప్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 10న ఓ మోటెల్‌లో నాగమల్లయ్య హత్యకు గురయ్యారు. క్యూబాకు చెందిన యోర్డానిస్ కోబోస్ మార్టినెజ్ ఈ దారుణానికి పాల్పడ్డాడు. వెంటనే పోలీసులు అతడిని అరెస్టు చేశారు. నాగమల్లయ్య తల నరికి మరీ దానికి చెత్తబుట్టలో వేయడంతో ఈ కేసు సంచలనంగా మారింది.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయండి

**హైదరాబాద్(జనంసాక్షి):**పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత వేటు- వేయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినట్లు- బిఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. శాసనసభ ప్రాంగణానికి వెళ్లిన ఆ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు శాసనసభ అదనపు కార్యదర్శి ఉపేందర్‌రెడ్డిని కలిశారు. తమ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినట్లు- ఆధారాలు అం దించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై మూ డు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు కూ డా చెప్పిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణను అధికారులు మాకు తెలియజేశారు. వారి వివరణపై భారత రాష్ట్రసమితి పార్టీ నిర్ణయం చెప్పాలని మాకు మూడు రోజులు గడువు ఇచ్చారని అన్నారు. మేం సుప్రీంకోర్టుకు వెళ్ళడంతో ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. స్పీకర్ పదిమంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. దాంతో కొంతమంది ఎమ్మెల్యేలు 'మేం అమాయకులం, కేసీఆర్‌పైన నమ్మకం ఉంది' అని స్పీకర్‌కు వివరణ ఇచ్చారు. దాంతో స్పీకర్ పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాధానాన్ని మాకు పంపిస్తూ మూడు రోజుల్లో మమ్మల్ని సమాధానం ఇవ్వాలని కోరారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఎక్కువ రోజులు సమయం ఇచ్చిన స్పీకర్ మాకు మాత్రం మూడు రోజులే సమయం ఇచ్చారు. స్పీకర్ గడువు ఇచ్చిన మూడు రోజుల్లోనే మేం సమాధానం ఇచ్చాం' అని అన్నారు. మేం పార్టీ మారలేదని, సీఎం దగ్గరకు వెళ్తే మా మెడలో మూడు రంగుల కండువా కప్పారని పార్టీ మారిన ఎమ్మెల్యేలు అమాయకంగా చెప్పారు. వారు అమాయకత్వాన్ని నిరూపించుకునే ప్రయత్నం చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ సభలు, సమావేశాల్లో పదిమంది ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం అని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పోచారం మాటలను ఏఐ ద్వారా ఏమైనా మార్ఫింగ్ చేశారా.. నా నియోజకవర్గంలో సమస్యలు ఉన్నాయంటే సీఎం మా ఇంటికి వచ్చారని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్‌పై నమ్మకం ఉంటే కేసీఆర్ ఫోటో, కేసీఆర్ కండువా ఉండాలి కదా..? అభివృద్ధి కోసం సీఎంను కలిసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి రాహుల్ గాంధీ, మహేష్ కుమార్ గౌడ్‌ను ఎందుకు కలిశారని ప్రశ్నించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ 'నేను నియోజకవర్గ అభివృద్ధి కోసం వెళ్తే సడెన్‌గా సీఎం కండువా కప్పారని చెప్పారు. మరి సంజయ్ పేపర్ ప్రకటనల్లో కాంగ్రెస్ నేతలు ఎందుకు ఉన్నారు..? గాంధీ భవన్, కాంగ్రెస్ పార్టీ మీటింగ్స్ లో పాల్గొంటే అభివృద్ధి ఎట్లా అవుతుంది..? వ్యక్తిగత ప్రయోజనాల కోసం పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు. మేము తప్పుచేసి పార్టీ మారామని నియోజకవర్గ ప్రజల ముందు ఒప్పుకోవాలి. మేం పార్టీ మారలేదని కేసీఆర్ దగ్గర పిటిషన్ పెట్టు-కోండి. నోటీ-సులు వచ్చాక కేసీఆర్ దగ్గరకు రావాల్సిన పదిమంది ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డి దగ్గరకు ఎందుకు వెళ్లారు..? ఎన్ని చేసినా పదిమంది ఎమ్మెల్యేలు తప్పించుకోలేరు. వాళ్లు దొరికిపోయిన దొంగలు. సీఎం రేవంత్ రెడ్డి మాటలతో దొరికి తప్పించుకున్నారు. మేం తప్పించుకోలేమా అని ఎమ్మెల్యేలు అనుకుంటు-న్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టం తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ. పదిమంది ఎమ్మెల్యేలు ఇక్కడ తప్పించుకున్నా కోర్టు ముందు తప్పించుకోలేరు' అని అన్నారు. ఉప ఎన్నికలు రావడం ఖాయం. మీకు రాజకీయ భవిష్యత్ లేకుండా ప్రజలు చేయడం ఖాయం. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ విదేశాల్లో ఉండటంతో వచ్చిన తర్వాత స్పీకర్‌కు ఆధారాలు సమర్పిస్తారు.

## మీ ఉద్యోగులను తీసుకురండి

**అమెరికాలో పెట్టుబడి పెట్టే విదేశీ కంపెనీల ఉద్యోగులకు ట్రంప్ ఆహ్వానం**

**వాషింగ్టన్(జనంసాక్షి):**వలసదారులపై మొదటి నుంచే కఠిన వైఖరి ప్రదర్శిస్తున్న.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, యూఎస్ పరిశ్రమల్లో విదేశీ ఉద్యోగుల అవసరం ఉందని వెల్లడించారు.అంతే కాకుండా.. అమెరికాలో పెట్టుబడులు పెట్టే విదేశీ కంపెనీలు, తాత్కాలికంగా తమ నిపుణులను తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ చర్య విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి.. సంక్లిష్ట ఉత్పత్తుల తయారీలో అమెరికన్ కార్మికులకు శిక్షణ ఇవ్వడానికి సహాయపడుతుందని ఆయన అన్నారు.ఓడలు, కంప్యూటర్లు, రైళ్లు, సెమీకండక్టర్లు వంటి క్లిష్టమైన ఉత్పత్తులను నిర్మించే విదేశీ కంపెనీలు.. అమెరికన్ కార్మికులకు శిక్షణ ఇవ్వడానికి సొంత దేశాల నుంచి నిపుణులను తీసుకురావాలని ట్రంప్ అన్నారు. మనం ఇలా చేయకపోతే.. భారీ పెట్టుబడులను అమెరికా కోల్పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇతర దేశీయలను.. అమెరికాలో పెట్టుబడులు పెట్టకుండా చేయడం తనకు ఇష్టం లేదని ట్రంప్ అన్నారు. మేము కంపెనీలను మాత్రమే కాకుండా.. వారి ఉద్యోగులను కూడా స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. క్లిష్టమైన రంగాల్లో కూడా మన దేశం రాణిస్తుంది. ఇది దేశ భవిష్యత్ కూడా అని పేర్కొన్నారు.

# ఉన్నత విద్యా సంస్థల నిరవధిక బంద్‌కు తెలంగాణ యువజన సంఘం మద్దతు

- పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల డిమాండ్
- తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** పెండింగ్ స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, కొంత కాలంగా తెలంగాణ ఉన్నత విద్యా సంస్థల సంఘాల సమాఖ్య (ఫాతి) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నానని, ప్రభుత్వం సమస్య పరిష్కారం పట్ల చొరవ చూపకపోవడంతో నేటి నుండి సోమవారం నుండి ఉన్నత విద్యా సంస్థల నిరవధిక బంద్ కి పిలుపునిచ్చారని, విద్యార్థుల, యాజమాన్యల న్యాయమైన డిమాండ్‌కు తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు మద్దతు తెలిపుతున్నట్టు తెలిపారు. గత ఎన్నికల సందర్భంగా పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల హామీ ఇచ్చినప్పటికి, ప్రభుత్వం ఏర్పడి సుమారు 20 నెలలు అవుతున్న విద్యార్థుల, ఉన్నత విద్యా సంస్థల యాజమాన్యల ఆవేదన అరణ్య రోధన గానే మిగిలి పోయిందని అన్నారు. ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్‌లు, ఫీజు రియాంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యా సంస్థల నిర్వహణకు మరింత అప్పుల ఊబిలోకి దిగారని, ఉన్నత విద్యా సంస్థల నిరవధిక బంద్ వలన రాష్ట్ర వ్యాప్తంగా 14లక్షల మంది విద్యార్థులు చదువు కి దూరం అయ్యే పరిస్థితి ఉన్నదని, విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో కి నెట్టవద్దని ప్రభుత్వాన్ని కోరారు. 2లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఇచ్చిన ఎన్నికల హామీ గుర్తు చేసుకొని దసరాలోపు 1200 కోట్లు విడుదల చేయాలని, పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ 8000కోట్లు విడుదల చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు దాసరి శంకర్, రాష్ట్ర నాయకులు భాషిపంగు సునీల్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పోరెళ్ల విప్లవ్ కుమార్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు హరీష్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సజ్జన బానుప్రసాద్,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు తుడుం క్రాంతి కుమార్ రాష్ట్ర అధికార ప్రతినిధి సంతోష్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు అఫ్రోజ్, సంతోష్ రెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్టులను తలపించేలా రైల్వేస్టేషన్ల అభివృద్ధి

- మంచిర్యాలలో 26 కోట్లతో అమృత్ భారత్ పనులు
- వందేభారత్ రైలు జెండా ఊపి ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం ఎయిర్ పోర్టులను తలపించేలా రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేపట్టిందని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో వందే భారత్ 20101 నాగ్ పూర్ - సికింద్రాబాద్ రైలు స్టాపేజీని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద, పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి, డి.ఆర్.ఎం. గోపాలకృష్ణన్, రఘు, దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శ్రీధర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ.... రైల్వే స్టేషన్లను ఎయిర్ పోర్టులను తలపించేలా తీర్చిదిద్దడం జరుగుతుందని, మంచిర్యాలలో 26 కోట్ల రూపాయలతో అమృత్ భారత్ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 2019లో దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా 150 వందే భారత్ ట్రైన్లను ప్రారంభించడం జరిగిందని, ఒక్కొక్క ట్రైన్ విలువ 130 కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్రంలో 5 వందే భారత్ ట్రైన్లను నడిపించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ నుండి పూణే, హైదరాబాద్ నుండి నాందేడ్ కు వందే భారత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 2014 ప్రణాళికలో తెలంగాణ రాష్ట్రానికి 258 కోట్లు కేటాయించడం జరిగిందని, 2025 సంవత్సరంలో 5 వేల 337 కోట్ల రూపాయల రైల్వే బడ్జెట్ కేటాయించడం జరిగిందని తెలిపారు. 80 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన 40 ప్రాజెక్టులలో భాగంగా 4 వేల 300 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్ పనులు పూర్తయ్యాయని, 42 వేల కోట్ల రూపాయల వ్యయంతో పనులు కొనసాగుతున్నాయని, రాష్ట్రంలో రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఏ ప్రాంత అభివృద్ధి అయినా రైలు మార్గం, రోడ్డు మార్గం, విమాన మార్గాలతో ముడిపడి ఉంటుందని, ఆర్థిక అభివృద్ధిలో 11వ స్థానం నుండి 4వ స్థానంలో నిలిచామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి 1 లక్ష 50 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. దేశంలో నష్టాలలో ఉన్న రైల్వే శాఖను ప్రణాళిక ప్రకారం నడిపిస్తూ లాభాలలోకి తీసుకురావడం జరిగిందని, ప్రజల అవసరాల మేరకు స్టేషన్లలో రైళ్ల నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు. 3 కోట్ల 50 లక్షల రూపాయలతో మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ ఈ ప్రాంతం నుండి ఉదయం వేళలో హైదరాబాద్ కు ట్రైన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమయంలో వందే భారత్ స్టాపేజీ ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. మంచిర్యాల నుండి భక్తులు శబరిమలై వెళ్లేందుకు కేరళ ఎక్స్ప్రెస్ రైలును మంచిర్యాలలో హాల్టింగ్ చేయాలని కోరారు. 10 వేల కోట్ల రూపాయలతో రామగుండం యూరియా ప్లాంట్ రీఓపెనింగ్ చేయించడం జరిగిందని, మరొక ప్లాంట్ ఏర్పాటు చేసినట్లయితే యూరియా కొరత ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ , ఎమ్మెల్సీ అంజిరెడ్డి సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫీజు రీయంబర్స్‌మెంట్ బంద్‌కు మద్దతు: బిజెపి



**హైదరాబాద్, సెప్టెంబరు 15 (జనంసాక్షి) :** ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు చేపట్టిన బంద్‌కు మద్దతు తెలుపుతున్నామని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ప్రైవేటు కళాశాలలకు ఉందని చెప్పారు. విద్యావ్యవస్థను గత ప్రభుత్వం చెడగొట్టిందని ఆరోపించారు. ఈ ప్రభుత్వమైనా యాజమాన్యాలతో చర్చించి వారికి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. విద్యపై ప్రభుత్వ వైఖరిని భాజపా తీవ్రంగా ఖండిస్తోందని చెప్పారు.

# పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** పోషణ మాసోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలపై మహిళా సంక్షేమ శాఖ, వైద్య, విద్యా, డిఆర్డీఓ, మెప్మా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17 నుండి వచ్చేనెల 16 వరకు ప్రతి రోజు నిర్వహించాల్సిన కార్యక్రమాలపై షెడ్యూల్ తయారు చేయాలని సూచించారు. చిన్నారులు, గర్భిణిలు, పాలిచ్చే తల్లులకు పోషణపై అవగాహన పెంచేందుకు పలు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు పోషకాహారంపై విస్తృత ప్రచారం చేయాలని, ప్రతి ఒక్కరికి పోషకాహార ప్రాధాన్యత తెలియజేసేలా కార్యాచరణ రూపకల్పన చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, వైద్య శిబిరాల నిర్వహణ ద్వారా ఆరోగ్య పరీక్షలు చేయాలని సూచించారు. కిషోర బాలికలు వయస్సుకు సరిపోను ఎత్తు, బరువులను పరిశీలించి పోషకాలు గల ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వయోవృద్ధులు ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అంగన్ వాడి కేంద్రాల్లో కథలు, బొమ్మల ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆరోగ్య కరమైన జీవన శైలిని అలవర్చుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పోషణ మాసోత్సవాల విజయవంతం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, వైద్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, డిఈఓ రాజేందర్, డిఆర్డిఓ బాలకృష్ణ, మెప్మా పిడి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలి

- విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్ల మంజురు
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 15(జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను విడతల వారీగా అర్హులందరికీ మంజూరు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే లబ్ధిదారులు సురక్షిత ప్రాంతాల్లోనే నిర్మించుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం గోవిందరావుపేట మండలం మోట్లగూడెం, ఎస్ఎస్ తాడ్వాయి మండలం వెంగలపూర్ గ్రామంలో పలు గ్రామాలకు చెందిన అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు నిర్మాణ పట్టాలను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష్యంతో రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలు చేపట్టిందని, మొదటి దఫలో చేపట్టిన ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు నిర్ణీత సమయంలో ఇండ్లను నిర్మించుకోవాలని, నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల మహిళలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చిందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాని అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని, దశలవారీగా ఇండ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ జిల్లాలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. జిల్లాలో ఇప్పటికే బేస్మెంట్ లెవల్ కు చేరిన ఇండ్లకు సంబంధించి సొమ్ము ఖాతాలో జమ చేసామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో డిపిఓ దేవ్ రాజ్, ఎంపిడిఓ లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో ఇంజనీర్ల పాత్ర కీలకం

- కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో ఇంజనీర్ల పాత్ర ప్రత్యేకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఇంజనీరింగ్ డే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితాన్ని, ఆశయాలను, చేసిన సేవలను, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. విశ్వేశ్వరయ్య సేవలను ఇంజనీరింగ్ అధికారులు ఆదర్శంగా తీసుకొని జిల్లా అభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ సూచించారు. మోక్షగుండం జయంతి సందర్భంగా విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్తు హాల్లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించి రక్తదాతలకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈవి శ్రీనివాసరావు, టిజిఓ స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి ఇజ్జగిరి, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాకు ఉత్తమ సేవలందంచిన రిటైర్డ్ ఇంజనీర్లను సన్మానించారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

- మహిళల కోసం మహిళలతో ఏర్పడిందే ఇందిరా మహిళా డైరీ...
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, సెప్టెంబర్ 15 (జనం సాక్షి):** నిజాయితీ, నిబద్ధత, మన పెట్టుబడి ద్వారా పరకాల ఇందిరా మహిళ పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ ఏర్పడిందని మహిళలను కోటీశ్వరులు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం గీసుగొండ మండలం కేంద్రంలోని పి ఎస్ ఆర్ గార్డెన్ లో గీసుగొండ మరియు సంగెం మండలాల ఇందిరా మహిళా ప్రాథమిక సహకార పాల ఉత్పత్తిదారుల సంఘాల ఈ సి సభ్యుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని తెలిపారు.మహిళల భాగస్వామ్యంతో దామెరలో నూతనంగా నిజాయితీ, నిబద్దత, మన పెట్టుబడి పేరుతో పరకాల ఇందిరా మహిళ పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు ఆర్థిక అభివృద్ధికి కృషి చేయుటకు, కాల ఉత్పత్తికి, డైరీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలంటే పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఇది కేవలం ఒక ఆర్థికపరమైన వ్యాపారం మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో వెలుగు నింపే మహా యజ్ఞం అని, ఈ యజ్ఞంలో పరకాల నియోజకవర్గం ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.గ్రామీణ కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి, స్వయం సమృద్ధి పశుపోషకులకు న్యాయమైన ఆదాయం, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. డైరీ స్థాపన ద్వారా సహకార సంఘాలు ఏర్పాటు, శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేసుకోవడం మరియు విలువైన ప్రభుత్వ భూమిని దామరలో 10 ఎకరాలు కేటాయింప చేసుకోవడం వంటి దశలను పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు. రాష్ట్ర, జిల్లా యంత్రాంగం మరియు ముల్కనూరు సహకార డైరీ వారి సహాయ సహకారాలతో మరియు పరకాల నియోజకవర్గంలోని 6 మండలాలను కలుపుకొని దామెరలో డైరీ ని స్థాపిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు అవకాశం కల్పిస్తే ఏ విధంగా అభివృద్ధి చెందవచ్చునో పాకాల మహిళా బ్యాంక్ నిదర్శనం అన్నారు. మహిళల సహకారం సమిష్టికిస్తూ పరకాల ఇందిరా మహిళా డైరీ ఉన్నత స్థాయిలో ఎదుగుతుందనే నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బొగ్గు గని పెన్షన్ దారుల సమస్యలను పరిష్కరించాలని

# నల్లబ్యాడ్జీలతో ధర్నా



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** కలకత్తా లోని కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం ముందు బొగ్గు పెన్షన్ దారుల సమస్యలను పరిష్కరించాలని అల్ ఇండియా కోల్ పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటానికి మంచిర్యాలలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘీభావంగా పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి అంబేద్కర్ చౌరస్తా ఆవరణలో కలకత్తా లోని కోల్ ఇండియా కార్యాలయం ముందు బొగ్గు పెన్షన్ దారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అల్ ఇండియా కోల్ పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న ధర్నా పోరాటానికి సంఘీభావంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ అర్హులైన విశ్రాంత ఉద్యోగులకు తెల్ల రేషన్ కార్డు, ఆసరా పెన్షన్, 250 గజాల స్థలం ఇవ్వాలని, ఏరియా హాస్పిటల్లో ఉచితంగా వైద్యం అందించి బిపి, సుగర్ గోళీలు అందుబాటులో ఉంచాలని తదితర డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని కోల్ ఇండియా, సింగరేణి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాలబండి రాజన్న, అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య , సలహాదారుడు పి పోచయ్య, నాయకులు ఎల్లబోని గంగయ్య, రమేష్, రాజిరెడ్డి, గోపతి లక్ష్మణ్, మేకల రామయ్య, పరిష శ్రీనివాస్, ఎం.సత్యనారాయణ రావు, గూడ శ్రీనన్న, దేవులపల్లి రామస్వామి పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్‌పై

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయండి

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ నెంబర్ కి ఫిర్యాదు చేసిన మారుమూల గిరిజన మహిళ

**మహాముత్తారం సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** సారు న్యాయం చేయండి అంటూ మారుమూల ప్రాంతానికి చెందిన గిరిజన మహిళ ఫిర్యాదు చేసింది. సోమవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ క్రాప్ లోని విషయంలో తనను మోసం చేశాడని అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదివారం రాత్రి రామగుండంలో మహ ముత్తారం మండలం సింగంపల్లి గ్రామానికి చెందిన కొప్పుల చంద్రక్క తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు లక్ష్మీనారాయణ కు ఫిర్యాదు చేశారు. తాను ఒక మారుమూల ప్రాంతానికి చెందిన ఆదివాసి నిరక్షరాశులని అభం శుభం తెలియని మహిళ అమాయకత్వాన్ని ఆసరా చేసుకున్నగత రెండు సంవత్సరాల క్రితం తెలంగాణ గ్రామీణ బ్యాంకులో తాను వ్యవసాయ రుణం కొరకు దరఖాస్తు చేసుకోగా నాకు తెలియకుండా 30/12/2023 నా రుణం మంజూరు చేసి బ్యాంకు మేనేజర్ సంతోష్ అతని అనుచరుడు ముక్కర కేశవులు మోసం చేశారని నా ఖాతా నుండి అదే రోజు ముక్కెరా కేశవులు ఖాతాకు బ్యాంకు మేనేజర్ జమ చేసి పంచుకున్నారని , నా డబ్బులు నాకు ఇవ్వాలని బ్యాంకు చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన 3 నెలలు తిరిగిన ఫలితం లేదని కమిషనన్ వద్ద ఆవేదన వ్యక్తం చేసింది. తన కు మద్దతుగా ప్రజా సంఘాలు ,నాయకులు శాంతియుతంగా ధర్నా చేస్తే వారిపై కేసు పెట్టించాడని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూతెలిపింది. వారం క్రితం మహా ముత్తారం (అడివి ముత్తారం) ఎస్సై గారికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. సమగ్ర విచారణ జరిపించి బ్యాంకు మేనేజర్ సంతోష్ ముక్కెర కేశవులు పై నిరక్ష రాశులయిన గిరిజన మహిళపై మోసం చేసినందుకు బెదిరించినందుకు ఉద్దేశపూర్వకంగా సతాయించినందుకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కమిషనర్ కు ఫిర్యాదు చేసింది.ఫిర్యాదు చేసిన వారిలో ప్రజా సంఘాల నాయకులు అజ్మీరా ఫూల్ సింగ్ నాయక్, పీక కిరణ్, రామగిరి రాజు, రాజి రెడ్డి బొంకురి మధు, మేడిపల్లి పాపయ్య పాల్గొని ఒక ప్రకటనలో తెలిపారు.

# 300 మంది రిటైర్డ్ బొగ్గు ఉద్యోగుల మహాధర్నా




**కోల్‌కతా (జనంసాక్షి) :** కోల్ కత్తాలోని కోల్ భవన్ ఎదుట దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 300 మంది రిటైర్డ్ బొగ్గు ఉద్యోగులు అఖిల భారత కోల్ పెన్షన్ కన్వీనర్ పీకే సింగ్ రాథోర్ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఆరోగ్యం సహకరించుకున్న పడుతూ లేస్తూ జీవిత చివరి దశలో ఆత్మ గౌరవంతో ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించుటకు ఇక్కడికి వచ్చామని వాపోయారు. దేశంలోని బొగ్గు కంపెనీలలో 35 నుండి 40 సంవత్సరాలు అహర్నిశాలు చెమట రక్తాన్ని ధారపోసి దేశానికి ఇంధనం విద్యుత్ శక్తి వెలుగులు అందించినాము 27 సంవత్సరాలు గడుస్తున్న పెన్షన్ పెంచమని కనిపించిన ప్రజా ప్రతినిధుల నుండి దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి కి కూడా పలుమార్లు విజ్ఞాపనలు పంపామని, అందజేశామని తెలిపారు. భారత బొగ్గు కార్యదర్శి అదనపు కార్యదర్శి కోల్ ఇండియా సింగరేణి చైర్మన్లకు స్వయంగా కలిసిన ఫలితం శూన్యం సింగరేణి బొగ్గు గనుల ప్రాంతానికి చెందిన పెద్దపల్లి గౌరవ పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణతో పాటు ఇతరులు కూడా లోకసభ రాజ్యసభలలో ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన ఎండమావులుగానే మిగిలిపోతున్నదని, ఈ పోరాటం ముందు తరాలు గౌరవవంతమైన జీవనం కొనసాగించేందుకు తోడ్పడుతుందని, ఈ మహా ప్రదర్శనతో ప్రభుత్వానికి కనువిప్పు కలిగి సత్వరమే పెన్షన్ పెంపొందించేందుకు, మెరుగైన ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించుటకు ఆదేశాలు జారీ చేస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి నుండి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజు రాంచందర్ రావు రిటైర్డ్ అధికారి ఆర్ సి వి రాజు పాల్గొన్నారు.

విదేశాల్లో భారతీయ వలసదార్లు ఎదుర్కొంటున్న శత్రుత్వం ఒక గంభీర సమస్యగా మారింది. 2025లో మాత్రమే అమెరికాలో ఇద్దరు భారతీయులు హత్యలు, ఐర్లాండ్‌లో ఒక భారతీయుడు చేతిలో కత్తితో కట్ చేయబడటం వంటి ఘటనలు జరిగాయి. ఈ ఘటనలు కేవలం వ్యక్తిగత దాడులు కాదు, విస్తృతమైన రేసిజం, ఆర్థిక ఒత్తిడి, రాజకీయ వాతావరణం వల్ల వచ్చినవి. భారత ప్రభుత్వం ఈ సమస్యను సీరియస్‌గా తీసుకోకపోవడం, వలసదారు లు స్వయంగా మౌనంగా ఉండటం విమర్శకు గురవుతున్నాయి. ఈ వ్యాసంలో ఈ కారణాలను, ప్రభావాలను విశ్లేషిద్దాం.




# విదేశాల్లో భారతీయ వలసదారులపై శత్రుత్వం ఎందుకు?

ముందుగా, రేసిజం మరియు యాంటీ-ఇమ్మిగ్రేషన్ సెంటిమెంట్ ప్రధాన కారణం. పాశ్చాత్య దేశాల్లో భారతీయులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో, స్థానికుల్లో "జాబ్స్ దొంగలు" అనే భావన పెరిగింది. అమెరికాలో (హెచ్ -1బీ) వీసాలపై వివాదాలు, ట్రంప్ పాలసీలు ఈ శత్రుత్వాన్ని మరింత పెంచాయి. ఉదాహరణకు, 2025 జనవరి నుండి అమెరికాలో భారతీయులపై ఆన్‌లైన్ రేసిజం పెరిగింది, మిచిగాన్ కాంగ్రెస్ మెంబర్ శ్రీ థానేదార్ ఈ విషయాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తారు.

ఐర్లాండ్‌లో జరిగిన దాడిలో, 30 మంది టీనేజర్లు ఒక భారతీయుడిని "పీడోఫైల్" అని అరిచి కత్తితో కట్ చేశారు. అతను అమెజాన్ లో పని చేస్తున్న, భారత్ లో భార్యా, బంధువులు ఉన్నవాడు. ఆ ఘటనలో అతని తలపై రక్తం ధారగా పోస్తూ, దుస్తులు బయటపెట్టి, వాలెట్, ఫోన్ దొంగిలించారు. ఇలాంటి దాడులు కేవలం శారీరకమే కాదు, మానసికంగా కూడా వలసదారులను బాధిస్తున్నాయి. రెండవది, ఆర్థిక కారణాలు. పాశ్చాత్య దేశాల్లో ఉద్యోగాలు తగ్గుతున్నాయి, ఇన్‌ఫ్లేషన్ పెరిగింది. భారతీయులు ఐటీ, హెల్త్‌కేర్ రంగాల్లో డామినేట్ చేస్తున్నారు కాబట్టి, స్థానికులు "భారతీయులు మన ఉద్యోగాలు దొంగిలిస్తున్నారు" అని భావిస్తున్నారు. కెనడాలో 2025లో స్టూడెంట్ వీసా రిజెక్షన్ రేటు 62 శాతానికి చేరింది. ఇది భారతీయ విద్యార్థులకు పెద్ద దెబ్బ.

అస్ట్రేలియాలో "ఇండియన్స్ అవుట్" క్యాంపెయిన్ ఫార్-రైట్ గ్రూప్స్ నడుపుతున్నాయి. భారతీయ టూరిస్టులు మిస్‌బిహేవ్ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. యూకేలో 2025 మైగ్రేషన్ ప్లాన్‌కు భారతీయ ప్రొఫెసర్ విరుద్ధంగా మాట్లాడారు. ఇది దయాస్పోరాను ప్రభావితం చేస్తుందని.

ఈ ఆర్థిక ఒత్తిడి రేసిజాన్ని మరింత ఊపందుకునేలా చేస్తోంది.

మూడవది, రాజకీయ వాతావరణం. అమెరికాలో ట్రంప్ ఎలక్షన్ తర్వాత, ఇండియన్-ఆరిజిన్ AI అడ్వైజర్ శ్రీరామ్ కృష్ణన్ నామినేషన్‌పై రేసిజం పెరిగింది.

యూరప్‌లో ఫార్-రైట్ పార్టీలు శక్తివంతమవుతున్నాయి. భారత ప్రభుత్వం దయాస్పోరాను "సాఫ్ట్ పవర్"గా చూస్తోంది, కానీ వారి రక్షణకు ఎటువంటి కొత్త చర్యలు తీసుకోలేదు. ప్రధాని మోదీ విదేశాల్లో సెల్ఫీలు తీసుకుంటున్నప్పుడు, ఐర్లాండ్ దాడి గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు. ఇది వలసదారుల్లో అసంతృప్తిని పెంచుతోంది.

నాలుగవది, మీడియా మరియు సోషల్ మీడియా పాత్ర. సోషల్ మీడియాలో భారతీయులపై హేట్ స్పీచ్ పెరిగింది. X (ట్విటర్)లో "ఇండియన్ దయాస్పోరా రేసిజం" సెర్చ్ చేస్తే, చాలా పోస్టులు వస్తాయి - కొన్ని దయాస్పోరా సైలెన్స్‌ను విమర్శిస్తున్నాయి. ఫే డి'సౌజా వీడియోలో చెప్పినట్టు, భారతీయులు ముస్లింలు, సిక్కులపై హేట్‌లో వైట్ సుప్రెమసిస్టులతో అలైన్ అవుతున్నారు, ఇది బ్యాక్‌ఫైర్ అవుతోంది. భారతీయులు స్వయంగా ఇతర భారతీయులపై రేసిజం చూపిస్తున్నారని కూడా ఆరోపణలు ఉన్నాయి. ఇక దయాస్పోరా స్వయంగా విమర్శకు గురవుతోంది. వారు వోట్లు, పొలిటికల్ ఇన్‌ఫ్లూయెన్స్ కలిగి ఉన్నా, రేసిజం అగైన్స్ట్ మౌనంగా ఉంటున్నారు.


"ఇండియన్ దయాస్పోరా వీక్ అండ్ యూస్‌లెస్" అని కొందరు అంటున్నారు, ఎందుకంటే వారు వైట్ మాస్టర్స్ ముందు మౌనం వహిస్తున్నారు. భారత ప్రభుత్వం రెమిటెన్స్‌లు (135 బిలియన్ డాలర్లు)కు మాత్రమే దయాస్పోరాను చూస్తోంది, రక్షణకు డిప్లొమాటిక్ చర్యలు తీసుకోలేదు.

ఇది "బ్రెయిన్ డ్రెన్ 2.0"ను ప్రోత్సహిస్తోంది, భారతీయులు ఇండియా తిరిగి వస్తున్నారు. ఈ శత్రుత్వం ప్రభావాలు భయంకరం. భారతీయ విద్యార్థులు, వర్కర్లు భయపడుతున్నారు. 2025లో అమెరికా, కెనడాలో భారతీయులపై దాడులు 4 సంవత్సరాల్లో ఎక్కువ వలసదారులు రాజకీయంగా రాడికల్ అవుతుందని కొందరు హెచ్చరిస్తున్నారు. భారత్‌లో కూడా ఈ అనుభవాలు సమాజంలో అసంతృప్తిని పెంచుతాయి. పరిష్కారాలు ఏమిటి? ముందుగా, భారత ప్రభుత్వం డిప్లొమాటిక్ ఒత్తిడి తీసుకోవాలి. హోస్ట్ దేశాలతో దయాస్పోరా రక్షణపై ఒప్పందాలు చేయాలి. దయాస్పోరా స్వయంగా యూనైటెడ్‌గా వాయిస్ ఎలివేట్ చేయాలి, రేసిజం అగైన్స్ట్ ప్రొటెస్ట్‌లు నడుపాలి. స్థానిక సమాజంతో ఇంటిగ్రేషన్ పెంచాలి, కల్చరల్ డిఫరెన్సెస్‌ను గౌరవించాలి. లేకపోతే, ఈ శత్రుత్వం మరింత పెరిగి, భారతీయుల భవిష్యత్తును బెదిరిస్తుంది. ఈ సమస్య భారతీయుల సక్సెస్‌కు వచ్చిన ఛాల. కానీ, ఐక్యత, చర్యలతో దీన్ని అధిగమించవచ్చు. దయాస్పోరా మన గర్వం, వారి రక్షణ మన బాధ్యత.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

## సామాజిక దృక్పథం
# "అమరమ్" కవిత్వం




అనంతపురం వాస్తవ్యులు ' తెలుగు వెలుగు ' సాహిత్య సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు టి వి రెడ్డి గారు. తాను రచించిన " అమరమ్ " సంపుటిలో గల సాహిత్యం ఎంతో స్ఫూర్తివంతమైనది. తాను ఒక సామాజిక కార్యకర్తగా వుంటూ ఎన్నో అనుభవాలను వాక్యాలుగా నిర్మాణం చేసి కవితలుగా కూర్చడం జరిగింది. తన పంతొమ్మిదవ ఏటనే ఏపిఎస్ ఆర్టీసీలో శ్రామిక్ ఉద్యోగిగా చేరినా ఎన్నో సభలు సమావేశాలకు హాజరు అవుతుండే వారు సమాజ హితం కోరే సాహిత్యాన్ని పాఠకుల్లోకి తీసుకువెళ్ళాలనే సంకల్పంతో తెలుగు వెలుగు సంస్థ పెట్టి వాటి ద్వారా వాట్సాప్ కవితా పోటీలు నిర్వహిస్తూ విజేతలకు ప్రశంసా పత్రాలతో బాటు నగదు బహుమతి కూడా ఇచ్చారు. నేటికీ తెలుగు వెలుగు సాహితీ సంస్థ సమక్షంలో అనేక పుస్తకావిష్కరణలు కవి సమ్మేళనాలు నిర్వహించడం జరిగింది.

జీవితానుభవ పాఠాలనే కవనాలుగా మలుచుకుని సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే సాహిత్యానికి పెద్ద పీట వేసారు. అనేక సన్మానాలు సత్కారాలు అందుకున్నారు. అమరమ్ అనే పేరుతో మీ త్యాగం వృథా పోదు అనే క్యాప్షన్ తో పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అందులోని ప్రతి కవిత ఆలోచింపజేసే విధంగాను సామాజిక చైతన్యంతో బాటు బాధ్యతలను విలువలను తెలియపరిచే విధంగా రాయడం జరిగింది. ఆర్ టి సి రిటైర్మెంట్ విశ్రాంత ఉద్యోగిగా వుంటూ సాహిత్య అవలోకనంలో అవిశ్రాంత శ్రామికుడిగా ముందుకు అడుగులేస్తున్నారు.

రచయిత టి వి రెడ్డి గారు రచించిన " అమరమ్" సంపుటిలో చాలా చక్కటి కవిత్వాన్ని కూర్చడమే కాకుండా విలువలు గల భావానికి పునాది రాళ్ళుగా వాక్యాలను నిర్మాణం చేయడం జరిగింది. పుస్తకంలో మొదటి కవిత రైతు జీవన విధానంతో మొదలు పెట్టారు ' హలమే నీ ఆత్మస్థైర్యం ' అను శీర్షికతో ఆరుగాలం కష్టం చేసే రైతు యొక్క జీవన సరళిని కవిత్వీకరించారు రైతు పడే బాధను కలిగే నష్టాలను తెలియపరిచారు. " ఉద్యమానికి ఊపిరినై" అనే శీర్షికతో రాసిన కవితలో ' అంతర్జాతీయ అగ్ర రాజ్యాలు - ఆదిపత్య పోరుకు ఎగసి పడుతుంటే - స్వరాజ్యం స్వార్థ ప్రయోజనాల పోరులో - మిడిసి పడుతోంది ' అంటూ రాజ్యాధికార నిర్మాణంలో అవకతవకలను కూలంకషంగా బయట పెట్టడం జరిగింది. ఆదిపత్య పోరు యొక్క ఉద్దేశం స్వార్థ ప్రయోజనాల కోసం పాటుపడే తీరును ఈ రెండు వాక్యాల్లో ఎండగట్టారు. " నలుగుతున్న న్యాయం " శీర్షికతో ' త్యాగాలకు ప్రతిరూపం - పోరాటాలకు రణక్షేత్రం - దశా నిర్ధేశాలకు దిక్సూచి - స్వర్ణ సామ్రాజ్యంగా వెలుగొందిన - పసిడి భూమి మన భారతావని 'అంటూ త్యాగాలకు పోరాటాలకు రణ క్షేత్రంగా నిలబడుతూ ఉద్యమాలకు దిక్సూచిగా వుందంటూ బంగారు భారతావని జగతికే మార్గదర్శకం అంటూ ఈ కవితలో ప్రస్తావించారు.

అలాగే " ఓ మజిలీ " " ప్రశ్నిస్తున్నాం" " ఉదయించే పిడికెళ్ళు" ఇలా ప్రతి శీర్షికలోను ప్రశ్నించే తత్వాన్ని ఇమిడ్చి సామాజిక కోణంలో సామాన్యులకు సైతం అర్థమయ్యేలా వచన కవిత్వాన్ని ఈ అమరమ్ పుస్తకంలో పొందుపరిచారు టి వి రెడ్డి గారు. ఈ ఆధునిక జీవన విధానంలో ఎన్నో ఒడిదుడుకులు ఏర్పడుతుంటాయి మనిషిని మనిషిగా ప్రశ్నించే భావజాలాన్ని కవిత్వీకరించిన టి వి రెడ్డి గారు సామాన్య కుటుంబం నుంచి వచ్చి అసమాన్య ప్రతిభతో సాహితీ లోకంలో తనకంటూ ఒక పేరును సంపాదించుకున్నారు. ఆరోగ్య రిత్యా సహకారం అందకపోయినా సాహిత్యమే తనకు ప్రపంచంగా సామాజిక సాహిత్య సేవలో నిరంతరం పాల్గొంటూ "అమరమ్" అనే సంపుటిని వెలువరించారు.

సమీక్షకులు: నరెద్దుల రాజారెడ్డి
సెల్ : 9666016636

### కలిసి వొచ్చే ఘడియ కోసం..

కారుమబ్బులు ఎన్ని
కమ్ముకుని ముసిరినా
ఈ ఆకాశం కుంగిపోదు
పొద్దు పొడుపాగిపోదు..
తారలెన్ని వేలు రాలినా
నెత్తురెంత గానో పారినా
బూడిద కుప్పలు కమ్మినా
లేసినిలబడుతుందీ అడవి..
వొరుసుకు పొరుకుంటూనే
వొడ్డును వొళ్ళో కెత్తుకుని
గాయాలను ముద్దాడును
సంద్రమై పొంగే ఇంద్రావతి..
విశ్వాసం విత్తనమై నేలను
చీల్చుకు మొలిసే సంధివేళ
సవాలక్ష సవాళ్ళు సంధిస్తూ
సంహార సంబరాల్లో వాడున్నా..
కలలుకనాలి.. కలలుకనాలి..
కలలు నిజంచేసుకునే కాలపు
కలిసి వొచ్చే ఘడియ కోసం
అమ్మ ప్రేమై కావలి గాయాలి.

- డా. ఇక్బాల్ పాషా
9440775732

### గోడలు

భారత్ -నేపాల్ కాలేదు!
శ్రీలంక బంగ్లా దేశ్ లాంటి
తిరుగుబాట్లురాలేవు!
మేము రాసిస్తాము!
శాపాలు వరాలతో
పిరికోళ్లను చేసాము!
పైన దేవుణ్ణి పెట్టాము!
పరలోకం సృష్టించాము!
చచ్చాకపునర్జన్మనిచ్చాం!
మాకు చాకిరీలు చేస్తే
మరు జన్మలో ధనికుల
ఇళ్లలోపుడతారన్నాము!
ఎక్కడాలేని 'తత్వా'న్ని
ఈదిక్కుమాలినజనానికి
నరనరాన ఎక్కించాము!
ఆర్థిక దారిద్ర్యానికి
భావ దారిద్ర్యంతోడుచేసి
అంతావాళ్ళ'కర్మ'అన్నాం
ఈ'గోడలు'కూల్చేదెవరు?
మేము ఆర్యపుత్రులం!
'మను'భావవ్యాప్తకులం!
నక్సలైట్లను లేపేస్తాం
దండకారణ్యంకాల్చేస్తాం
తిరుగుబాట్లుకూల్చేస్తాం!
మాదే రాజ్యం,భోజ్యం!
మాదే ఇక్కడి భాగ్యం!
అంతాఅనుభవైకవేద్యం!
తెల్లోళ్లకు బానిసలు
వీళ్లు భయకంపితులు
మావల్ల జీవచ్ఛవాలు!
మాఆధ్యాత్మిక'గోడలు'
కఠినశిలాసదృశాలు
తిరగబడటంఅసాధ్యం!

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

### కాళోజీకి జోహార్లు

**పల్లవి:** జోహార్లు కాళోజీ నీకు జోహార్లు
ప్రజల మనిషి ప్రజాకవికి జోహార్లు!!
**చరణం:** కర్ణాటక రాష్ట్రంలో రట్టహళ్ళిలో
పుట్టినావు
పుట్టగానే తల్లి ప్రేమకు అప్పుడే
దూరమయ్యినావు అన్నా రామేశ్వరరావు
అడుగుజాడలో పెరిగినావు
ఆర్య సమాజ్ ఉద్యమంలో అడుగులేసి
కదిలినావు"జోహార్లు"
పౌర హక్కుల సంఘానికి ప్రతినిధిగా నిలచినావు
గ్రంథాలయ ఉద్యమంలో నీ ప్రతిభను
చాటినావు
ఆంధ్ర మహా సభలలో ఆరితేరి నిలచినావు
ప్రజాకవిగా పేరు బొంది ప్రజలలోన
వెలిగినావు"జోహార్లు"
ప్రజల గొడువే నా గొడువని ఖండకావ్యం
రాసినావు
పుటక నీది చావు నీది బ్రతుకు దేశానిదన్నావు
నైజాము కారు పైన బాంబు చేత విసిరావు
తెలంగాణ పౌరుషాన్ని ఎలుగెత్తి
చాటినావు"జోహార్లు"
అక్షర రూపం దాల్చిన సిరా చుక్కలు లక్షల
మెదళ్లను కదలిస్తయంటివి
తెలంగాణ రచయితల సంఘంబు బెట్టివి
స్వారస్వత పరిషత్తుకు సారధైతివి"జోహార్లు"
వసుధైక కుటుంబమే నా భావమంటివి
వసుధలోన మనుషులంతా ఒక్కటంటివి
కుల మత భేదాలను కూల్చేయమంటివి
ప్రజలంతా హాయిగా బ్రతకాలే యంటివి
"జోహార్లు"

రచన: సంఘమిత్ర

# భూ గోళానికి రక్షణ కవచం ఓజోన్ పొర

భూ గోళానికి రక్షణ కవచంగా ఉంటున్న ఓజోన్ పొర పరిరక్షణ కోసం ఐక్యరాజ్యసమితి ఆదేశానుసారం ప్రపంచదేశాలు అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబరు 16న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు.జీవరాశికి రక్షణ కవచంగా ఉన్న ఓజోన్ పొర అక్కడక్కడ పల్చబడి రంధ్రాలు ఏర్పడడం, రంధ్రాల కారణంగా కలిగే అనర్థాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ఏర్పాటుచేసింది.

ఓజోన్ పొర క్షీణించిపోతోందని మాంట్రియల్ ప్రొటోకాల్ అనే సంస్థ, ఓజోన్ పొర క్షీణతపై జరిపిన అనేక పరిశోధనలను 1987లో తన నివేదికలో తెలిపింది. ఈ నివేదిక ఆధారంగా ఓజోన్ పొరను దెబ్బతీస్తున్న పదార్థాల నియంత్రణకు గాను రూపొందించిన మాంట్రియల్ ప్రొటోకాల్‌పై ఐక్యరాజ్య సమితి సభ్యదేశాలు 1987, సెప్టెంబర్ 16న సంతకాలు చేసి ఈ ప్రొటోకాల్ ను ఆమోదించాయి.ఆ తరువాత 1994, సెప్టెంబర్ 16న మరో సమావేశం జరిపి, ఓజోన్ క్షీణతను అరికట్టాలని నిర్ణయించాయి. దాంతో ప్రతి ఏడాది సెప్టెంబరు 16న అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం జరపాలని నిర్ణయించబడింది.

ఓజోన్ పొర అంటే.. ఓజోన్ అనేది మూడు ఆక్సిజన్ పరమాణువులతో ఏర్పడిన సహజ అణువు, దీని రసాయన సూత్రం. ఓజోన్ పొర ప్రధానంగా స్ట్రాటో ఆవరణం యొక్క దిగువ భాగంలో కనిపిస్తుంది, భూమి ఉపరితలం నుండి సుమారు 15 నుండి 35 కిలోమీటర్ల ఎత్తులో ఉంటుంది, అయితే దాని మందం కాలానుగుణంగా మరియు భౌగోళికంగా మారుతుంది.

సూర్యుని నుంచి వెలువడే కిరణాలు భూమిపై నేరుగా పడకుండా అందులో ఉండే అతినీలలోహిత వికిరణాలును ఓజోన్ పొర ఫిల్టర్ చేసి, ప్రాణకోటికి వాటిల్లే ముప్పు నుంచి కాపాడుతుంది.

**ఓజోన్ పొర ఎందుకు పల్చబడి పోతుంది**

పారిశ్రామిక విప్లవం వల్ల పరిశ్రమల స్థాపన పెరగడం,మోటారు వాహనాల వినియోగం పెరగడం, అవి విడుదల చేసే కాలుష్య వాయువులైన కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడులు వాతావరణంలోకి చేరడం, జెట్ ప్లేన్ నుండి విడుదయ్యే ఏరోసాల్స్,ఏసీల నుండి, రిఫ్రిజిరేటర్ల నుండి విడుదలయ్యే క్లోరోఫ్లోరోకార్బన్ (CFC)లలో ఉండే క్లోరిన్, బ్రోమిన్ వంటి రసాయనాలు స్ట్రాటో ఆవరణంలోకి చేరి, అక్కడ ఉండే ఓజోన్ అణువుతో చర్యలు జరిపి ఓజోన్ ను కొద్ది కొద్దిగా క్షీణింపజేస్తాయి, తద్వారా ఓజోన్ పొర పల్చబడడం కానీ రంధ్రాలు పడడం కానీ జరుగుతుంది.

**ఓజోన్ పొర క్షీణత పర్యవసానాలు**

ఓజోన్ పొర క్షీణించడం వల్ల అతినీలలోహిత (UV) రేడియేషన్ కారణంగా చర్మ క్యాన్సర్, కంటిశుక్లం వంటి ఆరోగ్య సమస్యలు సంభవిస్తాయి. పర్యావరణ పరంగా చూస్తే మొక్కల్లో కిరణజన్య సంయోగక్రియ (photosynthesis) మీద తీవ్రమైన ప్రభావం పడి, సముద్ర జీవులు ప్రభావితమవుతాయి,తద్వారా ఆవాసాలు, ఆవరణవ్యవస్థలు దెబ్బతింటాయి. విపరీతంగా వాతావరణ మార్పులు జరుగుతాయి. ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవ ఉద్దేశ్యం ప్రపంచ దేశాలు ఓజోన్ క్షీణతకు ప్రతిస్పందనగా వియన్నా ఒప్పందాన్ని అమలు చేయడం. ఓజోన్-క్షీణత పదార్థాలను (ODS) నియంత్రించడానికిఅన్ని దేశాల ప్రభుత్వాలు మాంట్రియల్ ప్రొటోకాల్‌ను మరింత సమర్థంగా అమలుచేసి 2050 సంవత్సరానికి ఓజోన్ పొరను 1980కు ముందున్నస్థాయికి తేవడం కోసం తగిన చర్యలు తీసుకోవడం.

-హానికర వాయువుల్ని విడుదల చేస్తున్న పరిశ్రమలు రక్షణచర్యలు చేపట్టేలా చట్టాలు చేయడం.



**ఓజోన్ పొర గురించి తాజా నివేదికలు**

అకాడమిక్,సైంటిఫిక్ గణాంకాల ప్రకారం, కనీసంగా కొత్త సంవత్సరాల్లో, ముఖ్యంగా ఆంటార్కిటికా ప్రాంతంలో ఉండే ఓజోన్ రంధ్రం పరిమాణం తగ్గుదల కనిపిస్తుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ నివేదిక చెబుతుంది.

1980కు ముందున్న ఓజోన్-స్థాయిలకు తిరిగి చేరుకోవడానికి, ప్రాజెక్ట్ ప్రకారం ఆటార్కిటికా కోసం సుమారు 2066 సం.లో, ఇతర ప్రాంతాల కోసం కాస్త ముందే, మధ్య శతాబ్దాలక్రితం వరకు సమయం పడుతుంది అని సూచిస్తున్నారు. భారతదేశంలోని పరిస్థితి కొన్ని మెగా నగరాలలో గ్రౌండ్-లెవెల్ ఓజోన్ సూర్యరశ్మిల కారణంగా వాయువుల్లో కార్బన్, వాహనాలు, పారిశ్రామిక ఉద్గారాలు పరిమితి మించిపోయే పరిస్థితులు ఉన్నాయి.మనం ఢిల్లీని తీసుకుంటే - ఈ వేసవి విశ్లేషణ ప్రకారం చాలా రోజులు పరిమితిని మించిపోయాయి. హైదరాబాద్, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. ప్రస్తుతం ఓజోన్ పొర (స్ట్రాటోఆవరణపు ఓజోన్) మెరుగుపడుతుందని సూచనలు ఎక్కువగా ఉన్నా, మనం ఆశించిన స్థాయిలో మెరుగుపడడం లేదు.

**మరి మనమేం చేయాలి.**

- ప్రకృతిలో జరుగుతున్న పర్యావరణ మార్పులపై, ఓజోన్ పొర క్షీణతపై ప్రజలకు అవగాహన కల్పించడం.
- అడవులు వల్ల ప్రకృతికి జరుగుతున్న ప్రయోజనాలను సామాన్యులకు అర్థం అయ్యేలా ప్రచారం చేయడం.
- అడవుల నరికివేతను పూర్తిగా నిలిపివేయడం.
- మొక్కలను విరివిగా పెంచడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మనల్ని మనం కాపాడుకోవచ్చు.ఇప్పటికే చాలా దేశాల్లో అడవుల పరిరక్షణకై ఎన్నో ఎన్ జి ఓ లు పనిచేస్తున్నాయి.కూడా మనమూ ఇలాంటి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలలో కార్యకర్తలై కదం తొక్కుదాం.

వ్యాసకర్త:
బి.ప్రభాకర్ రెడ్డి,
సైన్స్ ఉపాధ్యాయుడు
7569975383

## భారతీయ సమాజంలో ఎవరు ఓసిలు..
# ఎవరు బీసీలు?



చారిత్రకంగా భారతీయ సమాజం కుల వ్యవస్థ ఆధారంగా శతాబ్దాలుగా నిర్మితమై ఉంది, ఇది సామాజిక, ఆర్థిక, రాజకీయ గతిశీలతలను ప్రభావితం చేస్తున్నది. ఈ వ్యవస్థను ప్రస్తుతం ఓపెన్ కేటగిరీ (ఓసీ), వెనుకబడిన కులాలు (బీసీ లేదా ఓబీసీ), షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), మరియు షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) అనే వర్గాలుగా విభజించారు. బ్రిటిష్ పాలనా కాలంలో 1881 నుండి 1931 వరకు నిర్వహించిన జనగణనలు కుల ఆధారిత జనాభా వివరాల్ని సేకరించాయి. కానీ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి 2011 వరకు జరిగిన జనాభా లెక్కల్లో కులాల వివరాల్ని నమోదు చేయలేదు, కాబట్టి ఆయా సామాజిక వర్గాల వారీగా ఖచ్చితమైన జనాభా శాతాలపై స్పష్టత లేదు. స్వాతంత్ర్య అనంతరం భారత ప్రభుత్వం కుల గణనను నిలిపివేసి, పదేళ్ళకోసారి చేసే జనగణనలో ఎస్సీ మరియు ఎస్టీ గణనపై దృష్టి సారించింది, దీనివల్ల ఓసి, ఓబీసీ జనాభా డేటా లభ్యత పరిమితమైందని చెప్పవచ్చు.

ఓసీ మరియు బీసీల గుర్తింపు సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ఆధారపడి ఉంటుంది. ఓసీ కేటగిరి సాధారణంగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులతో పాటు రిజర్వేషన్ ప్రయోజనాలు పొందని ఇతర కులాల్ని కూడా సూచిస్తుంది. బీసీ లేదా ఓబీసీ కులాలు సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులుగా రాజ్యాంగం ఆర్టికల్ 15(4) కింద నిర్వచించబడ్డాయి. కానీ, కుల వర్గీకరణలో కొంత సంక్లిష్టత నెలకొని ఉంది, కేంద్ర జాబితాలో ఓబీసీలుగా గుర్తించబడిన కొన్ని కులాలు వివిధ రాష్ట్రాలలో ఓసీ, ఎస్సీ, లేదా ఎస్టీలుగా వర్గీకరించడ్డాయి. ఉదాహరణకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 1970 వ దశకం వరకు బీసీ జాబితాలో ఉన్న లంబాడా సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చడం జరిగింది. వందకు పైగా ఉన్న బీసీ కులాల్ని ఏ, బీ, సీ, డీ, ఈ గ్రూపులుగా విభజించారు, తెలంగాణలో మున్నూరు కాపులు బీసీ జాబితాలో ఉంటే ఆంధ్ర ప్రదేశ్ లో కాపులు ఓసీ జాబితాలో ఉన్నారు. కర్ణాటకలో రెడ్లు బీసీ జాబితాలో ఉంటే తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఓసీలుగా ఉన్నారు. ఇలా వివిధ కులాలు కేంద్ర, రాష్ట్రాల జాబితాలు వేర్వేరుగా ఉండటం వల్ల ఒక రాష్ట్రంలో ఓసీలుగా ఉన్నవారు, మరొక రాష్ట్రంలో బీసీల జాబితాలో ఉన్నారు.ముస్లింలలో కొన్ని కులాలు ఓసీ జాబితాలో ఉంటే మరికొన్ని బీసీ జాబితాలో ఉన్నాయి.

ఇక్కడే అసలు దేశంలో ఓసీలు ఎవరు..? బీసీలెవరు అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. జన్మ ద్వారా వచ్చిన కులాన్ని మార్చడం సాధ్యం కాదు కానీ, వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనకబాటు ఆధారంగా వారికి రిజర్వేషన్ కల్పించి వారి పురోభివృద్ధికి చర్యలు తీసుకోవడం అనివార్యం. అందుకే ప్రభుత్వం కుల, మత, వర్గాలకు అతీతంగా బీసీ, ఎస్సీ ఎస్టీ వర్గాలతో పాటు వారి రిజర్వేషన్ ప్రయోజనాలకి భంగం కలగకుండా ఓసీల్లో ఉన్న పేదలకు కూడా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పించింది. 1953లో ఏర్పాటైన కాకా కలేల్కర్ కమిషన్ దాదాపు రెండు వేలకు పైగా వెనుకబడిన కులాలను గుర్తించింది, కానీ దాని సిఫార్సులు అమలు కాలేదు. 1979లో ఏర్పాటైన మండల్ కమిషన్ దాదాపు మూడు వేల కులాలను ఓబీసీలుగా వర్గీకరించి, 27% రిజర్వేషన్‌ను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థలలో సిఫారసు చేసింది. 1990లో వి.పి. సింగ్ ప్రభుత్వం ఈ సిఫారసును అమలు చేసింది, ఇది దేశవ్యాప్తంగా రాజకీయ చర్చలకు కేంద్ర బిందువుగా మారింది. 1992లో ఇందిరా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు 27% రిజర్వేషన్‌ను సమర్థించి, క్రీమీ లేయర్‌ను మినహాయించాలని ఆదేశించింది. తదనంతరం, ఈ రిజర్వేషన్ ప్రభుత్వ విద్య, ఉద్యోగ అవకాశాలకు విస్తరించబడింది.

రిజర్వేషన్ విధానం ఓబీసీలకు విద్య, ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించింది. అయితే, రాజకీయ రిజర్వేషన్ల విషయంలో ఎస్సీ, ఎస్టీలకు ఉన్నట్లు ఓబీసీలకు చట్ట సభల్లో ప్రత్యేక కోటా లేదు, భారతీయ సమాజంలో ఎస్సీ, ఎస్టీలతో పోల్చితే కొంతవరకు సామాజికంగా, ఆర్థికంగా బీసీలు పురోభివృద్ధి సాధించినందున ఎస్సీ, ఎస్టీ వర్గాలకు దాదాపు జనాభా శాతానికి సమానంగా రిజర్వేషన్ కల్పించినప్పటికి, బీసీ జనాభా దామాషా ప్రకారం వారికి రిజర్వేషన్ కల్పించి ఉండక పోవచ్చు. సమకాలీన సందర్భంలో, కుల గణన అనేది ఒక కీలక అంశంగా మారింది. ఈసారి జరగనున్న జనగణనలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గణన ఆయా సామాజిక వర్గాల జనాభా, ఆర్థిక స్థితిగతులపై స్పష్టతనిచ్చే అవకాశం ఉంటుంది. ఆయా వర్గాలు తమ జనాభా ఎక్కువగానూ, మిగిలిన వారి జనాభా తక్కువగా అంచనా వేయడం సహజమే కానీ అవన్నీ ఊహాగానాలే. అసలు ఎవరు ఎంత జనాభా ఉన్నారన్నది చేయబోయే జన,కులగణన ద్వారా తేలనుంది. ఆయా సామాజిక వర్గాలకి పూర్తి స్థాయిలో రిజర్వేషన్ ఫలాలు అందాలంటే క్రీమీ లేయర్ని పకడ్బందీగా అమలు చేయాల్సి ఉంటుంది. ఆర్థికంగా స్థిరప డిన సామాజిక వర్గాలు తర తరాలుగా రిజర్వేషన్ ప్రయోజనాలను పొందడం వల్ల, నిజంగా వెనుకబడిన సమూహాలకు అవకాశాలు తగ్గుతున్నా యనే విమర్శలు కూడా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం క్రీమీ లేయర్ ఆదాయ పరిమి తిని సమీక్షించడం ద్వారా రిజర్వేషన్ ఫలాల్ని అట్టడుగు వర్గాలకు అందించే ప్రయత్నం చేయవచ్చు. రాష్ట్రాలకు ఓబీసీ జాబితాలను నిర్వహించే అధికారం 2021లో 105వ రాజ్యాంగ సవరణ ద్వారా పునరుద్ధరించ బడింది, కానీ రాజ్యాంగం ప్రకారం జనగణన చేసే అధికారం కేంద్ర ప్రభుత్వం వద్దనే ఉంది.

ఓసీ మరియు బీసీల గుర్తింపు భారతీయ సమాజంలో సామాజిక న్యాయం, అవకాశాల కల్పనలో కీలకమైన అంశం. 1931 జనగణన ఆధారంగా అంచనా వేయబడిన జనాభా శాతాలు దాదాపు వందేళ్ళ క్రితం సేకరించబడినవి. ప్రతి జనగణనలో ఎస్సీ,ఎస్టీల జనాభా వివరాల్ని సేకరిస్తున్నప్పటికీ రాబోయే జనగణనతో పాటు చేసే కుల గణన ఈ అంతరాన్ని పూరించి, ఖచ్చితమైన గణాంకాల్ని (డేటా)తో, రిజర్వేషన్ విధానాలను మరింత సమర్థవంతం చేయగలదు. వివిధ రాష్ట్రాలలో కుల వర్గీకరణల సంక్లిష్టత, ఓటు బ్యాంకు రాజకీయాలు, క్రీమీ లేయర్ వంటి సవాళ్లు సామాజిక న్యాయ సాధనలో అడ్డంకులుగా ఉన్నాయి. వచ్చే జనగణన ఫలితాలు ఈ సవాళ్లను అధిగమించి, సమానత్వం, సామాజిక న్యాయ సాధనకు దోహదపడాలి.

ప్రపంచీకరణ నేపథ్యంలో మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారుతున్నాయి.సామాజిక అసమానతలు తగ్గి ఆర్థిక అసమానతలు ఎక్కువైపోయాయి. కులవృత్తులు కనమరుగువుతూ, ఫలానా కులం వాళ్ళే ఫలానా వృత్తిని కొనసాగించే ధోరణి లేదు. భారత రాజ్యాంగం ప్రకారం పౌరులందరికీ తమ కులాలకు అతీతంగా నచ్చిన వృత్తిని స్వీకరించే హక్కు ఉంది. ఐనా ఈనాటికి దేశ వ్యాప్తంగా ఓసి వర్గంలో కొన్ని కులాలు, బీసీ హోదాను, బీసీ వర్గంలో ఉన్న కులాలు ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గంలో చేర్చమని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మీద ఒత్తిడి చేస్తున్న సంఘటనలు నిత్యకృత్యం అయ్యాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 78 ఏండ్లు అయినా అట్టడుగు ప్రజలకు ఇంకా పూర్తిస్థాయిలో రిజర్వేషన్ ఫలాలు అందట్లేదు అంటే చట్టాలను పున సమీక్షించుకోవడం కన్నా ముందు క్షేత్ర స్థాయిలో వాటి అమలు తీరు పైన ప్రభుత్వాలు, పౌర సమాజం దృష్టి సారిస్తే సామాజిక న్యాయంతో పాటు సమసమాజం నిర్మితం అయ్యే అవకాశం ఉంటుంది. భారత దేశంలో విభిన్న కులాలు,మతాలు,ప్రాంతాలు,భాషాలున్నా భిన్నత్వంలో ఏకత్వ భావనతో ఎవరి హక్కుల కోసం వారు ఉద్యమించే సుహృద్భావ వాతావరణం ఉండాలి.

యం.అర్జున్
హైదరాబాద్

# కొడంగల్‌లో సీఎం ఇల్లు ముట్టడి..

- మండలాల వారీగా అంగన్వాడీ టీచర్ల అరెస్టు
- ఆయా పోలీస్ స్టేషన్ లకు తరలింపు
- పోలీసుల కళ్ళు కప్పి సీఎం ఇంటికి చేరిన అంగన్వాడి టీచర్లు
- పోలీసుల తీరుపై నేడు వివిధ మండలాలలో దిష్టిబొమ్మల దగ్ధమునకు పిలుపు



**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో ఉన్న ఇంటిని అంగన్వాడీ టీచర్లు ముట్టడించారు. సిఐటియు పిలుపు మేరక జిల్లావ్యాప్తంగా అంగన్వాడి టీచర్లు చలో కొడంగల్ కు పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి భారీగా అంగన్వాడీ టీచర్లు కొడంగల్ తరలి వెళ్లడానికి ప్రయత్నించారు. సమాచారం అందుకున్న జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమై కొడంగల్ వెళ్తన్న అనేకమంది అంగన్వాడీ టీచర్లను పోలీసులు వారి వారి మండలాల్లోనే అరెస్టు చేశారు. వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు అంగన్వాడి రాష్ట్ర యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడికి ప్రయత్నించారు. ముందుగా పోలీసులు కొడంగల్ పట్టణంలో అనేకమంది అంగన్వాడీ టీచర్లను ముందు జాగ్రత్త చర్యగా అరెస్టు చేసి కొడంగల్ పోలీస్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు అంగన్వాడి టీచర్లను అడ్డుకోవడంలో దొరుకు ప్రవర్తించారని వారు ఆరోపించారు. మహిళ అంగన్వాడి టీచర్లను అడ్డుకోవడానికి మహిళా పోలీసులను పంపకుండా మగ పోలీసులను పంపి మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించారని వారు ఆరోపించారు. పోలీసుల పెనుగులాటలో అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయ లక్ష్మి తో పాటు ఇద్దరు అంగడి వాడి టీచర్లు స్వల్పంగా గాయపడ్డారని వివరించారు. అంగన్వాడీల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసుల ప్రవర్తనకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలలో అంగన్వాడీల ఆధ్వర్యంలో మంగళవారం దిష్టిబొమ్మల దగ్ధం కార్యక్రమం చేపడుతున్నట్లు తెలియజేశారు చేయడంలో అయినా కొంతమంది అంగన్వాడి టీచర్లు పోలీసుల కళ్ళు కప్పి కొడంగల్ లో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడి చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడి టీచర్లు నినాదాలు చేశారు. అంగన్వాడి టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన విద్యా విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సీఎం ఇల్లు ముట్టడికి వెళ్లిన అంగన్వాడీ టీచర్లను అరెస్టు అనంతరం వ్యక్తిగత పోటీపై వదిలివేశారు. వివిధ పోలీస్ స్టేషన్లో అంగన్వాడీ టీచర్లపై పోలీసులు కేసులు నమోదయినట్లు తెలుస్తుంది.

## బోనస్ అంటే బోగస్ మాటలేనా...?

- బోనస్ డబ్బుల కోసం ఎదురుచూస్తున్న రైతులు
- బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి డిమాండ్



**కొందుర్గు, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన యాసంగి వరి పంట బోనస్ క్వింటాలుకు 500 రూపాయలు దసరా పండగలోపు రైతుల ఖాతాలో జమ చేయాలని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి డిమాండ్ చేశారు. ధాన్యాన్ని సేకరించి నాలుగైదు నెలలు గడుస్తున్న ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన బోనస్ ను విస్మరించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ప్రాణ సంకటంగా మారిందని, ప్రభుత్వం ఇస్తామన్న ఏ హామీని సకాలంలో అందజేయక రైతులను అప్పుల కూపంలోకి నెట్టుతుందని దుయ్యబట్టారు. రైతు కన్నీరు పెట్టిన ఏ రాజ్యం బాగుపడదని రైతు ఉసురు ఊరికే పోదని, రైతు బాగుంటేనే మీ పొట్ట బాగుంటుందనేది గ్రహించాలని అన్నారు. బోనస్ డబ్బులు దసరాలోపు విడుదల చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద ప్రజలకు వరం

- ఎంపి ఈటెల రాజేందర్



**కాప్రా, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఆరోగ్య భద్రత కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటుందని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు.నాగారం మున్సిపాలిటీకి చెందిన ఎమ్. జాన్ కెన్నెడీ రూ.60 వేలు, కొట్టే అనిల్ కుమార్ రూ.46.5 వేలు ఆసుపత్రి వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయం లబ్ధిదారులకు చెక్కులను సోమవారం మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా మాజి చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉండి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుకు సహాయ సహకారాలు అందించిన మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్స్ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్



**తాండూరు, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** అంగన్వాడీ టీచర్స్ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్ పేర్కొన్నారు. సిఐటియు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర మంత్రుల ఇండ్ల ముందు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అందులో భాగంగా సోమవారం కొడంగల్ లో తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడి అంగన్వాడి టీచర్లు హెల్పర్లు జిల్లా వ్యాప్తంగా అలాగే కోడంగల్ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల ఆధ్వర్యంలో అలాగే వికారాబాద్ జిల్లాలో ఉన్నటువంటి ఐదు ప్రాజెక్టులు అంగన్వాడి టీచర్లు ఫ్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ను అంగన్వాడీలకు ఇవ్వాలని నూతనంగా పెట్టేటటువంటి ఫ్రీ ప్రేమ ఎడ్యుకేషన్లో కొత్తగా టీచర్ ని మరియు హెల్పర్ ని పనిచేసే టీచర్కు 8 వేల రూపాయలు హెల్పర్ కు 6000 రూపాయల చొప్పున ఇవ్వడము తీవ్రంగా సిఐటియుగా వ్యతిరేకిస్తున్నాం. ఫ్రీ ప్రైమరీ అంగన్వాడీలకే కేటాయించాలని ఇంకా ఉత్సవంతో పని చేస్తారని డిమాండ్ చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో అంగన్వాడీల ధర్నా బు స్స చంద్రయ్య ఆధ్వర్యంలో జరిగింది ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడించడం జరిగింది ఈ కార్యక్రమానికి అంగన్వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి ముఖ్యఅతిథిగా వచ్చారు. శాంతియుతంగా చేస్తున్నటువంటి అంగన్వాడిలో పోరాటానికి పోలీసులు అత్యుస్సాంప్రదర్శించారు .ఎక్కడికి అక్కడ అరెస్టులు కూడా చేయడం జరిగింది. ముఖ్యమంత్రి ఇంటిదగ్గర అంగన్వాడి టీచర్లకు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు నరసమ్మతో టీచర్లు హెల్పర్లు అందరితో పోలీసులకు వారికి బాగా ఘర్షణ జరగడం జరిగింది. పోలీసులు శాంతియుతంగా నిరసన చెబుతున్నటువంటి వారిని అనేక పోలీస్ స్టేషన్లో అరెస్టు చేయడం జరిగింది. తాండూర్, బషీరాబాద్ పెద్దేముల్ యాలాలు బొమ్మరాస్ పెట్ దుద్యాల దౌల్తాబాద్ తీసుకెళ్లడం జరిగింది. కేంద్ర ప్రభుత్వము ఐసిడిఎస్ తో పాటు విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసము నూతన జాతీయ విద్యా విధా నంచట్టాన్ని తెచ్చింది. ఇంతటి ప్రమాదకరమైన విధానాలకు వ్యతిరేకంగా నిలబడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనికి భిన్నంగా ఐసిడిఎస్ ను పూర్తిగా నిర్వీర్యం చేయాలనే కోణంలో ఎన్ ఈ పిని అమలు చేయాలని నిర్ణయం చేయడం అత్యంత దుర్మార్గం. ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ ఇంగ్లీష్ మీడియం విద్యా విధానంతో ఐదు సంవత్సరాలలో పు పిల్లలకు పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం అన్యాయం. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి. ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలోని నిర్వహించాలి. విద్యాబోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఇవ్వాలి. అదనపు వేతనం తదితర సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి ఇల్లును ముట్టడించడం జరిగింది.

## నిరంతర ప్రయత్నాల ద్వారా రూపొందించబడిన జీవన వ్యవస్థలే విద్యాలయాలు

- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**నల్గొండ బ్యూరో, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** విద్యా సంస్థలంటే కేవలం ఇటుకల నిర్మాణాలు కాదని, దార్శనికత, విలువలు శ్రేష్ఠత కోసం నిరంతర ప్రయత్నాల ద్వారా రూపొందించబడిన జీవన వ్యవస్థలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. సోమవారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలంలో ఉన్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ నాలుగవ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై, సభాధ్యక్షత వహించారు. అయితే ముందుగా ఆర్ట్స్ కాలేజ్ వద్ద రాష్ట్ర గవర్నర్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, నారాయణ అమిత్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. తదుపరి రాష్ట్ర గవర్నర్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన నాలుగవ స్నాతకోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇండోర్ స్టేడియం వద్ద మొక్కలు నాటారు. అనంతరం 22 మందికి పీహెచ్‌డి అవార్డులను, 57 మందికి గోల్డ్ మెడల్స్‌ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ..విద్యారంగం, పరిశోధన, ఆవిష్కరణలు, సేవా కార్యకలాపాలలో అద్భుతమైన పురోగతి సాధిస్తున్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం గ్రామీణ వాతావరణంలో ఉంటూ తెలంగాణ అంతటా గ్రామాల నుండి ఎక్కువ మంది విద్యార్థులను ఆకర్షిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ అల్వాల రవి మాట్లాడారు. గవర్నర్ ఏడిసి భవాని ప్రసాద్, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి దేవసేన, యూనివర్సిటీ అధ్యాపక బృందం, నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



**కాప్రా, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో వికలాంగుల ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ పేర్కొన్నారు. సోమవారం కాప్రా మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్ వినయ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు పెన్షన్స్ రూ. 4000 నుండి రూ. 6900 వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు చేనేత కార్మికులు పెన్షన్స్ రూ. 2000 నుండి రూ. 4000 పంచి ఇస్తామని పెండింగ్లో ఉన్న పెన్షన్స్ తక్షణమే మంజూరు చేస్తామని అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీని అమలు చేయాదంలో ప్రభుత్వం విఫలమైంది. అదే విధంగా వికలాంగులకూ 5 శాతం జి ఓ ప్రకారం ఇండ్లు నిర్మించి ఇస్తామని ఎక్కడ కూడా ఇండ్ల ప్రస్తావన తెకపోవడం చాలా బాధాకరం. ఇలాంటి సమయంలో గౌ శ్రీ మంద క్రిష్ణ మాదిగ గారు ముందుకు వచ్చి గత మూడు నెలల రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదు. ఈ రోజు మంద. కృష్ణ మాదిగ గారి పులుపు మేరకు రాష్ట్రంలో అన్ని మండల కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. కాప్రా మండల్ తహసీల్దార్ కార్యాలయం వికలాంగులు వృద్దులు వితంతువులు ఒంటయి మహిళా ధర్నా నిర్వహించి సత్యనారాయణ కి వినతి పత్రం అందజేస్తారు. ఎం ఆర్ పి ఎస్ కళా మండలి పాటలు పడి కార్యక్రమం ప్రారంభించ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జాతీయ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ తిప్పరపు. లక్ష్మణ్ మాదిగ ఎం ఎస్ పి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కేశపాగ. రాంచందర్ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉంచార్జి నర్సింహా గంగపుత్ర శ్రీనివాస్ ధనరాజ్ రాంచందర్ మాదిగ శోభ రజిత పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకే అధిక ప్రాధాన్యత



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** మౌలిక వసతుల కల్పనకే అధిక ప్రాధాన్యత నిస్తున్నానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14, 21, 1, 7, 8, 18, 10,కాలనీలు పెబలిసిటీ, చంద్రికా నగర్, సుబ్రహ్మణ్యం కాలనీ, శివ సాయి నగర్, తిరుమల హిల్స్, కేకే కాలనీ, నర్సిరెడ్డి కాలనీ, వైష్ణవి ఒయాసిస్, సిరిమల్లె కాలనీ, శ్రీనివాసం, అరుణోదయ కాలనీ, సాయిబాబా నగర్ కాలనీలోని వివిధ వార్డులో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ నిధులతో బీటీ రోడ్లు, సీసీ రోడ్ల వెడల్పు పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు మొదలైన ముఖ్యమైన పనులను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ పనుల ద్వారా ఆయా కాలనీలలోని ప్రజల రవాణా, పారిశుధ్య సమస్యలు తీరి, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ఈ పనుల ద్వారా ఆయా కాలనీలలోని ప్రజల రవాణా, పారిశుధ్య సమస్యలు తీరి, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ చరత్ చంద్ర, అధ్యక్షుడు పి. కృష్ణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రామదాస్ ముదిరాజ్, మాజీ మేయర్ బుర మహేందర్ గౌడ్ మాజీ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గోకరి శ్రీలత సురేష్ గౌడ్,పద్మావతి పాపయ్య యాదవ్, శ్రీనాథ్ రెడ్డి, సాగర్ గౌడ్, గోపాల్, నాయకులు సంగారెడ్డి, సయ్యద్ కాజా, మలాకి రత్నం తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు కల్పించాలి




**హయత్‌నగర్, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** ఎల్బీనగర్ జోన్, కొత్తపేట జోనల్ కమిషనర్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి డివిజన్ లో బతుకమ్మ పండుగ ఏర్పాట్ల కోసం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఏటా తెలంగాణ సాంస్కృతిక గొప్పతనానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణం లో ఆడపడుచులు కోసం పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని స్థానికంగా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జోనల్ కమిషనర్ కార్యాలయం లో విజ్ఞప్తి చేసినట్లు వారు తెలిపారు. ఆగమయ్య నగర్ కాలనీలో పార్క్ అభివృద్ధి అత్యవసరమని పార్క్‌లో పచ్చదనం, బోర్ వెల్ డ్రిల్లింగ్, హై మాస్ట్ లైట్ ఏర్పాటు చేయాలని వారు స్పష్టం చేశారు.

# లగచర్ల తరహా భూ పోరాటం...

- రాజకీయ నాయకుల కోసమే అలైన్మెంట్ మార్పు
- రైతులకు నష్టపరిహారం ముందే ప్రకటించాలి
- రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్, బిజెపి జిల్లా నాయకులు వడ్ల నందు

**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** ప్రతిపక్ష నాయకులంతా కలిసి ఐక్యంగా లగ చర్ల తరహాలో భూ నిర్వహితుల కోసం పోరాటం సాగిస్తామని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్ బిజెపి జిల్లా నాయకులు వడ్ల నందు హెచ్చరించారు.. రీజనల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న నవాబ్ పేట్ మండల రైతులు సోమవారం వికారాబాద్ ఆర్డిఓ కార్యాలయం. తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ ఇంటి ముందు నిరసన తెలియజేశారు. రైతులకు సంఘీభావంగా ప్రతిపక్ష నాయకులు నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా అభివృద్ధికి తాము అడ్డు కాదని రీజినల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోయిన నిర్వహితుల కోసం పోరాటం చేస్తామని అన్నారు. నగరం చుట్టూ వికారాబాద్ కు సమీపము నుంచి రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందని కానీ రైతులకు నష్టం కలిగించే విధంగా ప్రతిపాదించే రోడ్డును అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ రోడ్డు నిర్మాణం కోసం మూడు సార్లు సర్వే చేశారని గతంలో ప్రతిపాదించిన సర్వే ప్రకారం రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం చేపట్టవలసిన అవసరం ఉందని అన్నారు. కొందరు రాజకీయ నాయకుల భూములు కోల్పోకుండా పేద రైతుల భూముల్లో నుంచి రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని దానిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. రీసనల్ రింగ్ రోడ్ లో ఎస్సీ ఎస్టీ బలహీన వర్గాలకు చెందిన భూములు కోల్పోతున్నారని వారికి గతంలో ప్రభుత్వ ఈ భూమి పంపిణీ చేసిందని అన్నారు. ముందుగా ప్రతిపాదించిన అలైన్మెంట్ ప్రకారం రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. పేద రైతుల భూములను ప్రభుత్వ భూములనే సాకుతో బలవంతంగా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేసే ప్రయత్నం చేస్తే లకచర్ల తరహాలో భూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. లగచర్ల నారాయణపేట రైతుల పోరాటం వలన అక్కడ ప్రభుత్వం ఎకరానికి 20 లక్షల చొప్పున చెల్లించిందని వికారాబాద్ జిల్లాలో పూడూర్ నవాబ్ పెట్ మండలాల రైతులు భూములు కోల్పోతే ఎంత పరిహారం ఇస్తారో ప్రభుత్వం ముందుగానే ప్రకటించాలని వారు కోరారు. అప్ప



జంక్షన్ నుంచి మన్నెగూడ మీదుగా వెళ్లే బీజాపూర్ హైవేకు ప్రభుత్వం ప్రభుత్వ భూమికి ఎకరానికి రెండు లక్షల రూపాయల చొప్పున పరిహారం చెల్లిస్తే తాము కోర్టుల దవా వేసి రైతుల పక్షాన పోరాటం చేస్తే ఎకరానికి ఆరు లక్షల చొప్పున చెల్లించారని అన్నారు. ఎకరానికి కోట్లు పలికే విలువైన భూములకు తక్కువ రేటు కట్టి భూములను లాక్కుంటామని ప్రయత్నిస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తామని అన్నారు. జాతీయ రహదారి పరిధిలోకి రైతుల భూములను తీసుకువచ్చి తక్కువ పరిహారం చెల్లించి భూములను తీసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదని అన్నారు. అనంతరం రీజినల్ రింగ్ రోడ్డును వ్యతిరేకిస్తూ రైతులు వికారాబాద్ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు.

# నాణ్యతతో, సకాలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సోమవారం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లో స్వగ్రామం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామాన్ని సందర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను, పల్లె దవాఖానను, అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలన

అక్కడ జరుగుతున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను సమీక్షించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు పొందు నిర్మిస్తున్న ఇంటి వద్ద పనుల పురోగతిని పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి గురించి కలెక్టర్ అధికారులు ను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ గ్రామంలోని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుంటూ, మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయి,ఇప్పటివరకు ఎన్ని ఇండ్ల నిర్మాణ పనులు మొదలయ్యాయి. వాటి పురోగతి ఏ దశలో ఉంది అనే వివరాలను సేకరించారు. ఇప్పటి వరకు జరిగిన పనుల మేరకు లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం నిధులు జమ చేసిందని, లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచిస్తూ,



ఆలస్యం చేయకుండా సమయానికి ఇండ్లను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

## పల్లె దవాఖానా పరిశీలన

సోమవారం తూడుకుర్తి గ్రామంలోని పల్లె దవాఖానాను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్, ఆసుపత్రి సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, ప్రతీ ఒక్కరూ సమయానికి హాజరై, బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. పల్లె దవాఖానలో అందుబాటులో ఉన్న ఔషధాల నిల్వలను, వాటి కాలపరిమితిని పరిశీలించారు. రోగులకు సరైన సమయంలో అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.గడువు ముగిసిన మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు ఇవ్వకూడదని, వాటిని వెంటనే తొలగించి సురక్షితంగా పారవేయాలని సూచించారు. షుగర్ వ్యాధి నియంత్రణలో ఉండాలంటే వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాలి.

## అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

తూడుకుర్తి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. చిన్నారుల ఆరోగ్యం, విద్య, పోషకాహార సదుపాయాలపై ప్రత్యక్షంగా అవగాహన కలిగి, కేంద్రంలో జరుగుతున్న కార్యక్రమాలను సమగ్రంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పరిశీలించారు.అంగన్‌వాడీ కేంద్రంలోని ప్రతి విభాగాన్ని కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించారు. చిన్నారులు కూర్చునే కుర్చీలు, వినోదం కోసం అవసరమైన ఆట వస్తువులు అందుబాటులో ఉన్నాయా లేదా అనే అంశంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# దెబ్బతిన్న ప్రాంతాల్లో తాత్కాలిక మరమ్మతులను పునరుద్ధరించాలి

● అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం



**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** వర్షాలకు దెబ్బతిన్న మక్త భూపతిపూర్ బ్రిడ్జ్ సైడ్ డ్యామేజ్, మున్సిపాలిటీ పరిధిలో సిసి రోడ్లు పనులను తాత్కాలిక మరమ్మత్తుల ద్వారా పునరుద్ధరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మక్త భూపతిపూర్ గ్రామంలో ఇరిగేషన్ చెరువు మరమ్మతు గురి అయిన చెరువును పరిశీలించారు. అనంతరం మెదక్ మున్సిపాలిటీ రైల్వే స్టేషన్ బ్యాక్ సైడ్ నాలుగో వార్డ్ లో వర్షాలు కారణంగా దెబ్బతిన్న సీసీ రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలకు మక్త భూపతిపూర్ గ్రామంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన బ్రిడ్జి సైడ్ డామేజ్ మరమ్మత్తు పనులను , మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ వర్షాల కారణంగా డంప్ యార్డ్ వద్ద దెబ్బతిన్న సిసి రోడ్లను తాత్కాలిక మరమ్మతుల ద్వారా పునరుద్ధరించాలని ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు, మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, డి .ఈ మహేష్, ఏఈ నితిన్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో మేలు..

● ఎంపీ రఘునందన్ రావు



**సదాశివపేట, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** జీఎస్టీ తగ్గింపుతో కోట్లాది భారతీయులకు మేలు జరుగుతుందనీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పట్టణంలోని బసవ సేవ సదన్‌లో వాణిజ్య,వ్యాపారులకు జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపి రఘునందన రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ స్లాబుల తగ్గింపు పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేస్తుందని, దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు 3వేల నుంచి 4 వేల వరకు లాభం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కొవ్వూరి సంగమేశ్వర్, రాష్ట్ర నాయకులు కొండాపూర్ జగన్, నెమలికొండ వేణుమాధవ్, తోట చంద్రశేఖర్, శ్రీశైలం యాదవ్, చంద్రశేఖర్, జిల్లా నాయకులు పోల వెంకటేశం,మండల పార్టీ అధ్యక్షుడు కర్ణం ఆదిత్య, పట్టణ వ్యాపార సంఘల సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆసరా పింఛన్ పెంపు చేయాలని డిమాండ్

**తూప్రాన్, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** మెదక్ జిల్లా తూప్రాన్ మండల కేంద్రంలో ఆసరా పింఛన్ పెంపు కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆధ్వర్యంలో భారీ ఆందోళన జరిగింది. జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ నేతృత్వంలో వందలాది మంది పింఛన్ దారులు హైవే నుండి భారీ ర్యాలీగా బయలుదేరి తూప్రాన్ తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. "పింఛన్ పెంచాలి %-% పేదల బతుకులు గట్టెక్కాలి" అంటూ నినాదాలతో కార్యాలయ ప్రాంగణం మార్మోగిపోయింది. ప్రస్తుత పరిస్థితుల్లో వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, ఇంతకుముందు ఇచ్చిన పింఛన్ సరిపోవడం లేదని పింఛన్ దారులు బాధ వ్యక్తం చేశారు. మాకు ఒక్కటే ఆదాయం అదే పింఛన్. అది పెంచకపోతే బతుకు భారమవుతుంది అని వారు తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెట్లపల్లి యాదగిరి మాదిగ మాట్లాడుతూ పేదల జీవనోపాధికి పింఛన్ పెంపు తప్పనిసరి. ప్రభుత్వం వెంటనే స్పందించి పింఛన్ మొత్తాన్ని పెంచకపోతే మరింత పెద్ద ఉద్యమాలు చేపడతాం అని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సర్గల పరశురాములు మాదిగ, కాలకంటి సత్యం మాదిగ, అర్గల శంకర్ మాదిగ, కృష్ణ మాదిగ తదితరులు మాట్లాడుతూ పింఛన్ లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. ముసలి వారు, దివ్యాంగులు, విధవలు అందరూ ఈ పింఛన్‌కే



ఆధారపడుతున్నారు. కనీసం మానవత్వం దృష్ట్యా ప్రభుత్వం వెంటనే పెంచాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుడగ జంగం సుజాత, నాగరాణి, హుస్సేన్, లక్ష్మి, శివరాజు, పోచయ్య, అనిత, భూమయ్య తదితర పింఛన్ దారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారంతా కలిసి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్ కార్యాచరణ కోసం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ మాట్లాడుతూ పింఛన్ పెంపుపై ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెద్ద ఉద్యమాలు చేస్తాం. అవసరమైతే చలో కలెక్టరేట్, హైదరాబాద్‌లో చలో అసెంబ్లీ కార్యక్రమాలకు పిలుపునిస్తాం" అని హెచ్చరించారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 44 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్లు సంచిత్ గాంగ్ వార్, ఎస్ శ్రీను,ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో టీచర్ల కృషి ఎంతో ఉంటుందని తహిసిల్దార్ మాలతీ అన్నారు.సోమవారంమండల కేంద్రంలోని ఐకెపి మందిరంలో విద్యాధికారి ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవాన్ని, ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. మండలంలోని 14 మంది ఉత్తమఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు బాధ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యం

● జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా పోలీసు కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో బాధితుల సమస్యల దిశగా, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువాయే దిశగా పనిచేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి 11 ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి,వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన



ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి 3, గొడవలకు సంబంధించి 2, ప్లాటుకు సంబంధించి 1,ఇంటి నిర్మాణం అడ్డగింత సంబంధించి 1,భర్త ఆస్తిలో వాటా సంబంధించి 1,భర్త వేదింపులు సంబంధించి 1,ఇతర అంశాలకు సంబంధించి 2 ఫిర్యాదులు రావడం జరిగిందనీ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

# ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలి

● ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలని ఎస్పి యోగేష్ గౌతం అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో 15 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు పోలీసులు ఎల్లప్పుడూ కట్టబడి ఉంటారని ప్రతి ఒక్కరూ చట్టపరమైన మార్గాల్లోనే తమ సమస్యలు తెలియజేయాలని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్రస్తుతం టెక్నాలజీ తో పాటు సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని ప్రజలు వాటిపై జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని, ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# ఈపీఎఫ్ నిధుల జమకు చర్యలు చేపడతాం..

● ఈపీఎఫ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ బానోత్ కేతన్

**జడ్చర్ల, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** జడ్చర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో 2012 నుంచి 14 వరకు పని చేసిన కార్మికులకు, చనిపోయిన కార్మికులకు మున్సిపల్ కార్యాలయం నుండి ఈపీఎఫ్ కార్యాలయానికి జమ చేసిన 40 లక్షల రూపాయలను కార్మికుల వ్యక్తి గత ఖాతాల్లో జమ చేసేందుకు చర్యలు చేపడతామని ఈపీఎఫ్ ఎన్ఫోర్స్ మెంట్ ఆఫీసర్ బానోత్ కేతన్ తెలిపారు. మే నెలలో మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం నుండి తమకు రావలసిన ఈపీఎఫ్ నిధులపై విచారణ జరిపి అందించాలని హైదరాబాద్ ఈపీఎఫ్ కార్యాలయంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం జడ్చర్ల మున్సిపాలిటీ కార్యాలయానికి ఈపీఎఫ్ ఎన్ఫోర్స్ మెంట్ ఆఫీసర్ బానోత్ కేతన్ చేరుకొని మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కార్మిక యూనియన్ నాయకులతో చర్చలు జరిపి ఈపీఎఫ్ నిధుల



సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపినట్టు కార్మిక నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఈపీఎఫ్ అధికారి ప్రభుత్వ ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి వీక్షిత్ భారత్ యోజన స్కీం యొక్క వివరాలను కార్మికులకు వివరించి అర్హత కలిగిన కార్మికులకు రూ.15 వేల లబ్ధి పొందెందుకు అవగాహన కల్పించారు. 2012 నుంచి 14 వరకు పనిచేసిన కార్మికుల వివరాలు, చనిపోయిన కార్మికుల వివరాలు త్వరగా ఈపీఎఫ్ కేంద్రానికి అందిస్తే కార్మికుల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేసేందుకు చర్యలు చేపడతామని అందుకు మున్సిపల్ సిబ్బంది వెంటనే చర్యలు చేపట్టి వివరాలను అందించాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అకౌంటెంట్ మనోజ్, జూనియర్ అసిస్టెంట్ అనూష, శానిటరీ ఇన్స్పెక్టర్ నాగేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు, కార్యదర్శి ఆకుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై విచారణ చేపట్టాలి



**మల్దకల్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని నేతివానిపల్లి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జరిగిన అవకతవకలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో నేతివానిపల్లి గ్రామ యువ నాయకులు తిమ్మప్ప,సుధాకర్ అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు ఫిర్యాదు చేశారు.గ్రామానికి 21 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని ఇట్టి వ్యవహారం పూర్తిగా రాజకీయ నాయకులు అండదండలతో అనర్హులుగా ఉన్నవారిని ఇండ్లు ఉన్నా లేని వారిగా సృష్టించి అర్హుల జాబితాలో చేర్చి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై మంజూరైన ప్రభుత్వ నిధుల సొమ్మును 50వేల నుండి లక్ష రూపాయల వరకు ఇతరులకు విక్రయించి చీకటి వ్యాపారం చేస్తున్నారని వారు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పేరుపై జమ అయిన నగదును విక్రయించిన వారిపై చర్యలు తీసుకొని అట్టి సొమ్మును రికవరీ చేసి నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.

# మహిళలు, పిల్లలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలి

● జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** మహిళలు, పిల్లలకు మెరుగైన ఆరోగ్య సేవల కోసం స్వస్థ్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో స్వస్థ్ నారీ, సశక్తి పరివార్‌అభియాన్ కార్యక్రమం నిర్వహణపై సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారా మహిళలు, పిల్లల సాధికారతే స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల పరిధిలో ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా అన్ని పీహెచ్‌సీల పరిధిలో స్పెషలిస్ట్ డాక్టర్ల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి ముఖ్యమైన సేవలను అందించనున్నట్లు తెలిపారు.అయితే




ఇందుకోసం ముందుగా మెడికల్ ఆఫీసర్లు తమ పరిధిలో ఉన్న మహిళలకు బీపీ, షుగర్, టీబీ స్క్రీనింగ్ వంటి ప్రాథమిక పరీక్షలు చేసి వారి డేటాను తమ వద్ద ఉంచుకోవాలన్నారు. ప్రజలు ఏ ఆరోగ్య సమస్యతో అయితే ప్రధానంగా ఇబ్బందిపడుతున్నారో గుర్తించలన్నారు. అందుకు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్ తమ పీహెచ్‌సీ క్యాంపుకి వచ్చినప్పుడు వారికి ట్రీట్మెంట్ ఇప్పించాలని సూచించారు. ఇందుకోసం శిబిరానికి వచ్చే వారికి హెల్త్ కార్డు రూపంలో ఒక కార్డు ఇవ్వాలని సూచించారు. ఏ స్పెషలిస్ట్ డాక్టర్, ఏ రోజున ఏ పీహెచ్‌సీ క్యాంపు సందర్శించనున్నారనే వివరాలను సమర్పించాలని వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. ఇక అన్ని పీహెచ్‌సీల పరిధిలో అభా కార్డు లను వేగంగా జనరేట్ చేయాలని ఆదేశించారు.ఈ స్వస్థ్ నారీ.. సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో సామ్ చిన్నారులు తప్పనిసరిగా కవర్ కావాలని చెప్పారు. సామ్ పిల్లల వివరాలను సమర్పించాలని డి డబ్ల్యు ఓ ను కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు సాయినాథ్ రెడ్డి, రామచంద్రరావు, మెడికల్ ఆఫీసర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిని మించిన సత్యవతి!

- చిన్నమ్మ ఇంట్లో 10 బస్తాల యూరియా నిలువ
- రోడ్డు ప్రమాదంలో ఇద్దరు రైతులు మృతి చెందడం చాలా బాధాకరం : ఎమ్మెల్యే మురళి నాయక్



**గూడూరు, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** సినీ రంగంలో సావిత్రినీ మించిన మహానటి ఎవరు లేరని మన అందరికీ తెలిసిన విషయమే కానీ, ఆమెను మించిన మహానటి మన మహబూబాబాద్ జిల్లాలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఉందానీ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఎద్దేవా చేశారు. సోమవారం గూడూరు మండలం దుబ్బగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పది బస్తాల యూరియా నిలువ ఉంచుకొని మరి రైతులను కోపోద్రిక్తులను చేయడానికి యూరియా కోసం లైన్లో నిలబడి తప్పుడు సంకేతాలను ప్రజలకు ఇవ్వడమే కాకుండా,యూరియా పంపిణీ కోసం తెలంగాణ రైతులు ఇబ్బంది పడుతున్న కేంద్రం ప్రభుత్వంపై ఇప్పటికీ మాట్లాడకపోవడం చూస్తే సత్యవతి రాథోడ్ రైతు పక్షమా,లేక బిజెపి పక్షమా అని అర్థం చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంపై సవతి ప్రేమ చూపిస్తున్న బిజెపి ప్రభుత్వంపై మన ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ విరోచిత పోరాటం చేస్తుంటే,రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాల్సింది పోయి బిజెపి పార్టీ పక్షాన నిలబడడం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా తెలంగాణ రైతాంగం మేలుకొని రాజకీయ ఉచ్చులో పడకుండా రైతులను మోసం చేస్తున్న బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు సరైన గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా తెలియజేశారు. తెలంగాణలో ప్రతి రైతుకు యూరియా అందించే బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని,కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మోడీ మెడలు వంచైనా సరే యూరియాను అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్ రెడ్డి, మండల అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల నరేష్ రెడ్డి, బోయినపల్లి సతీష్ రావు,వాంకు డోత్ కొమ్మాలు, బీరం శ్రీపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ బాలాజీ నాయక్, బొల్లికొండ మధు,అర్రేం వీరాస్వామి,చంటి స్వామి, బూడిగే సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచారాలు దెబ్బతినకుండా గుడి ప్రాంగణం ఏర్పాటు

- యుద్ధ ప్రాతిపదికన గుడి నిర్మాణం అమ్మవార్ల చరిత్ర తెలిసేలా చర్యలు తీసుకుంటాం
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 15(జనంసాక్షి) :** వన దేవతలైన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల ఆచారాలు దెబ్బ తినకుండా మేడారం లోని అమ్మవార్ల గద్దెలను సుందరంగా తీర్చిదిద్దుతామని, యుద్ధ ప్రాతిపదిక పై గుడి నిర్మాణ ఏర్పాట్లు చేసి భక్తులకు అందుబాటులో తేస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గిరిజనుల ఆచారాలు సాంప్రదాయాలు పూజార్ల అభిప్రాయం మేరకే నూతన గుడి నిర్మాణ ఏర్పాట్లు జరుగుతాయని ఆమె స్పష్టం చేశారు. సోమవారం ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంగణం లో గిరిజన పూజారులు, ఆర్కిటిక్, దేవాదాయ అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్ , పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు లతో కలిసి మంత్రి సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుందిన సమ్మక్క సారలమ్మ జాతరలో సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని, గుడి ప్రాంగణాన్ని మార్పులు చేర్పులు చేయడంలో గత కొద్ది రోజులుగా పూజారులతో సమావేశం అవుతున్నామని అన్నారు. సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు గోత్రాల ప్రకారం గుడి నిర్మాణ ఏర్పాట్లు జరుగుతాయని, దీనిపై గతంలోనే ముఖ్యమంత్రి సమక్షంలో సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆ సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంత డబ్బు ఖర్చయినా వెయ్యి సంవత్సరాలు పాటు నిలిచిపోయేలా నిర్మాణం ఏర్పాట్లు జరగాలని ఆదేశించారని, గుడి గొప్పతనం తో పాటు భక్తుల విశ్వాసం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారని తెలిపారు. చిన్న గద్దెల మార్పిడి వలన అపచారం జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని ఆయా పూజారుల అభిప్రాయం మేరకే పనులతో కొనసాగుతాయని, గద్దెల ప్రాంతాన్ని 20 ఫీట్ల వెడల్పుతో 80 ఫీట్ల పొడుగుతో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. సమ్మక్క సారలమ్మ పై అపారమైన నమ్మకం ఉన్న రేవంత్ రెడ్డి మా ప్రభుత్వం అధికారం రావడానికి పాదయాత్ర అమ్మవారి సన్నిధి నుండే ప్రారంభించారని, తల్లుల దీవెనల కోసం జాతరకు ముందు జాతర సమయంలో అమ్మవార్ల ఆశీస్సుల కోసం మేడారం రానున్నారని అన్నారు. రానున్న మేడారం మహా జాతర సందర్భంగా భక్తులు అవలీలంగా తల్లులు దర్శించుకోవడానికి ఏర్పాట్లు చేయబోతున్నామని, భక్తుల విశ్వాసం దెబ్బతినకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వనదేవతల చరిత్ర 7 వందల రూపాలను పూజారులు గుర్తించి ప్రతిపాదించారని, పరిశీలించి గుడి చుట్టూ ఏర్పాటు చేయ బోతున్నామని, నూతన గుడి నిర్మాణం భక్తులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. యజ్ఞం కంటే ఎక్కువగా నిర్మాణ పనులు చేపట్టడమే కాకుండా భక్తుల విశ్వాసం పెరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు మాట్లాడుతూ, గుడి నిర్మాణం చేస్తామని పాలకులు హామీ ఇవ్వడంతోనే తాము అనుమతి ఇస్తున్నామని, నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిర్మాణ పనులు పూర్తి చేయడానికి సహకరిస్తామని అన్నారు. నూతన గుడి నిర్మాణం ఏర్పాట్లపై పలు సంఘాల నాయకుల ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీవో వెంకటేష్, ఈఓ వీరస్వామి, గిరిజన పూజారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** ఎన్నో దశాబ్దాలుగా రవాణా సౌకర్యం కోసం ఎదురుచూస్తున్న రాయపర్తి మండలంలోని సూర్య తండా,ఎకే తండా గ్రామ ప్రజల కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝూన్సీరెడ్డిలు వరంగల్ నుండి అన్నారం వరకు ఆర్టీసీ బస్సును సూర్యాతండాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న రవాణా సౌకర్యం వాస్తవం కావడం పట్ల ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు, గృహిణులు ఇలా ప్రతి ఒక్కరికీ ఈ కొత్త బస్సు సర్వీస్ ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. తండా గ్రామాల అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తానని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. నా నియోజకవర్గ ప్రజల అభ్యర్థనలే నాకు ప్రాధాన్యమని,మీ అవసరాలను తీర్చడం నా ధ్యేయం అన్నారు. బస్సును అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

**జనహర్షం మధ్య బస్సు ప్రారంభం**

నూతన బస్సు సర్వీస్ ప్రారంభం సందర్భంగా గ్రామ ప్రజలు ఆనందంతో మురిసిపోయారు. చాలా కాలంగా తమకు ఎదురైన రవాణా సమస్యలకు పరిష్కారం దొరకడంతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్,ఎవో వీరభద్రం, ఎంపీవో కూచన ప్రకాష్,డిపో మేనేజర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,టీపీసీసీ మాజీ సెక్రటరీ బిల్లా సుధీర్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు బోమ్మర కళ్యాణ్,నాయకులు కృష్ణమాచార్యులు, ముద్రబోయిన వెంకన్న, ఆకుల సురేందర్ రావు,గారే బిక్షపతి, మహేందర్ రెడ్డి, నయిమ్, ఉస్మాన్, మహిళా నాయకులు మునితా, వనజారాణి,గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమర్పించిన వినతులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. నేటి ప్రజావాణి కార్యక్రమానికి 166 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 72, జిడబ్ల్యు ఎంసీ 20, గృహ నిర్మాణ శాఖ 11, విద్యా శాఖ 9, డిఆర్డీఓ 7, ఇతర శాఖలకు సంబంధించిన 47 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు మానవీయ కోణంలో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదుదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చెప్పారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన దరఖాస్తుదారుల సమస్యలు నేరుగా అడిగి తెలుసుకుని, వచ్చిన 70 దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దని సంబంధిత శాఖాధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని సకాలంలో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రతి దరఖాస్తు పరిష్కార స్వభావాన్ని పిర్యాదుదారునికి తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) సంపత్ రావు



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 15(జనంసాక్షి) :** సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 71 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో వరల్డ్ ఇంజనీరింగ్ డే వేడుకలు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 15 (జనం సాక్షి):** వరల్డ్ ఇంజనీరింగ్ డే సంధర్భంగా భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యలయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి భారతదేశ ఇంజనీరింగ్ రంగానికి విప్లవాత్మక సేవలు అంధించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. జిఎం మాట్లాడుతూ. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీరు వృత్తి దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. వాస్తవంలోనే ఇంజనీర్లు సాంకేతిక విజ్ఞానం నూతన ఆవిష్కరణల ద్వారా సమాజానికి సుస్థిరత, జలసంరక్షణ, ఇంధన పరిరక్షణ వంటి ముఖ్యమైన సేవలు అందిస్తుంటారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముగ్గురు ఇంజనీర్ అధికారులకు ఈ .శ్రీనివాస్ ఓసీ-3 త్రీ మేనేజర్,ఏ.బాలరాజు ఎస్.ఇ (సివిల్), ప్రదీప్ కుమార్ , ఏరియా పర్చేస్ అధికారి వీరికి జిఎం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో సేఫ్టీ జిఎం మధుసూదన్, ఏరియా ఎస్ఓటు జి ఎం ఎస్.కవీంద్ర , ఇతర ఉన్నతధికారులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలి

- 21న చారిత్రక వేయి స్తంభాల దేవాలయం వద్ద బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలు
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో వివిధ శాఖల అధికారులు, వేద పండితులతో బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, పద్మాక్షి, వెయ్యి స్తంభాల దేవాలయాల ప్రధానార్చకులు శంకర శాస్త్రి, గంగు ఉపేంద్ర శర్మ, పోలీస్ శాఖ నుండి హనుమకొండ ఏసిపి నరసింహారావు, వైద్య ఆరోగ్యశాఖ నుండి డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, విద్యుత్ శాఖ నుండి ఎస్ఈ మధుసూదన్, ఆర్ అండ్ బి శాఖ నుండి ఈఈ సురేష్ బాబు తమ తమ శాఖల తరపున చేసే ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయని, అదే రోజున జిల్లాలోని చారిత్రక వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద ఘనంగా బతుకమ్మ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. మహిళలు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొంటారు కాబట్టి ఎక్కువ సంఖ్యలో మహిళా పోలీసులను బందోబస్తుకు కేటాయించాలన్నారు. సౌండ్ సిస్టం, టెంపరరీ టాయిలెట్స్, బ్యారికేడింగ్, తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, తదితర ఏర్పాట్లను చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదన కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ నారాయణ, వివిధ శాఖల అధికారులు, వేద పండితులు పాల్గొన్నారు.

# యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకే స్మారక పోటీలు

- క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు
- సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 15 ( జనం సాక్షి) :** యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకే తన తండ్రి దివంగత మాజీ ఎమ్మెల్యే పాల్వాయి పురుషోత్తం రావు స్మారక క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. సోమవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు క్రీడా ప్రాంగణంలో దివంగత మాజీ ఎమ్మెల్యే పురుషోత్తమరావు సిల్వర్ జూబ్లీ వర్ధంతి ఉత్సవం సందర్భంగా కబడ్డీ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 30 టీమ్ లు ఈ కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్నాయి. ఈనెల 15 నుంచి 18 వరకు ఈ క్రీడ పోటీలు నిర్వహించబడతాయని ఎమ్మెల్యే వివరించారు. మొదటి బహుమతి కింద రు.50 వేలు, రెండో బహుమతి కింద. రు.25 వేలు, మూడో బహుమతి కింద రు.15 వేలు బహుమతులు అందజేయబడతాయని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డిఎస్పి వహీద్ ఉద్ది న్,బి. జే. పి నాయకులు, క్రీడాభిమానులు, పాల్గొన్నారు.

# చెన్నూర్ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- రాష్ట్ర కార్మిక, శాఖ మంత్రి గడ్డం వివేక్



**మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల రాష్ట్ర సమావేశ మందిరంలో పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి. సి. పి. ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య లతో కలిసి జిల్లా అధికారులు, చెన్నూరు నియోజకవర్గ అధికారులతో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ సాగులో భాగంగా యూరియా పంపిణీ ప్రక్రియలో జాగ్రత్త వహించాలని, పట్టాదారులు, కౌలుదారులను గుర్తించి ప్రణాళిక ప్రకారం యూరియా అందించాలని తెలిపారు. వ్యవసాయ సాగుకు అవసరమైనంత యూరియా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, యూరియా పక్కదారి పట్టకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నీట మునిగి జరిగిన పంట నష్టం సంబంధిత రైతులకు పరిహారం అందించేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణ భాగంగా చెన్నూరు నియోజకవర్గానికి 1 వేయి 179 యూనిట్ల వ్యవసాయ పనిముట్లు కేటాయించడం జరిగిందని, వీటి వినియోగం ద్వారా రైతులకు వ్యవసాయ సాగు సులభతరం అవుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సీజన్ మొత్తానికి పంట సాగుకు అవసరమైన యూరియా అందిస్తామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని కలుపుతూ రహదారులు, అంతర్గత సి. సి. రోడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, ఈ క్రమంలో అవసరమైన అటవీ శాఖ అనుమతులు పొందాలని, అనుమతుల విషయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజా ఆరోగ్య, మున్సిపల్ శాఖల ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి నీటి సరఫరా చర్యలు చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గానికి మంజూరైన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, వైకుంఠధామాల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. భీమారం మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం పనులు పూర్తయ్యాయని, ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టాలని, ఆసుపత్రులలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు వ్యాధుల వ్యాప్తిని నియంత్రించడంలో పాటించవలసిన జాగ్రత్తలను వివరించాలని తెలిపారు. దోమల వృద్ధిని నిరోధించడంలో భాగంగా ఆయిల్ బాల్స్, ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని చెన్నూర్, మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రైతులకు పనిముట్లను అందజేశారు. జిల్లాలో 13 రోజులపాటు 91 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి




**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 5 (జనం సాక్షి) :** జిల్లా కేంద్రంలో ఈనెల 17న నిర్వహించనున్న ప్రజాపాలన వేడుకలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. అజాం జాహి గ్రౌండ్స్ లో నిర్మిస్తున్న కొత్త కలెక్టరేట్ (ఐడిఓసి) ప్రక్క ప్రదేశంలో నిర్వహించనున్న ఈ వేడుకలను పురస్కరించుకుని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డీసీపీ అంకిత్ కుమార్, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అన్నారు. ముఖ్య అతిథితో పాటు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షించాలని అన్నారు. సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారరాణి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులపై జర్నలిస్టుల నిరసన

- టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్లో నల్ల జెండాలతో ప్రదర్శన
- భారీగా హాజరైన విలేకరులు
- మద్దతుగా ఆందోళనలో పాల్గొన్న ఐజేయు నాయకులు

**ఖమ్మం, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులపై ఖమ్మం జిల్లా జర్నలిస్టులు గళమెత్తారు. ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రశ్నిస్తూ నినాదాలతో హోరెత్తించారు. ఒక ప్రముఖ న్యూస్ ఛానెల్ జిల్లా బ్యూరో సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలంటూ నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఖమ్మం జెడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆందోళన చేశారు. టియుడబ్ల్యూజే టీజేఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనకు ఐజేయు నేతలు సంఘీభావం ప్రకటించి, నిరసనలో పాల్గొన్నారు. భారీ సంఖ్యలో జర్నలిస్టులు తరలి రావడంతో ఖమ్మం జడ్పీ సెంటర్ నినాదాలతో దద్దరిల్లింది. జర్నలిస్ట్ సాంబశివరావుతో పాటు కెమెరామెన్ తమ విధుల్లో భాగంగా యూరియా కొరతపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా అని



టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం నారాయణ, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ప్రశ్నించారు. భావ ప్రకటన స్వేచ్ఛను హరించేలా ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు.

**ఆందోళనలో పాల్గొన్న ఐజేయు నాయకులు..**

టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు పాల్గొని ప్రసంగించారు.

**నల్ల జెండాలతో అంబేద్కర్ సెంటర్లో జర్నలిస్టులు నిరసన**

తొలుత సోమవారం ఉదయం జర్నలిస్టు సాంబశివరావుతో పాటు ఆ ఛానల్ కెమెరామెన్, మరో సహాయకుని పై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఖమ్మంలోని జిల్లా పరిషత్ (అంబేద్కర్) సెంటర్లో జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నల్లజెండాలు చేతబట్టి నిరసన ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ సెంటర్ వరకు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ దిన పత్రికలు, శాటిలైట్ చానళ్లకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, కేబుల్, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (టీజెఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, శెట్టి రజనీకాంత్, జిల్లా నాయకులు అడపాల నాగేందర్, దుంపల భాస్కర్, కలవకొలను హరీష్, మందటి వెంకటరమణ, మందుల ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కోదాడ టౌన్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిఎంఎఫ్టి నిధులు రూ 20లక్షలతో ఏర్పాటు చేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ మరియు కోదాడ జిల్లా పరిషత్ బాయ్స్ స్కూల్ లో మరో 20 లక్షలతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యాసంస్థలలో డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించడానికి, ఇంటర్నెట్ ద్వారా సమాచారం పొందడానికి,విమర్శనాత్మకంగా ఆలోచించడానికి, ప్రాజెక్టులు చేయడానికి,ల్యాబ్‌లు విద్యార్థులు కొత్త విషయాలను కనిపెట్టడానికి, తమ ఆలోచనలను ఆచరణలో పెట్టడానికి ఒక వేదికగా పనిచేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి, తుమాటి నాగిరెడ్డి, కుక్కడపు నాగరాజు, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సుందర్ కృషితో తుంగతుర్తి మెయిన్ రోడ్డుకు మోక్షం

- ఎట్టకేలకు ప్రారంభమైన రోడ్డు మరమత్తు పనులు
- ముఖ్యమంత్రి, మంత్రి, ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు



**తుంగతుర్తి సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** తుంగతుర్తి మండల కేంద్రంలోని మద్దిరాలకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలు ఏర్పడి భారీ వర్షాలకు అధ్వానంగా తయారైంది దీంతో పీసీసీ అధికార ప్రతినిధి, తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నేపర్తి జ్ఞాన సుందర్ తుంగతుర్తి మెయిన్ రోడ్డు గుంతలు ఏర్పడి అద్వానంగా ఉన్న విషయాన్ని ముఖ్యమంత్రి, మంత్రి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు దీంతో స్పందించిన అధికారులు పనులు చేపట్టడంతో ఎట్టకేలకు రోడ్డు మరమ్మత్తులకు మోక్షం లభించింది. అంబేద్కర్ విగ్రహం నుండి కోర్టు వరకు 9 వందల మీటర్లు సుమారు 4 కోట్ల వ్యయంతో చేపడుతున్న పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం హర్షం వ్యక్తం చేస్తూ జ్ఞాన సుందర్ మాట్లాడారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని రోడ్డులను మరమ్మత్తు చేయడమే కాకుండా నియోజకవర్గంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు అద్వానంగా ఉన్నాయని వాటిని కూడా ముఖ్యమంత్రి, మంత్రి ఎమ్మెల్యే స్పందించి మరమ్మత్తులు చేయాలని కోరారు. అదేవిధంగా తుంగతుర్తి లో ఉన్న జూనియర్ సివిల్ కోర్టుకు కేసుల భారం ఎక్కువ అవుతుండడంతో సూర్యాపేట కోర్టుకు వెళ్లవలసిన దుస్థితి ఏర్పడిందని వాటిని అధిగమించడానికి వెంటనే సబ్ కోర్టు మరియు అడిషనల్ కోర్టు ఏర్పాటు చేస్తూ కోర్టు భవన నిర్మాణానికి టెండర్ నోటీస్ కు ఆర్ అండ్ బి శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారసోసియేషన్ ఉపాధ్యక్షులు కారింగుల వెంకటేశ్వర్లు, న్యాయవాదులు భాష బోయిన వేణు రాజ్, మల్లెపాక రవికుమార్, సైదులు, వంగాల నాగరాజు, జవాది సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద బోయిన అజయ్, శ్రీకాంత్ నాయుడు,బత్తుల జలంధర్, బొంకూరి నాగయ్య, కోట రామస్వామి, దేవేందర్, రమేష్, పులుసు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలంటే మరిన్ని ప్రాణాలు పోవాలా..?

- ప్రజల ప్రాణాలు అధికారులకు లెక్క లేదా..
- వరుస ప్రమాదాలతో భయాందోళనలో ప్రజలు.
- కనీసం స్పందించని అధికారులు వెల్లువెత్తుతున్న విమర్శలు

**పెనుబల్లి, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** పెనుబల్లి మండలం పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలఎదురుగా తిరువూరు కొత్తగూడెం జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది, ఈ ప్రదేశంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి, మరి ఎందరో అంగవైకల్యం పొందారు, ఇదే ప్రదేశంలో సోమవారం జరిగిన ఓ ప్రమాదంలో ఓ వ్యక్తి కాలుకి తీవ్ర గాయాలు అయినాయి, ఆ వ్యక్తి రెప్పపాటున మృత్యువాతనుండి బయటపడ్డాడు. రోడ్డు ప్రమాదాలు జరకుండా రోడ్ల భవన, హైవే శాఖాధికారులు భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రతిసారి కోరుతున్నారు,ప్రజల ప్రాణాలు పట్ల అధికారులకు బాధ్యత లేనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, పెనుబల్లి మండల పరిధిలో జరిగిన పలు రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు, యూ - టర్న్ ల్లో, మూల మలుపుల్లో, బ్రిడ్జిల వద్ద ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి, పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో జాతీయ రహదారిపై ఉన్న యూటర్న్ వద్ద ఈ ఏడాది జరిగిన రెండు వేరు వేరు ప్రమాదాల్లో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు, సోమవారం జరిగిన ప్రమాదంలో వ్యక్తి కాలుకు తీవ్ర గాయమయి అంగవైకల్యం పొందే అవకాశం ఉంది, ప్రజల సూచనలను అధికారులు పట్టించుకున్న దాఖలాలు కనిపించట్లేదని ప్రజలు విమర్శిస్తున్నారు, ప్రమాదాలు జరిగే ఇటువంటి మరికొన్ని యూ




టర్న్ లు ఇదే రహదారిపై ఉన్నాయి,రోడ్డు మధ్యలో వేసిన ఇనుప గ్రిల్ వల్లే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,కొన్ని ఇనుప కంచెలను తొలగించి యూటర్న్ ను వెడల్పు చేయాలని కోరుతున్నారు,ఇది టోల్ టాక్స్ రోడ్డు కూడా,వి.ఎం.బంజర్ నుంచి సత్తుపల్లి వెళ్లే రాష్ట్రీయ రహదారిలో వి.ఎం.బంజర్,మండాలపాడు వాగులపై నిర్మించిన బ్రిడ్జిలు ప్రమాదాల కోసం నోరు తెరిచినట్లుగా ఉన్నాయి,ఆ బ్రిడ్జిల మీద నుంచి సరాసరి వాగుల్లోకి ఎన్నోసార్లు వాహనాలు పడ్డాయి,అయినా అధికారులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోరుఅని గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు,



ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి మొద్దు నిద్ర నుండి మేల్కొని తక్షణమే స్పందించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

### రోడ్డు భద్రతా నియమాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



రోడ్డు భద్రతా నియమాలను ప్రజలు పాటించే విధంగా అధికారులు చైతన్య పరచాలి, మరోపక్క అదే అధికారులు రహదారుల పక్కన భద్రతా చర్యలు తీసుకునే బాధ్యతను కూడా నిర్వర్తించాలి,కొన్ని ప్రమాదాలు వాహనదారుల అజాగ్రత్త వలన జరుగుతుంటే, మరికొన్ని అధికారుల నిర్లక్ష్యం వల్ల కూడా సంభవిస్తున్నాయి.

**కాటినేని శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త**

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** ప్రజావాణి ఫిర్యాదులను జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ కె.సీతారామారావుతో కలసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో వివిధ అంశాలను సమీక్షిస్తూ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లో ఉన్న శాఖల అధికారులు పెండింగ్ ఫిర్యాదులపై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి అధికారి తమ శాఖ సిబ్బందితో స్టాఫ్ మీటింగ్ పెట్టాలని, క్షేత్రస్థాయి సిబ్బందికి ఫీల్డ్ మీటింగ్ లేదా వెబ్ ఎక్స్ మీటింగ్ పెట్టి సిబ్బందికి సూచనలు జారీ చేయాలని అన్నారు.ఏలాంటి పెండింగ్ పనులు లేకుండా పూర్తి చేయాలని అన్నారు.భూములకు సంబంధించి 10 ఫిర్యాదులు, ఎంపీడీఓలకు 9, వైద్య ఆరోగ్య శాఖకు 2, డిపిఓకు 2, ఇతర అధికారులకు 18 ఫిర్యాదులు, మొత్తం 41 ఫిర్యాదులు వచ్చాయని వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని



అన్నారు.జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి వివి అప్పారావు, డిపిఓ యాదగిరి, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిసీఓ పద్మ, డిఈఓ అశోక్, డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్ నాయక్, కలెక్టరేట్ పరిపాలనాధికారి సుదర్శన్ రెడ్డి,సూపరింటెండెంట్లు,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాల కేసును చేదించిన పోలీసులు

**కోదాడ, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలు చేస్తున్న దొంగను అనంతగిరి పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. కోదాడ రూరల్ సీఐ కార్యాలయంలో డి.ఎస్పి శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో బండ్ల భాస్కర్ మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్నాడు. అంతేకాకుండా ఖాళీ సమయంలో మేస్త్రి పని కూడా చేస్తుంటాడు. 18 నెలల క్రితం తన తల్లిదండ్రులు అనారోగ్యంతో చనిపోవడం అంతకుముందు వారికి హాస్పటల్ ఖర్చు కావడం అదేవిధంగా వారి చనిపోయిన తర్వాత దిన ఖర్చులకు మొత్తం సుమారు 8 లక్షల వరకు ఖర్చు అయింది. ఫ్లాట్ లోన్ ను హౌస్ లోన్ బకాయి ఉన్నది. దాన్ని తోడు పిల్లల చదువు కుటుంబం గడపడం తన ఆదాయం ఎంత మాత్రం సరిపోక డబ్బులు సర్దుబాటు కాక తన పనిలో భాగంగా ప్రతిరోజు ఉదయం సమయంలో గ్రామంలో పనిచేస్తున్న సందర్భంగా తాళం వేసిన ఇళ్లను చూసి ఆ ఇళ్లల్లో దొంగతనం చేసినట్లయితే ఎంతో కొంత బంగారం డబ్బులు దొరుకుతాయని భావించి తన రోజువారి పని అయిపోయిన తర్వాత ఇతర గ్రామపంచాయతీ సిబ్బంది ఎవరికీ వారు తమ ఇళ్లల్లోకి వెళ్లిపోయిన తర్వాత భాస్కర్ ఒంటరిగా తాళం వేసి ఉన్న ఇళ్లకు వెళ్లి దొంగతనం చేసేవాడు. ఇట్టి క్రమంలో 30.94 గ్రాముల



బంగారం 180.06 గ్రాముల వెండి ఆభరణాలను దొంగలించాడు. గతంలో కుదువపెట్టిన ఎస్ డి ఎఫ్ సి గోల్డ్ ఫైనాన్స్ లో కుదువ పెట్టేందుకు వెళ్తుండగా పోలీసులు చాకచక్యంగా దొంగను పట్టుకున్నారు. నిందితుడి నుండి మొబైల్ ఫోన్ 59.15 గ్రాముల బంగారం, 180.06 గ్రాముల వెండి ఆభరణాల సొత్తు విలువ సుమారు 6,18,000 లుగా ఉంటుంది. ఇట్టి విషయంలో నేరస్థుడైన భాస్కర్ ను రిమాండ్ కు నిమిత్తం పంపించడం జరిగిందని తెలిపారు. కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగం, అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్,సిబ్బంది ఎం రామారావు, నిరంజన్, ఏడుకొండలు, నరసింహారావు లను డిఎస్పి అభినందించారు.

# జిల్లాలో ప్రస్తుతం యూరియా సమస్య లేదు

- నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి

**నల్గొండ బ్యూరో, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** యూరియాపై బీఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం నల్గొండ లోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ యూరియాపై బీఆర్ఎస్ నాయకులు శవాల మీద పేలాలు ఏరుకుతిన్నట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మిర్యాలగూడలో ఎమ్మెల్యే గన్ మెన్ యూరియాను పక్కదారి పట్టించినట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదన్నారు. యూరియాను ఎలాంటి బ్లాక్ మార్కెట్ కు తరలించలేదని ఆయన స్పష్టం చేశారు. కుక్కడం రైతులకు అవసరం ఉంటే అక్కడికి ఎక్కువగా పంపించడం జరిగిందని వెల్లడించారు. వాస్తవాలు తెలుసుకోకుండా కేటీఆర్ కూడా దీనిపై మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. చైనాతో గతంలో దెబ్బతిన్న సంబంధాల వల్ల యూరియా పంపిణీలో ఆలస్యం జరిగిందని, ప్రస్తుతం సంబంధాలు మెరుగుపడటం వలన యూరియా భారత్ కు కావాల్సినంత దిగుమతి అవుతుందని క్లారిటీ ఇచ్చారు. గత



15 రోజుల క్రితం జిల్లాలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడిన విషయం వాస్తవమేనని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదని వివరించారు. యూరియా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంపిణీ చేస్తుందని చెప్పారు. దీనిపై తాము కేంద్ర ప్రభుత్వాన్ని నిందించడం లేదని, బీజేపీ నాయకులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. యూరియాపై బీఆర్ఎస్, బిజెపి నాయకులకు అనుమానాలు ఉంటే కలెక్టర్ ను కలిసి తెలుసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు యూరియాను సరఫరా చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో 5.68 లక్షల ఎకరాలలో పత్తి, 5.38 లక్షల ఎకరాలలో వరి పంటను సాగు చేస్తున్నారని అన్నారు. గతంలో కంటే ఎక్కువగానే సాగు విస్తీర్ణం పెరిగిందని వెల్లడించారు. రబీ సీజన్ లో ఎరువులకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. గత సంవత్సరం జిల్లాలో 57 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయగా, ఈసారి ఇప్పటివరకు 61 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రావడం జరిగిందని తెలిపారు. బుధవారం వరకు యూరియా పూర్తిస్థాయిలో జిల్లాకు సరఫరా అవుతుందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన భరోసా ఇచ్చారు. జిల్లాలో యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలించినా, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పీడీ యాక్ట్ లు కూడా నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, వంగాల అనిల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గాదరి రవి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవ-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** స్వచ్ఛతా హి సేవ-2025 కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో స్వచ్ఛతా హి సేవ-2025 పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు.స్వచ్ఛతతో పల్లెలు మెరవాలని, పకడ్బందీగా ఈ కార్యక్రమం అమలు జరగాలన్నారు.స్వచ్ఛోత్సవ్ థీమ్‌తో ఈ కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జరపాలని తెలిపారు.ఈ కార్యక్రమాలలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.ఈ 15 రోజులు గ్రామాలు, మున్సిపాలిటీలో నిర్వహించాల్సి ఉంటుందని, ముఖ్యంగా చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను గుర్తించి శుభ్రపరచడం, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు,విద్యా సంస్థలు ఇతర ప్రాంతాలను శుభ్రపరచడం, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం, సఫాయి మిత్ర సురక్షా శిబిర్ కార్యక్రమం, శ్రమదాన కార్యక్రమాలు, వేస్ట్ నుండి ఆర్ట్ క్రియేట్ చేయడం, ఫుడ్ స్ట్రీట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమాలు అన్ని శాఖలు భాగస్వామ్యంతో చేపట్టాలని ఆదేశించారు.కార్యక్రమంలో ప్రారంభానికి ముందు,ఆ తరువాత ఫోటోలను తీసి మండల కంప్యూటరు ఆపరేటర్స్ ద్వారా పోర్టల్ నందు నమోదు చేయాలని పేర్కొన్నారు.మండల స్థాయిలో ఎంపీడీవోలు, ఎంపీఓలు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు,డిఆర్డిఏ పిడి వివి.అప్పారావు, డీపీవో యాదగిరి, డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విపణి




## భారత్‌లో రూ.22.98 లక్షల బైక్ లాంచ్

**జనంసాక్షి:**లగ్జరీ మోటార్‌సైకిల్ బ్రాండ్ అయిన డుకాటి.. '2025 మల్టీస్ట్రాడా వీ4'ను భారత మార్కెట్లో లాంచ్ చేసింది. ఈ అడ్వెంచర్ టూరర్ ప్రారంభ ధర రూ.22.98 లక్షలు (ఎక్స్-షోరూమ్). దీనిని కొత్త అప్‌డేట్‌లతో పాటు.. మెరుగైన ఇంధన సామర్థ్యం అందించేలా కూడా నిర్మించారు. 2025 డుకాటి మల్టీస్ట్రాడా వీ4.. డబుల్ ఫ్రంట్ హెడ్‌లైట్ పొందుతుంది. రైడర్ కాళ్లకు ఎక్కువ స్పేస్ అందించడానికి.. పన్నీర్లు, టాప్ కేస్ వంటివి ఉన్నాయి. మల్టీస్ట్రాడా వీ4 బైక్.. 6.5 ఇంచెస్ ఫుల్ కలర్ స్క్రీన్, 4 పవర్ మోడ్‌లు, 5 రైడింగ్ మోడ్‌లు (స్పోర్ట్, టూరింగ్, అర్బన్, వెట్, ఎండ్యూరో), డుకాటి వెహికల్ అబ్జర్వర్ డుకాటి వీలీ కంట్రోల్, డుకాటి ట్రాక్షన్ కంట్రోల్, ఇంజిన్ బ్రేక్ కంట్రోల్ క్రూయిజ్ కంట్రోల్ వంటి ఫీచర్స్ ఉన్నాయి.

# వరుస లాభాలకు బ్రేక్

## మదుపర్ల అప్రమత్తతతో మందకోడిగా సూచీలు



**ముంబయి,జనంసాక్షి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల వరుస లాభాలకు బ్రేక్ పడింది. ఆసియా మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో మన మార్కెట్ సూచీలూ నష్టాలు చవిచూశాయి.దీంతో సెన్సెక్స్ ఐదు రోజుల వరుస లాభాల తర్వాత నష్టపోయింది. ముఖ్యంగా వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ నిర్ణయం నిర్ణయం వేళ (16, 17 తేదీల్లో) మదుపర్లు అప్రమత్తత పాటిస్తుండడం, మార్కెట్‌ను ఉత్సాహపరిచే అంశాలేవీ లేకపోవడంతో సూచీలు డీలా పడ్డాయి. ఈసారి ఫెడ్ 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తుందన్న అంచనాలతో ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్ సూచీలు రాణించడం గమనార్హం.సెన్సెక్స్ ఉదయం 81,925.51 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,904.70) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా లాభనష్టాల మధ్య కదలాడిన సూచీ.. చివరికి 118.96 పాయింట్ల నష్టంతో 81,785.74 వద్ద ముగిసింది. నిఫ్టీ 44.80 పాయింట్ల నష్టంతో 25,069.20 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.20గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, టైటాన్, సన్‌ఫార్మా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, ఎటెర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్అండ్‌టీ, రిలయన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 67.12 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,645 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## రతన్ టాటాతోనే అంతా ఐపోయింది

### 'టీసీఎస్‌లో బలవంతంగా రాజీనామా చేయమన్నారు'.. ఓ ఉద్యోగి ఆవేదన



**జనంసాక్షి:**దేశీయ ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ టీసీఎస్ చుట్టూ రోజుకో వివాదం రేగుతోంది. భారీగా లేఆఫ్‌ల ప్రకటనతోపాటు ఆ సంస్థలో బలవంతంగా రాజీనామా లు, ఉద్యోగ విరమణలు చేయిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.తాజాగా మరో ఉద్యోగి తనను రాజీనామా చేయాలని బలవంతం చేశారని ఆరోపిస్తున్నారు.ఈ మేరకు ప్రొఫెషనల్ సామాజిక ప్లాట్‌ఫామ్ రెడిట్‌లో షేర్ చేసిన ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. 3,000 కు పైగా అప్ ఓట్లు, వందలాది కామెంట్లు వచ్చాయి. ఇది దేశంలోని అతిపెద్ద ఐటీ సంస్థలలో ఒకటైన టీసీఎస్‌లో విషపూరిత పద్ధతులపై విస్తృత ఆగ్రహాన్ని రేకెత్తించింది.తనను టీసీఎస్‌లో జూనియర్ టెక్ ఉద్యోగిగా చెప్పుకొన్న రెడిటర్ అదే తన మొదటి ఉద్యోగంగా పేర్కొన్నారు. మూడు రోజుల ముందు మీటింగ్ హాల్‌కు పిలిచి అక్కడ తనను స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని హెచ్ఆర్ ఒత్తిడి చేసినట్లు ఆరోపించారు. అయితే తాను రాజీనామా చేయడానికి నిరాకరించానని, అందుకు తనను టర్మినేట్ చేసి వ్యతిరేక రివ్యూలు ఇస్తానని బెదిరించారని, అయినప్పటికీ తాను రాజీనామా చేయను.. మీకు నచ్చినట్లు చేసుకోండని చెప్పానని రాసుకొచ్చారు.అంతేకాక సంస్థలో పని వాతావరణం గురించి కూడా పలు ఆరోపణలు చేశారు. జీతం చాలా తక్కువే అయినా దాని వర్క్ కల్చర్, ఉద్యోగ భద్రత కారణంగా తాను టీసీఎస్ లో చేరానని, కానీ దానికి ఇప్పుడు చింతిస్తున్నానని వాపోయారు. 'రతన్ టాటా తరువాత, ఈ కంపెనీ గందరగోళానికి గురైంది' అని ఆవేదన వ్యక్తం చేశారు.

## జీఎస్టీ తగ్గింపుతో 140 కోట్ల మందికి ప్రయోజనం

**జనంసాక్షి:**కొత్త జీఎస్టీ సవరణల్లో భాగంగా 350కు పైగా వస్తువుల ధరలు తగ్గించేలా చర్యలు తీసుకున్నామని, దీనివల్ల 140 కోట్ల మందికి ప్రయోజనం చేకూరుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.జీఎస్టీ తగ్గింపు ఈ నెల 22 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. చెన్నై ఆళ్వార్‌పేటలోని మ్యూజిక్ అకాడమీలో ఆదివారం 'జీఎస్టీ సంస్కరణలు - రైజింగ్ ఇండియా కోసం పన్ను సంస్కరణలు' అనే అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. దీపావళికి ముందు జీఎస్టీ తగ్గింపు వల్ల వస్తువుల కొనుగోళ్లు మరింత వేగం పుంజుకుంటాయన్నారు. నిత్యావసర వస్తువులకు జీఎస్టీని తగ్గించడం వల్ల పేద, మధ్యతరగతి వర్గాలకు మరింత లాభం చేకూరుతుందన్నారు. జీఎస్టీ పన్ను సంస్కరణల ప్రయోజనాలు ప్రజలకు చేరేలా ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి సంస్థ ఈ తగ్గింపును ప్రజల్లో తీసుకెళ్తుందన్న నమ్మకం ఉందన్నారు.




### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.37 | ₹ 5.39 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 1,01,800 (22 క్యారెట్లు) | ₹ 1,11,060 (24 క్యారెట్లు) |
|---|---|

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,43,000

## జియో బ్లాక్‌రాక్ తొలి ఫండ్..




జియోబ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ తొలి యాక్టివ్ ఈక్విటీ ఫండ్ 'జియోబ్లాక్‌రాక్ ఫ్లెక్సీక్యాప్ ఫండ్' న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్‌వో) ఈ నెల 23న ప్రారంభం కానుంది."ఇది మాకు తొలి యాక్టివ్ ఫండ్ అవుతుంది. మరో మూడు నాలుగు యాక్టివ్ ఈక్విటీ ఫండ్స్ కూడా త్వరలో రానున్నాయి. ఈటీఎఫ్‌లను సైతం తీసుకొస్తాం"అని జియోబ్లాక్‌రాక్ ఏఎంసీ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ రిషి కోహ్లీ ప్రకటించారు. అంతర్జాతీయంగా నిరూపితమైన ఎస్ఏఈ ప్లాట్‌ఫామ్‌పై దీన్ని నిర్మించామని, 400 సంకేతాల ఆధారంగా, టెక్నాలజీ సాయంతో పెట్టుబడులు పెట్టనున్న ట్టు, దీనివల్ల వ్యక్తుల ప్రమేయానికి సంబంధించి రిస్క్ తగ్గుతుందని జియోబ్లాక్‌రాక్ తెలిపింది.నష్టాల రిస్కును పరి మితం చేయడం, స్థిరమైన రాబడిని తెచ్చిపెట్టడం జియోబ్లా_క్‌రాక్ ఫ్లెక్సీక్యాప్ ఫండ్ లక్ష్యమని పేర్కొంది. జియోబ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ అన్నది జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, బ్లాక్‌రాక్ ఆధ్వర్యంలోని జాయింట్ వెంచర్ కంపెనీ కావడం గమనార్హం.

## హైబ్రిడ్ , ఎలక్ట్రిక్ కార్లు

### - వేటి ప్రయోజనాలు వాటికే..



**జనంసాక్షి:**భారతదేశంలో ఫ్యూయెల్ కార్లు మాత్రమే కాకుండా.. ఎలక్ట్రిక్ కార్లు, హైబ్రిడ్ కార్లు కూడా అందుబాటులో ఉన్నాయి. పెట్రోల్, డీజిల్ కార్లకు ప్రత్యామ్నాయంగా కొందరు వీటిని ఎంచుకుంటారు. ఈ కథనంలో హైబ్రిడ్, ఎలక్ట్రిక్ కార్లు గురించి తెలుసుకుందాం.హైబ్రిడ్ కార్లు: హైబ్రిడ్ కార్లు ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్‌ను విద్యుత్ మోటారుతో కలుపుతాయి. ఎంచుకునే హైబ్రిడ్ రకాన్ని బట్టి.. ఆ కారు ఇంజిన్, ఎలక్ట్రిక్ మోటరుతో నడుస్తుంది. ఇవి మైల్డ్ హైబ్రిడ్ (చిన్న ఎలక్ట్రిక్ మోటార్, ఇంజిన్‌కు సపోర్ట్), ఫుల్ హైబ్రిడ్ (ఇంజిన్, ఎలక్ట్రిక్ మోటార్ కలిసి పనిచేస్తాయి), ప్లగ్-ఇన్ హైబ్రిడ్ (పెద్ద బ్యాటరీ, ప్లగ్ ద్వారా చార్జ్ చేయవచ్చు) అని మూడు రకాలుగా ఉంటాయి.ఎక్కువ దూరం ప్రయాణించడానికి ఉపయోగపడతాయి.పూర్తిగా ఛార్జింగ్ స్టేషన్లపై ఆధారపడే ఎలక్ట్రిక్ వాహనాల మాదిరిగా కాకుండా.. హైబ్రిడ్ కార్లకు ఇంధన స్టేషన్లలో ఫ్యూయల్ నింపుకోవచ్చు.సాంప్రదాయ కార్ల కంటే తక్కువ ఉద్గారాలు వెలువడతాయి.సుదూర ప్రయాణాలకు అనుకూలంగా ఉంటాయి.ఎలక్ట్రిక్ కార్లు:ఇవి పూర్తిగా బ్యాటరీలతోనే నడుస్తాయి. వీటిని మళ్ళీ రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. వీటికి పెట్రోల్, డీజిల్ అవసరం లేదు. వీటికోసం ప్రత్యేకంగా ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయి.ప్రయోజనాలు: తక్కువ నిర్వహణ ఖర్చు.పన్ను ప్రయోజనాలు, సబ్సిడీల వంటి ప్రభుత్వ ప్రోత్సాహకాలు లభిస్తాయి.సైలెంట్ డ్రైవింగ్ అనుభూతిని పొందవచ్చు. ఇందులో ఇంజిన్ లేకపోవడం వల్ల నిశ్శబ్దంగా ప్రయాణిస్తుంది.ఉద్గారాలు సున్నా శాతం, కాలుష్య కారకాలు విడుదల కావు.

# సెస్‌ల లక్ష్యం నీరుగారుతోందా?

- రాష్ట్రాలను పక్కదారి పట్టించే సాధనంగా మారనుందా?
- పర్యవేక్షణ కరవు..ఆడిట్ చేయకపోతే అంతే సంగతులు



**జనంసాక్షి:**కేంద్రం సెప్టెంబర్ 22 నుంచి కొత్త జీఎస్టీ శ్లాబులను అమలు చేస్తున్న నేపథ్యంలో సెస్‌లను సవ్యంగా ఉపయోగించుకోవడం పట్ల ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.సెస్‌లు.. నిర్దిష్ట ప్రయోజనాల కోసం ప్రభుత్వం విధించే అదనపు పన్నులు. అయితే వీటి వినియోగంపై పారదర్శకత చాలా కాలంగా చర్చకు దారితీస్తోంది. విద్య, ఆరోగ్యం లేదా మౌలిక సదుపాయాలు వంటి ప్రజా సంక్షేమం కోసం నిధులకు ఉద్దేశించినవే ఈ సెస్‌లు. చాలా సేవలపై ప్రభుత్వం విధిస్తున్న సెస్‌లు వాటికి ఉద్దేశించిన ప్రయోజనాన్ని అందించడంలో విఫలమవుతున్నాయనే వాదనలున్నాయి.ఇతర పన్నుల మాదిరిగా కాకుండా, ఆదాయశాఖ నియమాల ప్రకారం.. సెస్‌లు, సర్‌ఛార్జీలు రాష్ట్రాలతో పంచుకునేందుకు వీలుండదు. వీటిపై పూర్తి అధికారం కేంద్రానిదే. వాస్తవానికి దశాబ్దాల నుంచి సెస్‌లు వివిధ విభాగాల్లో పెరుగుతూ వస్తున్నాయి. 2018 అధ్యయనం ప్రకారం.. 1944 నుంచి 44 విభిన్న సెస్‌లను గుర్తించారు. 2017లో జీఎస్టీని ప్రారంభించినప్పుడు 26 సెస్‌లను రద్దు చేసి, ఉన్నవాటిలో కొన్నింటి రేట్లను పెంచారు. ఈ సెస్‌ల్లో రాష్ట్రాల ఆదాయ లోటును భర్తీ చేయడానికి సిన్ గూడ్స్, లగ్జరీ వస్తువులపై వసూలు చేసే పరిహార సెస్ (జీసీసీ) ఒక్కదాన్ని మాత్రమే రాష్ట్రాలతో పంచుకుంటున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 270, 271 సెస్‌లను ప్రస్తావించినప్పటికీ వాటి వినియోగం అస్పష్టంగా ఉంది. సెస్‌ల నుంచి సమకూరే నిధులు కన్సాలిడేటెడ్ ఫండ్‌కు కాకుండా పబ్లిక్ అకౌంట్ ఆఫ్ ఇండియాకు వెళ_న్నాయి. ఈ యంత్రాంగం ద్వారా సెస్ నిధులను ఆయా విభాగాలు, విద్య, వైద్య?, ఇతర మౌలిక సదపాయాలు సృష్టించేందుకు కేటాయించాలి. కానీ బడ్జెట్ పరిశీలనలో వీటి ఊసే ఎత్తడం లేదనే వాదనలున్నాయి. కన్సాలిడేటెడ్ ఫండ్ కేటాయింపులతోపాటు పబ్లిక్ అకౌంట్ ఫండ్స్‌పై కఠినమైన పర్యవేక్షణ ఉండదనే అభిప్రాయాలున్నాయి. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) ఆడిట్ చేయకపోతే వీటిపై అసలు రివ్యూనే చేయరని కొందరు భావిస్తున్నారు. ఇటీవల కాగ్ నివేదిక ఈ సమస్యను హైలైట్ చేసింది. 2024 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం సెస్‌లు, సర్‌ఛార్జీల నుంచి రూ.4.88 లక్షల కోట్లు సేకరించింది. ఇది స్థూల పన్ను ఆదాయంలో 14 శాతంగా ఉంది. అయితే ఇందులో రూ.3.57 లక్షల కోట్లు సెస్ ద్వారానే సమకూరింది. అయినప్పటికీ ఈ నిధులను నిబంధనల ప్రకారం ఉద్దేశించిన ప్రయోజనాల కోసం ఉపయోగించారా.. లేదా.. అనే దానిపై పారదర్శకత లోపించిందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. చమురుపై విధిస్తోన్న సెస్ ద్వారా 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.2.95 లక్షల కోట్లు సమకూరింది. అందులో కేవలం రూ.902 కోట్లు మాత్రమే చమురు పరిశ్రమ అభివృద్ధి నిధి కు బదిలీ చేశారు.

## వారం రోజులుగా ట్రక్కు డ్రైవర్లు ఖాళీగానే..



**జనంసాక్షి:**కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ శ్లాబుల క్రమబద్ధీకరణ నిర్ణయం ట్రక్కు డ్రైవర్ల పాలిట శాపంగా మారింది. సెప్టెంబర్ 22 నుంచి కొత్త జీఎస్టీ రేట్లు అమలులోకి వస్తున్న నేపథ్యంలో కీలక రంగాల్లోని తయారీదారులు, డీలర్లు..ముఖ్యంగా ఆటోమొబైల్స్, వైట్ గూడ్స్ పంపిణీలను తాత్కాలికంగా నిలిపివేశారు. దాంతో దేశవ్యాప్తంగా లక్షలాది ట్రక్కులు ఖాళీగా ఉన్నాయి. కొత్త జీఎస్టీ అమలు తర్వాత వస్తువుల ధరలు తగ్గుతాయని నమ్ముతున్న తరుణంలో ఈమేరకు సరఫరా స్తంభించినట్లు తెలుస్తుంది. సెప్టెంబర్ 22 తర్వాత తిరిగి ఈ వస్తువుల రవాణా ప్రారంభమవుతుందని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. జీఎస్టీ 2.0 అమలు దగ్గరపడుతుండడం, త్వరలో ధరలు తగ్గుతాయనే భావనతో కొత్త కొనుగోళ్లకు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో గత వారంలో సరుకు రవాణా రేట్లు 30-35% పడిపోయాయి. సాధారణంగా చెన్నై తయారీ కేంద్రాల నుంచి భారతదేశం అంతటా కొన్ని కంపెనీల కార్ల రవాణా జరుగుతోంది. ఇది గతవారం రోజులుగా గణనీయంగా తగ్గుముఖం పట్టిందని జోగిందర్ సింగ్ అనే ట్రక్కు డ్రైవర్ తెలిపారు. 'కంపెనీ ఉత్పత్తుల డెలివరీలు నిలిపేశారు. కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి వచ్చే వరకు వేచి ఉండాలని రవాణా ఏజెన్సీలు చెప్పాయి' అన్నారు.దిల్లీకి చెందిన ప్రముఖ లాజిస్టిక్స్ సంస్థ చేతక్ గ్రూప్ డైరెక్టర్ సచిన్ జేకేఎస్ హరితాష్ మాట్లాడుతూ..'త్వరలో కొత్త జీఎస్టీ అమలు నేపథ్యంలో దాదాపు 90 శాతం ట్రక్కులు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. సరఫరాదారులు, రిటైలర్లు వస్తువుల ఇన్‌వాయిస్‌లను నిలిపేశారు. నవరాత్రి-దీపావళి సీజన్‌లో వాహన తయారీదారులు, రిటైలర్లు బ్యాక్‌లాగ్‌లను క్లియర్ చేయడానికి, వస్తువులను పంపిణీ చేయడానికి వేగంగా పని చేస్తారు. దాంతో సెప్టెంబర్ 22 నుంచి వస్తు సరఫరాలో రష్ మొదలవుతుంది. డిమాండ్ అకస్మాత్తుగా పెరగడం, వాహనాల పరిమిత లభ్యత కారణంగా జీఎస్టీ అమలు తర్వాత సరుకు రవాణా రేట్లు 30-40 శాతం పెరిగే అవకాశం ఉంది' అన్నారు.డీలర్లు సవరించిన జీఎస్టీ బిల్లింగ్ మార్గదర్శకాల కోసం ఎదురుచూస్తున్నందున ఆటోమొబైల్, కన్జూమర్ డ్యూరబుల్స్ రంగాలు ఎక్కువగా ప్రభావితమయ్యాయి. బుకింగ్స్ కొనసాగుతున్నప్పటికీ ఈ వారం డెలివరీలు జరగడం లేదని ఒక ప్రధాన ఆటో డీలర్ షిప్ ప్రతినిధి ధ్రువీకరించారు. 'ఈ రోజు బుకింగ్ చేసినప్పటికీ కొత్త జీఎస్టీ నిర్మాణం ప్రకారం బిల్లింగ్ ప్రారంభిస్తాం. సెప్టెంబర్ 22 తర్వాత డెలివరీలు షెడ్యూల్ అవుతున్నాయి' అని చెప్పారు.

## అనంత్ అంబానీ వంతారాకు ఊరట


**జనంసాక్షి:**అనంత్ అంబానీ స్థాపించిన వంతారా సంస్థకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. నిబంధనలకు అనుగుణంగా వంతారాకు ఆలయ ఏనుగుల ను తరలిస్తే..అందులో ఎలాంటి తప్పు లేదని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ క్రమంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏనుగుల తరలింపుపై సంతృప్తి వ్యక్తం చేసిన విషయాన్ని ప్రధానంగా ప్రస్తావించింది.గుజరాత్ జామ్‌నగర్‌లోని వంతారా వన్యప్రాణుల సంరక్షణ కేంద్రానికి ఏనుగుల తరలింపును సవాలు చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సోమవారం సుప్రీం కోర్టులో విచారణ జరిపింది. ఈ క్రమంలో ఈ విషయంపై దర్యాప్తు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తు బృందం కూడా వంతారాకు క్లీన్‌చిట్ ఇచ్చినట్లు జస్టిస్ పంకజ్ మిథల్, జస్టిస్ పీబీ వరాలేలతో కూడిన ధర్మాసనం గుర్తు చేసింది.ఏనుగుల తరలింపులో తప్పులేమీ లేదు, నిబంధనల ప్రకారం జరిగితే సరే. ఏనుగులు బాధపడుతున్నాయ్ అని చెప్పినప్పుడు.. దానికి ఆధారాలేమిటో కూడా పిటిషనర్ చూపించాలి కదా. ఇది దేశ గర్వంగా భావించే విషయం. కాబట్టి దీన్ని తక్కువ చేయకండి. పిటిషన్‌లో పేర్కొన్న ఆరోపణలు అస్పష్టమైనవిగా కనిపిస్తున్నాయి. విచారణ కొనసాగించాలంటే, పిటిషనర్లు తమ వాదనలను స్పష్టంగా, ఆధారాలతో సమర్పించాల్సిన అవసరం ఉంది అని కోర్టు అభిప్రాయపడింది.ఈ క్రమంలో.. వంతారాలో బందీలుగా ఉన్న ఏనుగులను వాటి యజమానులకు తిరిగి ఇవ్వడానికి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ జయసుకిన్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను అస్పష్టమైనదిగా న్యాయస్థానం తోసిపుచ్చింది. వంతారాపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఇచ్చిన నివేదికను పరిశీలించిన అనంతరం ఈవిషయంపై వివరణాత్మక ఉత్తర్వులు జారీ చేస్తామని సుప్రీంకోర్టు తెలిపింది.వంతారాలో చట్టాలను పాటించట్లేదని.. విదేశాలు, వివిధ రాష్ట్రాల నుంచి ఏనుగులను అక్రమంగా తీసుకువస్తున్నారని ఆరోపిస్తూ.. ఇటీవల పలు వన్యప్రాణుల సంరక్షణ సంస్థలు సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేశాయి. దీనిపై దర్యాప్తు చేయడానికి ఇటీవల సుప్రీంకోర్టు జస్టిస్ జాస్తి చలమేశ్వర్ నేతృత్వంలో నలుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ..వంతారా సంస్థ అంతర్జాతీయ ప్రమాణాలు, వన్యప్రాణుల సంక్షేమం, ఆర్థిక పారదర్శకత వంటి అంశాల్లో సవ్యంగా ఉందంటూ నివేదికను ఇచ్చింది. ఆ నివేదికను సర్వోన్నత న్యాయస్థానం ఆమోదించింది కూడా.

## పేద ప్రజలను ఆదుకోవడమే నా ధ్యేయం

హయాంలో రాష్ట్రంలో దుష్పరిపాలన సాగిందంటూ మండిపడ్డారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీలకు ప్రజలు తగిన సమాధానం చెబుతారన్నారు. "బిహార్‌లో ప్రతిపక్షాలు చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నాయి. కానీ, మా సర్కారు వారిని తరిమేస్తుంది. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనాపరమైన వైఫల్యాల కారణంగా రాష్ట్రం చాలా నష్టపోయింది. రాష్ట్రాభివృద్ధిని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆ పార్టీల నేతలు కేవలం తమ కుటుంబాలను పట్టించుకుంటారు. నేను మాత్రం 'సబ్‌కా సాథ్.. సబ్‌కా విశ్వాస్'ను నమ్ముతాను" అని మోదీ పేర్కొన్నారు. అంతకుముందు పూర్ణియా విమానాశ్రయంలో తాత్కాలిక టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సీఎం నీతీశ్ కుమార్, పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌లతో గతంలో పొత్తులు కుదుర్చుకోవడంపై చింతిస్తున్నట్లు సీఎం నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. అధికారాన్ని పంచుకున్నప్పుడల్లా ఆ పార్టీలు దుర్మార్గాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని సభా వేదికగా ప్రధాని మోదీకి హామీ ఇచ్చారు. "బిహార్‌లో తొలిసారి 2005లో జేడీయూ- భాజపా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. సొంత పార్టీ నేతల బలవంతంతో ఒకటి రెండుసార్లు వేరే కూటముల్లో చేరాను. కానీ, అదంతా గతం. ఆ పార్టీలతో ఎప్పుడూ సౌకర్యంగా లేను. అధికారాన్ని పంచుకున్నప్పుడల్లా దుర్మార్గంగా వ్యవహరించాయి. ఇప్పుడు తిరిగి వచ్చాను. ఇకపై ఎక్కడికీ వెళ్లను" అని వ్యాఖ్యానించారు.

## ఐటీఆర్ గడువు పొడిగింపు ఉండదు

### స్పందించిన ఆదాయపు పన్ను శాఖ




**జనంసాక్షి:**ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ గడువును 2025 సెప్టెంబర్ 30 వరకు పొడిగించారని.. కొన్ని వార్తలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. దీనిపై ఆదాయపు పన్ను శాఖ స్పందిస్తూ ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేసింది.ఐటీఆర్‌లను దాఖలు చేయాల్సిన గడువును ఇప్పటికే జులై 31 నుంచి సెప్టెంబర్ 15 వరకు పొడిగించడం జరిగింది. అయితే ఇప్పుడు ఈ గడువును ఈ నెల 30 వరకు పొడిగించారని వస్తున్న వార్తలలో నిజం లేదు. అదంతా అవాస్తవం. దానిని నమ్మవద్దు అని ఆదాయ పన్ను శాఖ వెల్లడించింది. ఐటీఆర్ ఫైలింగ్, పన్ను చెల్లింపు, ఇతర సంబంధిత సేవల కోసం పన్ను చెల్లింపుదారులకు సహాయం చేయడానికి, మా హెల్ప్‌డెస్క్ 24×7 అందుబాటులో ఉంటుందని ప్రకటించింది.ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు గడువు తేదీ పెంచాలని.. పన్ను నిపుణులు, పన్ను చెల్లింపుదారులు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగానే బీజేపీకి చెందిన ఇద్దరు పార్లమెంటు సభ్యులు భర్తృహరి మహతాబ్ (కటక్), పీపీ చౌదరి (పాలీ).. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాసి గడువును పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. కానీ మంత్రిత్వశాఖ గడువు పొడిగింపుపై ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీన్నిబట్టి చూస్తే.. గడువు పొడిగించే అవకాశం లేదని స్పష్టమవుతోంది. గడువు తీరని తరువాత.. డిసెంబర్ 31, 2025 వరకు రూ.5000 వరకు ఆలస్య రుసుము లేదా జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. నికర ఆదాయం రూ. 5 లక్షల కంటే తక్కువ ఉన్నవారికి జరిమానా గరిష్టంగా రూ.1000 ఉంటుంది. ఇక్కడ ఫైన్ ఒక్కటే సమస్య కాదు. కొన్నిసార్లు చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందులో ప్రాసిక్యూషన్ కూడా ఉండవచ్చు. గత సంవత్సరం.. ఢిల్లీలోని ఒక మహిళ తన ఐటీఆర్ దాఖలు చేయనందుకు ఆమెకు జైలు శిక్ష విధించారు. కాబట్టి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలంటే.. గడువు లోపలే ఐటీఆర్ ఫైల్ చేసుకోవడం ఉత్తమం.

# ఆక్రమణలను తొలగించండి

## హైడ్రా ప్రజావాణికి 26 ఫిర్యాదులు




**హైదరాబాద్, (జనం సాక్షి) :** వర్షాలు ముంచెత్తుతున్న వేళ నాలాల ఆక్రమణలపై ఫిర్యాదులు అందుతున్నాయి. ఒక చెరువు నుంచి మరో చెరువుకు ఉన్న నాలాలు కబ్జాకు గురి అవ్వడం తో పాటు.. వరద కాలువలన్నీ ఎక్కడో ఒక దగ్గర ఆక్రమణలకు గురై వరద నీరు తమ నివాసాలను ముంచెత్తుతోందని పలువురు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. క్యాచ్‌మెంట్ ఏరియా ఎంత ఉంది.. నాలా ఎంత వెడల్పులో ఉంటే సరిపోతుంది అనే విషయాన్ని అధ్యయనం చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు.. సర్వే నంబరు ఒకటి చూపించి మరో చోట ఉన్న ప్రభు త్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారని, పార్కులు, ప్రజావసరాలకు ఆద్దేశించిన స్థలాలు కబ్జా చేస్తు న్నారంటూ పలువురు ఫిర్యాదులందజేశారు. ఇలా హైడ్రా ప్రజావాణికి సోమవారం వచ్చిన 26 ఫిర్యాదు ల్లో ఎక్కువ నాలాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపైనే ఉన్నాయి. ఫిర్యాదులను హైడ్రా అదన పు కమిషనర్ ఎన్ అశోక్ కుమార్ పరిశీలించి సబంధిత అధికారులకు వాటి పరిష్కార బాధ్యతలను అప్పగించారు.

# జిల్లాలో యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**బోయినపల్లి, సెప్టెంబర్ 15 (జనం సాక్షి):** జిల్లాలో వివిధ పంటల సాగుకు అవసరమైన యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. సోమవారం బోయినపల్లి మండలం కొదురుపాకలోని రైతు వేదిక వద్ద యూరియా పంపిణీ సందర్భంగా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా టోకెన్ విధానం, ఎరువుల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. రైతులు యూరియా కొరత గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు యూరియా స్టాక్ తెప్పించామని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి, రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో సరఫరా చేయాలని, ఎరువులు పక్కదారి పట్టకుండా చూడాలని ఆదేశించారు. రైతులు తమ పంటలకు అవసరమైన ఎరువులను మాత్రమే తీసుకోవాలని సూచించారు. అదే విధంగా, విద్యార్థులకు ఆహారం తయారీకి గ్యాస్ స్టవ్‌లను మాత్రమే వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఏడీఏలు, ఏవోలు, ఏఈవోలు, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బాధ్యత లేని ప్రభుత్వాన్ని

# మొదటిసారి చూస్తున్న!

- కళాశాల యాజమాన్యాలతో మాట్లాడి సమస్య పరిష్కరించాలి
- యూరియా కొరత పై కేంద్ర ప్రభుత్వాన్ని నిందించడం సరైంది కాదు
- గ్రూప్ -1 లో అవకతవకలు చేసిన దోషలను శిక్షించాలి
- మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



**హుజురాబాద్, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో బాధ్యత లేని ప్రభుత్వాన్ని మొట్ట మొదటి సారిగా చూస్తున్నానని మల్కాజ్గిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ... నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులకు సుమారు రూ. 9వేల కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క రూపాయి కూడా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించలేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పతాక శీర్షికల్లో వార్తలు వస్తున్నాయని మురిసిపోతున్నాడని, ఎంతో మంది జీవితాలు చిద్రం అయిపోతున్నాయని అనే విషయం పట్టించుకోవడం లేదన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ రాక ఎన్నో కళాశాలలు మూతపడ్డాయని, వెంటనే కళాశాలల యాజమాన్య సంఘాలను సీఎం పిలిపించుకొని వారి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎరువుల కొరత విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని నిందించడం సరైంది కాదని, ఎరువుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అసెన్స్ చేయాల్సి ఉండేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు తప్ప చేతలు లేవని, మీడియాను మేనేజ్ చేస్తూ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఎద్దేవా చేశారు. గ్రూప్ వన్ ఒక తప్పుల తడకా అని గ్రూప్ వన్ లో జరిగిన అవకతవకలను వెలికి తీసి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# రామగుండం నగరం నవ నిర్మాణమే ధ్యేయంగా పని చేస్తున్నాం

## శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్





**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** రామగుండం నగరం నవ నిర్మాణమే ధ్యేయంగా పని చేస్తున్నామని స్థానిక శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంఖు స్థాపన చేశారు. ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ 197.00 లక్షలతో రాజీవ్ నగర్, సంతోష్ నగర్, ఇందిరా నగర్, న్యూ మారేడుపాక, విట్టల్‌నగర్, భీముని పట్నం, మేడిపల్లి, ఆటో నగర్, గోపాల్ నగర్‌లలో చేపట్టనున్న భూగర్భ మురుగు నీటి కాలువల నిర్మాణ పనులకు యైటింక్‌లైన్ కాలనీలో, జిల్లా నిధులు 100.00 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణంలో మిగిలిపోయిన పనులు పూర్తి చేసే పనులకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్‌ఎసి) జె. అరుణశ్రీతో కలిసి భూమి పూజ నిర్వహించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ సింగరేణి క్వార్టర్ల ఏరియా సంబందం లేకుండా పేద , మధ్య , ధనిక వర్గాల వారు, రిటైర్డ్ కార్మికులు ఎక్కువగా నివసిస్తున్న మార్కండేయ కాలనీ ప్రాంతంలో కనీస సదుపాయాలు లేని విషయం గుర్తించి ఎంఎల్ఎ గా ఎన్నికై న వెంటనే ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులు మంజూరు చేయించి వీధి వీధికి యుజిడి, సిసి రోడ్లు , నల్లా కనెక్షన్లు , వీధి దీపాలు ఏర్పాటు చేయించడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. రామగుండం నగరంలో మార్కెట్ పెంచడమే ధ్యేయంగా రోడ్ల విస్తరణ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. రామగుండంను ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే నగరంగా తీర్చి దిద్దడానికి కొత్తగా భారీ విద్యుత్ కర్మాగారాల ఏర్పాటు చేయడం జరగనుందని అన్నారు. విద్యాకేంద్రంగా తీర్చిదిద్దాడానికి వైద్య, నర్సింగ్ కళాశాలలను అభివృద్ధి చేస్తుండడంతోపాటు రూ 250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం, పిజి సెంటర్‌ను విశ్వ విద్యాలయ స్థాయికి పెంచే విధంగా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎంసిఏ, ఎంబిఏ కోర్సుల కొరకు ప్రత్యేక భవనాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సింగరేణి ఆసుపత్రిలో క్యాత్ లాబ్ ఏర్పాటు చేయించి హృద్రోగ చికిత్స కోసం అత్యవసర పరిస్థితుల్లో ఇతర ప్రాంతాలకు వెల్ల వలసిన అవసరం లేకుండా ఇక్కడే వైద్య చికిత్స అందరికీ అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. అందరికీ అన్ని రకాల వ్యాధులకు వైద్యలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రిలో మరో రెండు భవన బ్లాకులు సిద్దం చేయిస్తున్నామన్నారు. గోదావరిఖని నుండి సెంటెనరీకాలనీ వరకు నాలుగు వరసల రహదారి నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందన్నారు. సుమారు రూ 20 కోట్లు వెచ్చించి ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. బాలికల పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన డైనింగ్ హాల్‌తో పాటు ప్లే గ్రౌండ్ కూడా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. తమ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అన్నీ తీరుస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ డిఇలు షాభాజ్, శాంతిస్వరూప్, జమీల్, ఏఇలు మీర్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్ , శంకర్ నాయక్, సాగంటి శంకర్, నాయకులు మారెల్లి రాజిరెడ్డి, గుండేటి రాజేశ్, అనుము రాములు, జక్కుల దామోదర్ రావు, ఇరికి మహేష్, సారయ్యానాయక్, ఎం. తిరుపతి రెడ్డి, చాట్ల సదానందం, కొలిపాక సుజాత, బండారి సునీత, మోతుకు అవినాష్, మార్కరాజు, పరకాల ప్రశాంత్‌గౌడ్, బాదే దశరథం తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు విశ్రాంత ఉద్యోగుల

# అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి



**గోదావరిఖని, జనంసాక్షి :** దేశానికి శక్తిని అందించ దానికి తమ జీవితాలను అంకితం చేసిన కోల్ ఇండి యా, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల అపరిష్కృత సమస్యలైన పెన్షన్ పెంపు, మెరుగైన వైద్య సదుపా యాల కొరకు" ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ "జాతీయ పిలుపు మేరకు0 15/9/2025 నాడు అనగా ఈ రోజు కోల్కత్త లో కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం ముందు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల బొగ్గు విశ్రాంత ఉద్యోగులు భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఇట్టి ప్రదర్శనకు సంఘీభావంగా హైదరాబాద్ లో నివసిస్తున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులు తమ వంతు కర్తవ్యంగా పోచారం మున్సిపాలిటీ సుప్రభాత్ టౌన్ షిప్ లో బ్లాక్ బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన తెలిపారు. . ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ గత 27 సంవత్సరాల క్రితం ప్రవేశ పెట్టిన కోల్ మైన్స్ పెన్షన్ స్కీం-1998 ప్రకారం కనీస పెన్షన్ రూ. 350 నిర్ణయించారు. ఎన్నో ఆందోళనలు,నిరసనల ఫలితంగా కనీస పెన్షన్ రూ. 1000 అమలు పరుస్తున్నారు. ఈ పెన్షన్ విశ్రాంత ఉద్యోగుల ఆకలి తీర్చదని, కోల్ మైన్స్ పెన్షన్ స్కీం చట్ట ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి సవరించాలని నిబంధన, పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫార్సులను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూన్నారని, పారిశ్రామిక వినియోగదారుల ధరల సూచిక అనుసరించి కరువు భత్యం(డి.ఏ) అనుసంధానం చేస్తూ పెన్షన్ పెంచాలని, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి జరిగే వేతన ఒప్పందంతో పాటు పెన్షన్ పెంచాలని,కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ రద్దు చేసి కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ,కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, కోల్ ఇండియా,సింగరేణి,ఆధ్వర్యంలో జాతీయ పెన్షన్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని,కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, బొగ్గు యాజమాన్య సంస్థల వార్షిక లాభాల నుంచి మూడు శాతం పెన్షన్ ఫండ్ కు కేటాయించాలని,ఉద్యోగులకు, అధికారులకు ఒకే రకమైన వైద్య విధానం కొనసాగించాలని, హైదరాబాద్ లో త్వరగా సింగరేణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నెలకొల్పి అందులో అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా అపరిమిత వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బంగారి రాజయ్య కె.బీరయ్య, లక్ష్మీ నారాయణ, గీస కనకయ్య, పూర్ణ ప్రకాష్,కొట్టే మల్లయ్య, నర్సయ్య, ప్రతాప్ సింగ్ రామ రాజు, రఫిక్,ప్రభాకర్ తదితర విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీకి బస్సును అందజేసిన బండి

- జనరేటర్, ఆర్వో ప్లాంట్లతోపాటు కనీస సౌకర్యాలు కల్పిస్తానని హామీ
- బండి సంజయ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన అధ్యాపకులు, విద్యార్థులు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థులకు రవాణా కష్టాలు తొలిగిపోయాయి. విద్యార్థుల కష్టాలను తొలగించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముందుకొచ్చి విద్యార్థుల రవాణాకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు బస్సును అందజేశారు. ఎంపీ లాడ్స్ నిధులతో పాటు దాతల నుండి సేకరించిన నిధులతో బస్సును ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అందజేశారు. సోమవారం రోజు కరీంనగర్ ఎంపీ కార్యాలయం వద్ద మెడికల్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో నూతన బస్సుకు కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించి విద్యార్థులతో కలిసి ఆ బస్సులో కేంద్ర మంత్రి కొద్దిదూరం ప్రయాణించారు. వాస్తవానికి కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపల్లిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే మెడికల్ కాలేజీ విద్యార్థులుండే హాస్టళ్లు మాత్రం వేర్వేరు ప్రాంతాల్లో ఉన్నాయి. బాలికలకు తీగలగుట్టపల్లిలో, బాలురకు సీతారాంపూర్, దుర్గమ్మగడ్డలో హాస్టళ్లు ఉండటంతో అక్కడి నుండి మెడికల్ కాలేజీకి వచ్చేందుకు నానా ఇబ్బందులు పడ్డారు.

ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న ఇబ్బందులను కేంద్ర మంత్రి విద్యార్థుల నుండి అడిగి తెలుసుకున్నారు. మంచి నీటి సమస్య ఉందని పేర్కొనగా కాలేజీ, హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తానని చెప్పగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఆ బాధ్యత తాను తీసుకుంటానని, త్వరలోనే ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. కరెంట్ లేనప్పుడు మెడికల్ కాలేజీ చీకట్లో మగ్గుతోందని, ఇబ్బంది అవుతోందని విద్యార్థుల పేర్కొనగా అతి త్వరలోనే జనరేటర్ కొనుగోలు చేసి అందజేస్తానని ప్రకటించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్వహణను నెలరోజుల్లో మరో మంచి భవనంలోకి మార్చుకునేలా చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమయ్యే వ్యయాన్ని తాను భరిస్తానని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. బండి సంజయ్ ఉదారతను మెడికల్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు ప్రశంషించారు. తాము పడుతున్న కష్టాలను గుర్తించి సాయం చేసేందుకు ముందుకు వచ్చిన కేంద్ర మంత్రికి మెడికల్ కళాశాల విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

*హైదరాబాద్: హైదరాబాద్ శివార్లలోని రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై కారు బోల్తా పడింది. దీంతో యువతి మృతిచెందింది. మరో ఏడుగురు గాయపడ్డారు. వారంతా ఇన్ఫోసిస్ కంపెనీలో పనిచేస్తున్నారు.*



# హోంగార్డ్ ఆత్మహత్య

**చొప్పదండి, సెప్టెంబర్ 15( జనం సాక్షి):** కరీంనగర్ కమిషనరేట్‌లో హోంగార్డుగా పని చేస్తున్నా చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామానికీ చెందిన ముద్దసాని కనుకయ్య (46) ఆర్థిక పరిస్థితులు బాగాలేక ఆదివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి కనుకయ్య ను, చికిత్స నిమితం కరీంనగర్ గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరళించే క్రమంలో మరనించినట్లు చొప్పదండి పోలీస్‌లు తెలిపారు. మృతుని భార్య పిర్యాదు మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి పోలీసులు తెలిపారు.

# ఇంజనీర్లు విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

## పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** ఇంజనీర్స్ డేను పురస్కరించుకొని నిజాంబాద్ పాలిటెక్నిక్ కళాశాల లో పూర్వ విద్యార్థుల సంఘం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా సర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిషనర్ ఆఫ్ పోలీస్ పి సాయి చైతన్య ఐపీఎస్ విచ్చేసి పూలమాలతో మోక్షగుండం విశ్వేశ్వరయ్య నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను రిటైర్డ్ ఇంజనీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ చాలామంది ఇంజనీర్ ఈ దేశంలో పనిచేశారు. కానీ మనం మోక్షగుండం విశ్వేశ్వరయ్య ను ఎందుకు జన్మదినాన్ని ఇంజనీర్స్ డే జరుపుకుంటున్నాం. వారు దేశానికి చేసినటువంటి సేవలు ఇంజనీరింగ్ విభాగంలో వినూత్నమైనటువంటి సేవలు మన రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ కి భారతదేశానికి చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న ఇవ్వడం జరిగింది. వారి జన్మదిన జరుపుకుంటున్నాం. ప్రతి ఒక్క విద్యార్థి ఇది నీకు పునాది ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. మీరందరూ కూడా బాగా కష్టపడి చదివి మీకు మీ తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే ఎవరు కూడా డ్రగ్స్ మహమ్మారి నీ పారదొవ సంవత్సరం ముందు యువత ట్రాఫిక్ రూల్స్ పాటించి హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉంది. డ్రగ్స్ ను మన నుంచి దూరం ఉంచుకోవడానికి యువత ముందుండాలి. ఇంజనీర్స్ ఈ దేశానికి నిర్మాతలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపాల్ పి. భారతి, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి తోట రాజశేఖర్, సహా అధ్యక్షుడు కేవిఎల్వి రమణ, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ, వినోద్, మోహన్ కుమార్, బాలచందర్, బాబా శ్రీనివాస్, వై గణేష్, కళాశాల అధ్యాపకులు నాగరాజ్, నరేష్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోషణ మాసాన్ని పక్కాగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** పిల్లల పెరుగుదలకు, పోషణ లోపం తగ్గించుటలో, బరువు లోపం లేకుండా పోషక ఆహారాలను అందించుటలో ప్రతి ఒక్కరు బాధ్యతగా, నిజాయితీగా పని చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుండి చేపట్టనున్న పోషణ మాసం కార్యక్రమాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో సోమవారం సాయంత్రం కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. పోషణ మాసం కార్యక్రమాల అమలు తీరును సమీక్షించి, అధికారులకు సూచనలు చేశారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ నెల 17 నుండి అక్టోబర్ 16 వరకు నిర్వహించనున్న పోషణ మాసంలో భాగంగా రక్తహీనత, పౌష్టిక ఆహార లోపం పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. చిన్న పిల్లలు, మహిళల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి పరిష్కరించడమే పోషణ మాసం ముఖ్య ఉద్దేశ్యమని గుర్తు చేశారు. చక్కర, నూనె, ఉప్పు మోతాదుకు మించి వాడకుండా జాగ్రత్తలు సూచించాలన్నారు. జిల్లాలోని ప్రతి అంగన్వాడీ కేంద్రం ద్వారా పిల్లలలో ప్రస్తుతం వారు ఎంత బరువు కలిగి ఉన్నారు, వాస్తవంగా ఉండాల్సిన బరువు ఎంత అనే వివరాలను నమోదు చేయాలని, పిల్లల్లో రక్తహీనత రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. అంగన్వాడీ టీచర్లు, సహాయకులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్ లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామ సభలో పోషకాహార మాసాన్ని నిర్వహించాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన సమావేశాలు నిర్వహించాలని అన్నారు. రక్తహీనత, అధిక బరువు వల్ల కిషోర బాలికలలో వచ్చే సమస్యలపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామస్థాయిలో అధికారులందరు సమన్వయంతో పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సరైన, పోషకాహార పద్దతులు, త్రాగునీరు, పరిశుభ్రత , టీకాల గురించి అవగాహన కల్పించాలని, ఆరోగ్య సలహాలు సూచనలు అందిస్తూ చిన్నారులు పోషణ లోపం బారిన పడకుండా వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేలా అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, డీఆర్డీఓ సాయాగౌడ్, డీడబ్ల్యుఓ రసూల్ బీ, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీఈఓ అశోక్, ఐ.సి.డీ.ఎస్ సీడీపీఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయాన్ని మూసివేస్తారన్న ప్రచారంపై

# అధికారులు స్పష్టతను ఇవ్వాలి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** వేములవాడ రాజన్న ఆలయాన్ని మూసివేస్తారన్న ప్రచారంపై అధికారులు స్పష్టతను ఇవ్వాలని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధిపై గత కొద్ది రోజుల క్రితం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారని,ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం,దేవాదాయ శాఖ అధికారులు రాజన్న ఆలయ మూసివేతపై స్పష్టమైన ప్రకటన చేయలేదన్నారు. ఇప్పటికే దసరా తర్వాత మూసివేస్తారన్న ప్రచారం జరుగుతుందనీ, ఆలయాన్ని ఎన్ని మాసాల సమయంలో పూర్తి చేస్తారో కూడా భక్తులకు, ప్రజలకు స్పష్టత నివ్వాలన్నారు. ఆలయం మీద ఆధారపడి పరోక్షంగా 4 వేల కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయన్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ఎక్కడికక్కడ అన్నిటిని కూల్చివేసి నాలుగు ఐదు సంవత్సరాల సమయం తీసుకుంటే ప్రజలు రోడ్డు మీద పడే అవకాశం ఉందన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా దర్గా తొలగింపుపై ఇప్పటివరకు అధికారులు ఏమీ మాట్లాడడం లేదన్నారు. దేవతామూర్తుల విగ్రహాలను తీసి దర్గాను తీయమంటే మాత్రం తాము ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. తాము ఆలయ అభివృద్ధికి వ్యతిరేకం కాదని, చేస్తున్న అభివృద్ధిపై స్పష్టమైన కాలపరిమితి ప్రజలకు తెలియజేయాలన్నారు. ఆయన వెంట భాజపా పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ భాజపా నాయకులు రేగుల మల్లికార్జున్, కృష్ణహరి,గుంటి కనకయ్య పాల్గొన్నారు.



# స్త్రీ నిధి డబ్బులు రికవరీపై విచారణ

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి) :** వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయపల్లి, కాషాయపల్లి, హమ్మక్కపల్లి సంబంధించిన మెప్మ ఆర్పి పరిధిలో గల 40 మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న స్త్రీ నిధి రుణాల రికవరీపై సోమవారము మెప్మా, స్త్రీ నిధి అధికారులు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మెప్మా ఏడీఎంసీ భూలక్ష్మి, స్త్రీ నిధి అధికారి గీతాంజలి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి స్త్రీ నిధి డబ్బులు కొంతమేర రికవరీ అయినప్పటికీ, సుమారుగా 26 లక్షలు బకాయి ఉందన్నారు. సోమవారం జరిగిన విచారణలో పూర్తిస్థాయి సంఘాల సభ్యులు హాజరు కాలేదని ఒక్కొక్క సంఘం ఎంత బకాయి ఉంది అనే విషయం విచారణ చేపడతామని పది రోజుల్లోగా పూర్తి స్థాయిలో రికవరీ బకాయిలు ఎంత ఉన్నాయో లెక్కలు తేల్చి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు. వీరు వెంట సిఎల్ఆర్పిలు, టిఎల్ ఎఫ్ఆర్పి ,మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించాలని మున్సిపల్ కార్మికుల ధర్నా



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 15( జనం సాక్షి) :** వేతనాలు చెల్లించాలని మున్సిపల్ కార్మికులు ఆందోళన బాట పట్టారు. సోమవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులకు గత 4 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని పేర్కొంటూ ఆందోళన బాట పెట్టారు. వేతనాలు చెల్లించాలని మున్సిపల్ అధికారులకు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు మొరపెట్టుకున్నప్పటికీ ఇప్పటివరకు జీతాలు చెల్లించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కిరణం సరుకులు కొనలేని దుస్థితి నెలకొందని అన్నారు. విద్యార్థులకు ఫీజులు ఇతర ఇతర ఖర్చులకి ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం సిర్పూర్ నియోజకవర్గ నాయకులు మంజం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మికుల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నేను పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు.

# సంచలనంగా నల్గొండ ఫోక్సో కోర్టు తీర్పులు

- అత్యాచార నిందితులకు సింహ స్వప్నంలా న్యాయమూర్తి రోజా రమణి
- సంవత్సర కాలంలో 19 మంది కామాందులకు కఠిన శిక్ష విధింపు
- మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ నిందితునికి 21ఏళ్ళ జైలుశిక్ష
- బాధితురాలికి రూ. 10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని తీర్పు



**నల్గొండ బ్యూరో (జనం సాక్షి)**

మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ నిందితుడు దోమల రాములుకు సెక్షన్ 3 76 ప్రకారం 21 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 30 వేల జరిమానా విధిస్తూ నల్లగొండ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి రోజా రమణి సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. 2018 వ సంవత్సరంలో నల్లగొండ జిల్లా చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధి లో మైనర్ బాలిక పై లైంగిక దాడికి పాల్పడ్డాడని రాములు పై కేసు నమోదయింది. కేసును విచారించిన ఫోక్సోకోర్టు న్యాయమూర్తి రోజా రమణి నిందితునికి జైలు శిక్ష, జరి మానా తో పాటు లీగల్ అథారిటీ ద్వారా బాధితురాలికి రూ. పది లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఆదే శాలు జారీ చేసింది. మైనర్ బాలికలపై అత్యాచారాలకు పాల్పడ్డ నిందితులకు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి రోజా రమణి సింహ స్వప్నంలా మారారు. గత సంవత్స ర కాలంగా నల్లగొండ ఫోక్సో కోర్టు 19 మంది కామాందులకు కఠిన కారాగార శిక్ష విధించి బాధితులకు ఎప్పటికైనా న్యాయం కలుగుతుందని కోర్టులపై విశ్వాసం కలిగేలా చేసింది. నల్లగొండ ఫోక్సో కోర్టు మెజిస్ట్రేట్ ఇచ్చిన తీర్పు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా పోలీసులు పకడ్బందీ విచారణ జరిపి చార్జి షీటును దాఖలు చేస్తుండడంతో నిందితులు శిక్షలు అనుభవిస్తున్నారు.

**అభినందించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్ :**

ఈ కేసులో సరి అయిన సాక్ష్యదారలు సేకరించి కో ర్టులో ఛార్జ్ షీట్ సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సీఐ పాండురంగా రెడ్డి, ఎస్సై సైదాబాబు, ప్రాసెక్యూషన్ కు సహకరించిన నల్గొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి, శాలి గౌరారం సీఐ నాగరాజు, నార్కట్ పల్లి ఎస్సై రవి కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్, సీడీఓ యాదయ్య, లైజన్ అధికారులు, లీగల్ ఆఫీసర్, బరోసా సెంటర్ కె. కల్పన, పి. నరేందర్, ఎన్. మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

### ముంపు గ్రామాలను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌కు వినతి

**బోధన్, సెప్టెంబర్ 15 ( జనంసాక్షి ) :** బోధన్ ఉమ్మడి మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ముంపు గ్రామాలను ఆదుకోవాలని కోరుతూ సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ కు వినతి పత్రం అందించారు. బోధన్ నియోజక వర్గ పరిధిలోని వరద ముప్పు గ్రామాలు హంగర్గ, కొప్పర్గ, మందర్న, హున్స, ఖాజాపూర్ రైతులకి పంట నష్టం ఎకరానికి 30 వేలు చెల్లించాలని, బాదితుల ఇండ్లకి మరమ్మత్తులకి ప్రభుత్వము ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు కూరెళ్ళ శ్రీధర్, బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపీ కిషన్, రూరల్ అధ్యక్షులు సిర్ప సుదర్శన్, సాలూర మండల అధ్యక్షులు రావుబా గంగాధర్, రెంజల్ మండల అధ్యక్షులు యోగేష్, మనోహర్, ప్రవీణ్, ఎనుగంటి గౌతం, బిల్లా విజయ్, కస్ప లింగం, సాగర్ గౌడ్, శివ ముప్పు గ్రామాల రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత

- "ప్రజావాణి"కి 387 దరఖాస్తులు
- సత్వర పరిష్కారం కోసం వివిధ శాఖల అధికారులకు బదిలీ
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి వేగవంతంగా పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానంతరం జిల్లా అధికారులతో పలు అంశాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 2021 ఫిబ్ర వరి నుండి 27 వేల 580 దరఖాస్తులు రాగా 1810 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని అన్నారు. కోర్టు కేసుల వంటి కారణాలతో పరిష్కరించ లేని ఇలాంటి దరఖాస్తులపై అర్జీదారుకు సమాచారం ఇస్తూ ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. వివిధ విభాగాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై సమీక్షించారు. ఎక్కువ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్, మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీ శాఖ అధికారులు ఈ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పరిష్కరించిన దరఖాస్తులను ఆన్లైన్ లో విధిగా నమోదు చేయాలని అన్నారు.

**"ఉల్లాస్" నమోదులో ముందు వరుసలో కరీంనగర్**

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమం ఉల్లాస్‌లో భాగంగా జిల్లాలో 32వేల 777 మంది నమోదు లక్ష్యం నిర్ణయించగా 69 వేలా 958 మందిని ఈ కార్యక్రమంలో చేర్పించి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. పదవ తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ లో అడ్మిషన్లు, స్వయం సహాయక సంఘాల్లో బాలికలు, వయోవృద్ధులు, దివ్యాంగులను చేర్పించడం వంటి కార్యక్రమాల్లోనూ జిల్లా ముందు వరుసలో ఉంది. హైదరాబాద్ తర్వాత స్థానంలో కరీంనగర్ ఉంది. దీంతో సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. ఈనెల 17 నుండి వచ్చే నెల 2 వరకు జిల్లాలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్వచ్ఛభారత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రజావాణిలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 387 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమేష్ బాబు పాల్గొన్నారు.



# నల్లగొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- టీబీ నిర్మూలనకు అందరి సహకారం
- గాంజా నివారణపై ప్రత్యేక దృష్టి
- ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు
- గ్రామీణాభివృద్ధిపై గవర్నర్ సూచనలు

**రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**నల్గొండ, సెప్టెంబర్ 15 (జనం సాక్షి):** నల్గొండ జిల్లాను టీబీ, మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు అందరూ కలిసి కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. సోమవారం నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నాల్గవ స్నాతకోత్సవంలో పాల్గొన్న అనంతరం, కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్‌లో జిల్లా అధికారులు, ప్రముఖులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలును పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నల్గొండ జిల్లాలో వైటిపిఎస్, నీటిపారుదల, వైద్యం, ఆరోగ్యం, విద్య, జల్ జీవన్ మిషన్, ప్రధానమంత్రి ఉపాధి హామీ పథకం, సమగ్ర శిక్షా అభియాన్, భవిత కేంద్రాలు, గ్రామీణ సడక్ యోజన, టీబీ ముక్త్ భారత్, ఆయుష్మాన్ భారత్, గ్రామీణాభివృద్ధి, స్వచ్ఛ భారత్, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, ఇందిరమ్మ ఇండ్లు, ఆబ్ జన జాతీయ యోజన, ఆది కర్మయోగి అభియాన్ వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శాంతిభద్రతలపై వివరాలు అందించారు. లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్, ఇండియన్ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ పుల్లారావు, వైద్యులు జయప్రకాశ్ రెడ్డి, సామాజిక కార్యకర్త సురేష్ గుప్తా, కవి సగర్ల సత్తయ్య, దుశ్చర్ల సత్యనారాయణ, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కృష్ణ కాంత్ నాయక్, రైతు రాంరెడ్డి, పదవ తరగతి జిల్లా టాపర్ అమూల్య, హెచ్ఐవీపై పనిచేస్తున్న సంఘసంస్కర్త మేరీ తదితరులు తమ రంగాలకు సంబంధించిన కార్యకలాపాలను వివరించారు. జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాసులు టీబీ నివారణ చర్యలు, చికిత్సలను వివరించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ, టీబీ నిర్మూలనకు అడ్డంకులను అధిగమించి, ప్రజల్లో అవగాహన కల్పించాలని, కవులు, కళాకారులు, రచయితలను టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని సూచించారు. నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డికి టీబీ నిర్మూలనకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని, సామాజిక నాటకాలు, నాటికలు, పాటల ద్వారా చైతన్యం కల్పించాలని ఆదేశించారు. గాంజా నిర్మూలన, మహిళా సాధికారతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామీణ ప్రాంతాలు, మారుమూల గిరిజన గ్రామాలపై దృష్టి సారించాలని తెలిపారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమానికి ప్రధానమంత్రి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, సర్పంచ్‌లు, కళాకారులు, పర్యావరణవేత్తలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని కోరారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, పోషణ అభియాన్ పథకాల అమలును గవర్నర్ ప్రశంసించారు. జిల్లా కలెక్టర్, ఎంపీ రఘువీర్ రెడ్డి గవర్నర్‌ను శాలువా, మెమెంటోతో సత్కరించారు. ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ, గవర్నర్ సూచనల మేరకు టీబీ, గాంజా నిర్మూలనకు జిల్లా యంత్రాంగంతో కలిసి కృషి చేస్తామని, మిర్యాలగూడలోని రైస్ మిల్లు వల్ల కలిగే కాలుష్యం, టీబీ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఎఫ్ఓ రాజశేఖర్, గవర్నర్ జాయింట్ సెక్రటరీ భవాని శంకర్ పాల్గొన్నారు.

# పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర

- 8700 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్‌లను విడుదల చేయాలి
- టీ జంక్షన్ వద్ద ఏబీవీపీ రాస్తారోకో



**గోదావరిఖని, జనంసాక్షి:** పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర రేవంత్ సర్కార్ అవలంబిస్తున్నదని ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ విమర్శించారు. సోమవారం ఏబీవీపీ గోదావరిఖని టౌన్ ఇంచార్జ్ పిడుగు సిద్ధార్థ ఆధ్వర్యంలో మున్సిపల్ చౌరస్తాలో విద్యారంగంపై, పేద విద్యార్థులపై కాంగ్రెస్ సర్కార్ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న 8700 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని పేద, బడుగు, బలహీన, దళిత, గిరిజన విద్యార్థుల దగ్గరి నుండి ఫీజులు వసూలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. బడుగు బలహీన విద్యార్థులు విద్యావంతులై సమస్యల పట్ల నాణ్యమైన విద్య పట్ల అధికారులను ప్రశ్నిస్తారని ఎక్కడికక్కడ అణిచివేస్తూ విద్యారంగాన్ని అదో పాతాళానికి నెట్టివేస్తుంది. ఎన్నికల హామీలు కేవలం హామీలుగానే ఉన్నాయి తప్ప అమలు కావడం లేదని విమర్శించారు. అధికారులు మంత్రులు పేపర్ల ప్రకటనలకే తప్ప సమస్య పరిష్కారం జరిగిన దాఖలాలు లేవని తెలిపారు. మత్తు, గంజాయి విచ్చలవిడిగా పాఠశాలలో కళాశాలల కేంద్రంగా పెరిగిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, విద్యార్థులను పట్టించుకునే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. అదేవిధంగా సకాలంలో ఫీజులు అందని కారణంగా కొన్ని ప్రైవేటు కళాశాలలో డిగ్రీ కళాశాలలో మూసివేసిన వైనం చోద్యం చూస్తుంది ఈ ప్రభుత్వం. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వెంటనే మొండి బకాయలను విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. తక్షణమే విద్యా సంస్థలను విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

విద్యాశాఖకు మంత్రి లేకపోవడమే రేవంత్ రెడ్డి సర్కార్ కి విద్యారంగంపై ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోతే రాష్ట్ర సచివాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉదయ్, శివ, సందీప్, అఖిల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల సర్వే మళ్లీ నిర్వహించాలని గ్రామస్తుల డిమాండ్

**ముత్తారం,(జనంసాక్షి):** ముత్తారం మండలంలోని పోతారం, అడవిశ్రీరాంపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మళ్లీ నిర్వహించి, నిజమైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, సరైన గృహ సౌకర్యం లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకుండా, అనర్హులకు కేటాయించారని ఆరోపించారు. పంచాయతీ అధికారులు, ఉన్నతస్థాయి అధికారులు కూడా నిరుపేదల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. వినతిపత్రం అందుకున్న జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- పెద్దపల్లి పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం పెద్దపల్లి పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంసిహెచ్‌లోని ఔట్ పేషెంట్ బ్లాక్ లు, ఆపరేషన్ థియేటర్ లు, గర్భిణి స్పెషల్ వార్డులు, చిన్న పిల్లల వార్డులను, ల్యాబ్, మందుల పంపిణీ కేంద్రంను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాలని, ఔట్ పేషెంట్ సేవల సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి ఎంసిహెచ్ ఆసుపత్రిలో సెప్టెంబర్ నెలలో 136 ప్రసవాలు జరిగాయని తెలుసుకున్న కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు 100% ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేయాలని, టీకాలు సకాలంలో వేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ ఎం ఓ విజయ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వాలంటీర్ల నియామకం

**పెద్దపల్లి, సెప్టెంబర్ 15 (జనం సాక్షి):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చే రోగులకు సేవలందించేందుకు యాదవ చారిటబుల్ ట్రస్ట్, అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో సోమవారం నలుగురు వాలంటీర్లను నియమించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్, కోశాధికారి మేకల మల్లేశం యాదవ్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో రోగుల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ నియంత్రణతో పాటు వివిధ సేవలు అందించేందుకు ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. జిల్లా యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేణి రాజేందర్ యాదవ్, ఓదెల మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అనుమతితో, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ వాలంటీర్లు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సేవలు అందిస్తారని, త్వరలో రోగుల అటెండెంట్లకు టోకెన్ పద్ధతిలో 50 మందికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ, యాదవ చారిటబుల్ ట్రస్ట్ సేవలను ప్రశంసించారు. గత నెలలో 210, ఈ నెలలో 129 డెలివరీలు జరిగినట్లు, త్వరలో సీటీ స్కాన్, ఎంఆర్ఐ సౌకర్యాలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ట్రస్ట్ సహకారంతో 24 గంటలు వైద్య సేవలు అందుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ విజయ్ కుమార్, సందనవేణి రాజేందర్ యాదవ్, శిలారపు పర్వతాలు యాదవ్, కావేటి రాజగోపాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# కమ్యూనిటీ భవనాల అభివృద్ధికి చర్యలు

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్**

**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 15, జనంసాక్షి :** ప్రభుత్వం ప్రతి రంగంపై ప్రత్యేక దృష్టిసారించి అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని సున్నం బట్టి వాడలో గల కమ్యూనిటీ హాల్ పని విస్తరణ, నిర్మాణ కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పంచాయతీరాజ్ ఈ.ఈ. రామ్ మోహన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ.... ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం కమ్యూనిటీ హాల్ పని విస్తరణ, నిర్మాణం (2వ అంతస్తు) చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇందు కొరకు ఎం.పి. లాడ్స్ 2024- 25 నిధుల క్రింద 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ అంతస్తు నిర్మాణ పనులను పూర్తి చేసి జనవరి 1వ తేదీ నాటికి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓఆర్ఆర్ లోపల ఒక్క సీటు గెలవని కాంగ్రెస్

- 23 నెలల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం
- మిర్యాలగూడలో ఎమ్మెల్యే గన్ మెన్ లారీ యూరియాను ఎత్తుకెళ్లాడు
- తులం బంగారం ఇస్తామన్నారు.. తులం ఇనుము కూడా ఇయ్యలే
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడుగా పని చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం తెలంగాణ భవన్ లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగల్ రావు నగర్ డివిజన్ బూత్ స్థాయి సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో గులాబీ జెండా ఎగరవేసి పార్టీ సత్తా చాటాలన్నారు. ఓఆర్ఆర్ లోపల కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేక పోయిందన్నారు. బిజెపి ఒక్కసారికే పరిమితమైందన్నారు. 23 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. మిర్యాలగూడలో ఎమ్మెల్యే గన్ మెన్ లారీ యూరియాను ఎత్తుకుపోయారన్నారు. ఎమ్మెల్యే గన్‌మెన్ ఒక లారీ యూరియాని ఎత్తుకు పోతే ఎమ్మెల్యే ఎంత ఎత్తుకుపోయారో ప్రజలు ఆలోచించుకోవాల న్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కళ్ళు బొల్లి మాటలు చెప్పి అధికారం చేపట్టాక ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని చెప్పిన వాళ్ళు తులం ఇనుము కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.

# అమీర్‌పేట, టోలీచౌక్ పాస్‌పోర్టు కేంద్రాల మార్పు

- ఎంజిబిఎస్ మెట్రోకు మారిన అమీర్‌పేట
- రాయ్‌దుర్గంకు మారిన టోలీచౌక్ కేంద్రం

**హైదరాబాద్, సెప్టెంబరు 15 (జనంసాక్షి) :** నగరంలోని రెండు పాస్‌పోర్ట్ కార్యాలయాల అడ్రస్‌లు, వాటి పేర్లుమారాయి. అమీర్‌పేట, టోలీచౌకీ పాస్ పోర్టు కార్యాలయాలను మార్చారు. ఈ రెండు మంగళవారం నుంచి కొత్త కార్యాలయాల్లో పనిచేస్తాయని పాస్‌పోర్ట్ అధికారులు తెలిపారు. హైదరాబాద్ నగరంలోని రెండు పాస్ పోర్ట్ సేవా కేంద్రాలు ప్రస్తుతం ఉన్న చోటి నుంచి వేరే చోట్లకు మార్చబడుతున్నాయి. అమీర్‌పేట్, టోలీచౌకీ ప్రాంతంలోని పాస్ పోర్ట్ సేవా కేంద్రాలు కొత్త ప్రదేశాలకు మారాయి. సెప్టెంబర్ 16 నుంచి అమీర్ పేట్ ఆదిత్య ట్రేడ్ సెంటర్ లోని పాస్ పోర్ట్ కేంద్రం ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ వద్దకు మార్చబడింది. ఇదే సమయంలో టోలీచౌకీ షేక్ పేట్ నాలా ఆనంద్ సిలికాన్ చిప్ వద్ద ఉన్న పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని రాయదుర్గం ప్రాంతంలోని పాత ముంబై రోడ్ సిరి బిల్డింగ్ లోకి మార్చబడింది. మంగళవారం నుంచి కొత్తగా మార్చబడిన ప్రాంతాల నుంచి ఇవి సేవలను అందిస్తాయని విదేశీ వ్యవహారాల శాఖ ప్రకటించింది.

# లిక్కర్ కేసులో ఏసిబి కోర్టులో సిట్ ఛార్జిషీట్

**విజయవాడ, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్ లో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్ కేసులో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ మరో కీలక అడుగు వేసింది. ఈ కేసులో మూడో అదనపు ఛార్జ్ షీట్‌ను ఏసీబీ ప్రత్యేక కోర్టులో దాఖలు చేసింది. లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటి వరకు మొత్తం 48 మందిని నిందితులుగా చేర్చగా.. 12 మందిని అరెస్టు చేసింది. ఇదే కేసులో నలుగురికి ఇటీవల ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. లిక్కర్ స్కామ్ లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేశ్ నాయుడు, బాలాజీ కుమార్ యాదవ్, నవీన్ పాత్రను తాజా ఛార్జ్ షీట్‌లో సిట్ స్పష్టంగా పేర్కొంది. ఈ స్కామ్ లో కొల్లగొట్టిన డబ్బును ఈ నలుగురి ద్వారా ఎలా మళ్లించారో ఛార్జ్ షీట్‌లో సిట్ వివరించింది. ప్రస్తుతం గుంటూరు జైల్లో బాలాజీ కుమార్ యాదవ్, నవీన్ రిమాండ్ ఖైదీలుగా ఉండగా.. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేశ్ నాయుడు విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. లిక్కర్ స్కామ్ లో వరుసగా ఒక్కొక్కరి పాత్రపై ఛార్జ్ షీట్‌లో సిట్ వివరించినట్లు- తెలుస్తోంది. ఈ స్కామ్ లో నిధుల మళ్లింపుపై సిట్ ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తోంది.

# స్టూడెంట్సే.. వంట మనుషులు!

## పస్తులు ఉండలేక పనులు..

- చోద్యం చూస్తున్న వార్డెన్..
- తాత్కాలిక వర్కర్లను నియమించని వైనం..
- వర్కర్లు లేక స్టూడెంట్స్ కు తప్పని పాట్లు..
- రిలే నిరాహారదీక్షలో వర్కర్లు..
- పట్టించుకోని అధికారులు..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది.. గత కొద్దిరోజులుగా హాస్టళ్లలో అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్నా సంబంధిత విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తుంది.. గత కొద్ది రోజుల క్రితం భూపాలపల్లి పట్టణంలోని బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో త్రాగునీటిలో విష ప్రయోగం జరిగి కొంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలయ్యారు.. ఆ సంఘటన జరిగిన కొద్ది రోజులకే భూపాలపల్లి మండలంలోని గొల్ల బుద్ధారం హాస్టల్ లో స్థానిక వార్డెన్ విద్యార్థులతో చెట్లకొమ్మలు కొట్టిస్తుండగా కరెంట్ షాక్ తగలడంతో ఓ విద్యార్థి గాయాల బారిన పడి, జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో చికిత్స పొందాడు.. ఈ సంఘటనలు మర్చిపోకముందే భూపాలపల్లి పట్టణంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో సోమవారం స్టూడెంట్స్ కట్టెల పోయి మీద వంట చేస్తూ ఇబ్బందులు పడుతూ కనిపించారు.. హాస్టల్లో విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన స్టూడెంట్స్ ఇలా రోజుకో రకంగా ఇబ్బందులను ఎదుర్కొంటూ కనిపిస్తున్నారు.. జిల్లాలో ఇలాంటి సంఘటనలు రోజుకోచోట వెలుగు చూస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం పట్ల అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..

### వర్కర్లు లేక వంట చేస్తున్న స్టూడెంట్స్..

భూపాలపల్లి పట్టణంలోని కృష్ణ కాలనీలో ఉన్న బాలికల ఆశ్రమ పాఠశాలలో స్టూడెంట్స్ నానా ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక హాస్టల్ వర్కర్స్ వారి సమస్యల పరిష్కారం కోసం గత నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో స్థానిక వార్డెన్ తాత్కాలిక సిబ్బంది ఏర్పాటు చేసుకుని, విద్యార్థినులకు సమయానుకూలంగా టిఫిన్లు, భోజనాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఏమి పట్టించుకోక పోవడంతో పస్తులు ఉండలేక విద్యార్థినులు నానా ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కట్టెల పొయ్యిపై హాస్టల్ పిల్లలచే వంటలు చేయిస్తున్నారు. వంట చేసేవారు లేక, సమయానికి భోజనాలు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు చివరికి చేసేది లేక కట్టెల పొయ్యి వెలిగించి, వచ్చే పొగతో ఇబ్బందులు పడుతూ వంటలు చేస్తున్నారు. పొయ్యి నుండి వచ్చే వేడిమిని భరిస్తూ, గరిటతో కలుపుతూ తమ సాయశక్తులను ఉపయోగిస్తున్నారు. ప్రమాదకర పరిస్థితులు ఉన్నా, తప్పనిసరి పరిస్థితుల్లో వంటలు చేస్తూ గడుపుతున్నారు. చదువుకోవాల్సిన ఆ చిట్టిచేతులు మసిబారి, వంట మనుషులుగా మారారు.

### హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం..

హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యానికి చదువుకోవాల్సిన స్టూడెంట్స్ అదే హాస్టల్ లో వంట మనుషులుగా మారారు. స్థానికంగా పని చేసే వర్కర్లు వారి సమస్యల పరిష్కారం కోసం గత నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఈ క్రమంలో తాత్కాలిక వర్కర్లను నియమించాల్సిన వార్డెన్ ఆ వైపు చర్యలేమి తీసుకోకుండా హాస్టల్ పిల్లలకే పని చెప్పి చేతులు దులుపుకోవడంతో, ముక్కు పచ్చలారని పసిపిల్లలు, వార్డెన్ భయంతో స్థాయికి మించి పనులు చేస్తూ అనేక ఇబ్బందుల మధ్య మసకబారిపోతున్నారు. హాస్టళ్లలో బహిరంగంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం నిద్రమత్తులో జోగుతున్నారు. హాస్టళ్లపై నిఘా పెంచి, స్టూడెంట్స్ బాగోగులు చూడాల్సిన అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా ఆఫీసులకే పరిమితం కావడం వల్లనే హాస్టళ్లలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని, అధికారుల నిర్లక్ష్యం స్టూడెంట్స్ కు శాపంగా మారిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే స్టూడెంట్స్ ప్రమాదాలబారిన పడే అవకాశాలున్నాయని స్థానిక ప్రజలు చెబుతున్నారు.

# సంక్షేమం, అభివృద్ధి ఆగింది

- సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్



**హైదరాబాద్, సెప్టెంబరు 15 (జనంసాక్షి) :** రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పూర్తిగా ఆగిపోయాయని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. బిల్లులు ఇవ్వట్లేదని ప్రైవేటు- ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ బందు చేశారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఆపేయడంతో కాలేజీలు బందు అయిపోయాయని హరీష్ రావు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వ తీరు వల్ల చాలా సమస్యలు మొదలయ్యాయని విమర్శించారు.

# కొడంగల్‌లో సిఎం నివాసం ముట్టడికి యత్నం

**వికారాబాద్, సెప్టెంబరు 15 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన అంగన్వాడీ కార్యకర్తలు యత్నించారు. అయితే పోలీసులు అడ్డుకుని వీరిని అదుపులోకి తీసుకున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ జిల్లా నలుమూలల నుంచి 300 మంది అంగన్వాడీ కార్యకర్తలు.. సీఎం నివాసం ముట్టడి కోసం కొడంగల్ వచ్చారు. స్థానిక బస్టాండ్‌లో నిరసన తెలిపారు. అనంతరం సుమారు 40 మంది సీఎం ఇంటి ముట్టడికి యత్నించగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

# కడియం శ్రీహరి వెంటనే రాజీనామా చేయాలి

- మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ డిమాండ్



**హన్మకొండ, సెప్టెంబరు 15 (జనంసాక్షి) :** ఎమ్మెల్యే కడియం శ్రీహరికి నీతి ఉంటే రాజీనామా చేయాలి అని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న మాజీ శాసనసభ్యుడు తాటికొండ రాజయ్యను సోమవారం హనుమకొండలోని వారి ఇంటి వద్ద అక్రమ అరెస్ట్ హౌస్ అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో వినయ్ భాస్కర్ తాటికొండ రాజయ్యను ఇంటికి వెళ్లి కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ, కారు గుర్తు పై గెలిచిన కడియం శ్రీహరి పార్టీ మారడం ఏ విలువలకు నిదర్శనమని ప్రశ్నించారు. ఏ మాత్రం నైతికత ఉన్నా కడియం శ్రీహరి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ- చేయాలని డిమాండ్ చేశారు. కేవలం కడియం శ్రీహరి రాజకీయ పబ్బం గడుపుకునేందుకే పార్టీ మారాడని, నీతి వాక్యాలు వల్లించే కడియం శ్రీహరి అవినీతి చక్రవర్తి అని విమర్శించారు. బిడ్డ రాజకీయ భవిష్యత్తు కోసం అవకాశమిచ్చి ఆదరించిన కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నారన్న విషయంపై ఆయన మాట్లాడుతున్న తీరు ఊసరవెల్లిని మించుతోందని ఎద్దేవా చేశారు. రాజన్న పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే హౌస్ అరెస్ట్ చేశారని అన్నారు. ఉప ఎన్నికలు వస్తే స్టేషన్ ఘన్‌పూర్ గడ్డపై గులాబీ జెండా ఖచ్చితంగా ఎగురుతుందని అన్నారు. కడియం శ్రీహరి బూటకపు ఎన్కౌంటర్లు చేసిన నరరూప రాక్షసుడు అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, ప్రజలు కేసీఆర్, బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు.

# ఫీజు బకాయిల పాపం బిఆర్ఎస్‌దే..

- నాలుగేళ్ల పాటుచెల్లించకుండా పెండింగ్
- మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**హైదరాబాద్, సెప్టెంబరు 15 (జనంసాక్షి) :** విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిల పాపం ముమ్మాటికీ బిఆర్ఎస్‌దేనని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం నాలుగేళ్ల పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించలేదని విమర్శించారు. నాలుగేళ్లు పెండింగ్‌లో ఉంచడం వల్లే ఇప్పుడు ప్రభుత్వంపై భారం పెరిగిందని తెలిపారు. ఫీజులు ఎందుకు చెల్లించలేదో చెప్పాలన్నారు. ఇవన్నీపక్కనెట్టి బురద జల్లుతున్నారని మండిపడ్డారు. పల్లెల్లోనే కాదు.. పట్టణాల్లోనూ భారత రాష్ట్రసమితికి ప్రజల ఆదరణ లేదన్నారు. దుర్గం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం తప్ప.. తెలంగాణకు ఆ పార్టీ చేసిందేమీ లేదని ఆక్షేపించారు. కేటీఆర్ భాష, సంస్కృతి బాగాలేదని.. సీఎంపై వ్యక్తిగత దూషణలు సరికాదన్నారు. యూరియా విషయంలో భారత రాష్ట్ర సమితి దుష్ప్రచారం చేస్తోందని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. సరిపడా యూరియాను ఇవ్వని కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. రైతుల పక్షాన మోదీని, కేంద్రాన్ని భారత రాష్ట్ర సమితి నేతలు ఎందుకు నిలదీయడంలేదని ప్రశ్నించారు. అవినీతి కేసుల్లో ఇరుక్కున్న ఆ పార్టీ నేతలు భాజపాకు భయపడుతున్నారని ఆరోపించారు. కేంద్రాన్ని ప్రశ్నిస్తే.. కేసులు బిగుసుకుంటాయని భారత రాష్ట్ర సమితిలో భయం పట్టుకుందని వ్యాఖ్యానించారు.

# ఫీజు రీయింబర్స్‌మెంటులో ఇంత నిర్లక్ష్యమా?

- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల



**హుజూరాబాద్, సెప్టెంబరు 15 (జనంసాక్షి) :** తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలకు గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వమే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తోందని అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో రూ.9 వేల కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నట్లు చెప్పారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వల్ల చాలా నష్టం జరుగుతోందని ఆరోపించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీ విద్యార్థులకు వందశాతం రీయింబర్స్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చి.. పాత విధానంలోనూ రీయింబర్స్‌మెంట్ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడు పాత బకాయిలు కూడా చెల్లించాల్సిందేనని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఇంత బాధ్యత లేని ప్రభుత్వాన్ని చూడలేదు. సమస్యలు పరిష్కరించకపోతే.. ప్రజాగ్రహానికి గురికాక తప్పదు. రాష్ట్రానికి కావాల్సిన యూరియాను ఒక సంవత్సరం ముందు నిల్వ చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే రాష్ట్రంలో యూరియా కొరత తలెత్తింది. కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టకుండా ఎరువులు వచ్చే మార్గంపై దృష్టి పెట్టాలని ఈటల సూచించారు.

# మేధా పాఠశాల మూసివేత

- సమాచారం తెలియక తల్లిదండ్రుల ఆందోళన

**హైదరాబాద్, సెప్టెంబరు 15 (జనంసాక్షి) :** అల్ప్రాజోలం తయారీ కేసులో సికింద్రాబాద్ బోయిన్‌పల్లిలోని మేధా పాఠశాలను అధికారులు ఆదివారం సీజ్ చేశారు. ఈ సమాచారం తెలియక సోమవారం విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి పాఠశాలకు వచ్చారు. పాఠశాల సీజ్ అయినట్లు- కనీసం సమాచారం కూడా ఇవ్వలేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. టీసీ ఇస్తే ఇతర పాఠశాలలో చేర్పించుకుంటామని తెలిపారు. పాఠశాలలో మత్తు పదార్థాలు తయారు చేయడం దారుణమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ అధికారులు ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని కోరారు. ఇప్పటికే పాఠశాలకు 70 శాతం ఫీజులు చెల్లించినట్లు- వెల్లడించారు. ప్రస్తుతం విద్యార్థుల భవితవ్యం అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మలేల జయప్రకాశ్‌గౌడ్(39) హైదరాబాద్ ఓల్డ్ బోయిన్‌పల్లి సాయికాలనీలో నివాసం ఉంటున్నాడు. అదే ప్రాంతంలో మేధా పేరుతో పాఠశాల నిర్వహిస్తున్నాడు. డబ్బు సంపాదించాలనే ఆశతో అల్ప్రాజోలం తయారీ దందాకు తెరలేపాడు. తయారీ ఫార్ములాను గురువారెడ్డి అనే వ్యక్తి ఇచ్చాడు. స్కూలు రెండో అంతస్తులోని రెండు గదుల్లో పరికరాల సాయంతో తయారుచేసి, మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూరు మండలంలోని వివిధ ప్రాంతాల్లోని కల్లు దుకాణాలకు సరఫరా చేస్తున్నాడు. ఈ సమాచారం అందుకున్న ఈగల్ బృందం శనివారం ఆకస్మిక తనిఖీలు చేసింది. జయప్రకాశ్‌గౌడ్, అతడికి సహకరిస్తున్న బోయిన్‌పల్లికి చెందిన పెంటమోల్ ఉదయ్ సాయి(23), గౌ-టె- మురళి(23)లను అదుపులోకి తీసుకుంది. ఆదివారం అధికారులు పాఠశాలను సీజ్ చేశారు.

# బండిపై కేటీఆర్ పరువునష్టం దావా

**హైదరాబాద్ (జనంసాక్షి) :** కేంద్రమంత్రి బండి సంజయ్‌పై పై భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పరువు నష్టం పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ నిరాధార వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ కేటీ-ఆర్ ఇటీ-వల పిటిషన్ వేశారు. తనకు బహిరంగ క్షమాపణతో పాటు- రూ.10 కోట్లు- చెల్లించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై సిటీ సివిల్ కోర్టు సోమవారం విచారణ జరిపింది. డిసెంబర్ 15న ఈ కేసు విచారణకు హాజరు కావాలని బండి సంజయ్‌కు సమన్లు జారీ చేసింది.

# చిత్ర నిర్మాణ అనుమతులు ఇక మరింత సులువు

- సింగిల్ విండో ద్వారా అనుమతుకు వెబ్‌సైట్
- చిత్రప్రముఖులతో దిల్‌రాజ్ సమీక్ష



**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** తెలంగాణా రాష్ట్రంలో సినిమాల చిత్రీకరణ, సినిమాల చిత్రీకరణల కు కావాల్సిన పలు అనుమతులు, సినిమా థియేటర్ ల నిర్వహణకు పొందాల్సిన అనుమతులు, సినీ రంగాభివృద్ధికి కావాల్సిన అనుమతులన్నీ ఒకే విండో ద్వారా పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్ రూపొందిస్తోంది. ఈ సులభతర అనుమతులపై రూపొందిస్తున్న ప్రత్యేక వెబ్ సైట్‌పై సోమవారం సంబంధిత శాఖలు, ఫిలిం ఇండస్ట్రీ ప్రతినిధులతో ప్రత్యేక వర్క్-షాప్ జరిగింది. బేగంపేట్ టూరిజం ప్లాజా లో జరిగిన ఈ వర్క్ షాప్ కు తెలంగాణా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, తెలంగాణ ఎఫ్.డీ.సీ మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్ ప్రియాంక, టూరిజం కార్పొరేషన్ ఎం.డీ వల్లూరు క్రాంతిలతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, రాష్ట్ర చలన చిత్ర పరిశ్రమ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎఫ్.డీ.సి చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల చేయూతనిస్తున్నారని, ఈ సదావకాశాన్ని సినీ పరిశ్రమ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సినీ నిర్మాతలు కేవలం స్క్రిప్ట్ తో వస్తే వారి సినిమా నిర్మాణానికి కావాల్సిన షూటింగ్ లొకేషన్లు, వారికి వివిధ శాఖలనుండి కావాల్సిన అనుమతులు, సినీ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక విభాగాలు, టెక్నీషియన్లు, హైదరాబాద్ తోపాటు- రాష్ట్రంలోని వివిధ నగరాల్లో అందుబాటులో ఉన్న హోటళ్లతో పాటు- సంపూర్ణ సమాచారంతో ఈ వెబ్ సైట్ రూపొందిస్తున్నామన్నారు. ఒక విధంగా చెప్పాలంటే, ఈవిధమైన సౌలభ్యం మొట్టమొదటిసారిగా తెలంగాణా లో మాత్రమే రూపొందిస్తున్నామని దిల్ రాజు అన్నారు. దీనితోపాటు-, సినిమా థియేటర్ల నిర్వహణకు కావాల్సిన బీఫామ్ జారీ విధానాన్ని కూడా ఆన్ లైన్ ద్వారా పొందే సులభతరం విధానాన్ని ప్రవేశపెడుతున్నామని పేర్కొన్నారు. సినిమా థియేటర్ల నిర్వహణకు ఇప్పటివరకు నగరాల్లో అయితే సంబంధిత పోలీసు కమిషనర్లు, జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో అయితే ఆయా జిల్లాల అడిషనల్ కలెక్టర్లు జారీ చేసేవారని, ఇకనుండి ఈ అనుమతులన్నింటినీ ఆన్ లైన్ విధానం ద్వారా జారీచేయడానికి రాష్ట్ర ప్రభుత్వ హోమ్ శాఖ తో చర్చించి విధి విధానాలు రూపొందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ వెబ్-సైట్ రూపకల్పన కు సంబంధించి తగు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిగా చిత్ర పరిశ్ర ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులను ఆయన కోరారు. ఈ వెబ్ సైట్ ను పూర్తి స్థాయిలో రూపొందించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డిలతో ప్రారంభిస్తామని తెలియచేసారు.

# బాలుడు కుటుంబాన్ని ఆదుకోవాలి

**కర్నూల్ (జనంసాక్షి) :** కర్నూల్ నగరంలో కవాడి వీధిలో ఉన్న కీర్తి స్కూల్ గోడ పడిపోయి పది మంది చిన్నారులకు గాయాలు కాగా ఒక చిన్నారి బాలుడు చనిపోవడం చాలా బాధాకరమని కర్నూల్ చిల్డ్రన్స్ క్లబ్ పేర్కొంది. పాఠశాలలను నడుపుతున్న యాజమాన్యంపై చట్ట పరమైన చర్యలు తీసుకుని మరణించిన బాలుడు కుటుంబానికి స్కూలు యాజమాన్యం తోపాటు ప్రభుత్వం కూడా ఆర్థిక సహాయం చేయాలని, గాయపడ్డ వారికి వైద్య సహాయాన్ని అందించాలని భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా డి ఈ ఓ గారు పాఠశాలలను పరిశీలించాలని కర్నూలు చిల్డ్రన్స్ క్లబ్ కన్వీనర్ ఉమదేవి కోఆర్డినేటర్ జి పద్మజ డిమాండ్ చేశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370